04-12Pg1exHMNWJQE:Layout 1 12/4/22 12:13 AM Page 1


వాసుదేవ్ గతి నాగరికతకు ఆనవాళ్లు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 304, పేజీలు : 10+6 వెల : 8.00



చత్తీస్‌గఢ్‌లో 76%కి చేరిన రిజర్వేషన్లు

గుజరాత్ రెండోవిడత పోలింగ్‌కు అంతా సిద్ధం

5లో


## రాష్ట్రపతి ముర్ము నేడు రాక

### పోరంకిలో ఘనంగా పౌర సన్మానం

### భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



**గన్నవరం, డిసెంబరు 3, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు విజయవాడ రానున్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ముకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజయవాడ శివారుల్లో పౌరసన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేసారు. రాష్ట్రపతి ఆదివారం ఉదయం 7.55 గంటలకు డిల్లీలో వాయుసేన ప్రత్యేక విమానంలో బయలు దేరి ఉదయం 10.15గంటలకు విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. విమానాశ్రయంలో రాష్ట్రపతికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారు. అనంతరం 10.30గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలు దేరి 11గంటలకు విజయవాడలోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. 11.30గంటల ఇక్కడి నుండి రోడ్డుమార్గాన బయలుదేరి 11.45కి విజయవాడ నగర శివారుల్లోని పోరంకి వెళతారు.

మధ్యాహ్నం 12.30గంటల వరకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 1.45కు అక్కడి నుండి బయలుదేరి 2.15గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని వాయుసేన విమానంలో విశాఖపట్నం వెళతారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లును ప్రభుత్వ యంత్రాంగం చేస్తుంది. ≫2

# కేన్సర్ పేషెంట్లకు కొత్త సేవలు

### గ్రామ స్థాయినుంచి అందుబాటులో స్క్రీనింగ్ టెస్టులు

### బోధనాస్పత్రిలోని పిల్లల విభాగంలో అదనపు సౌకర్యాలు : సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు నూతన సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యాధునీకంగా అందుబాటులో ఉండే విధంగా 54కు కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఆరోగ్యశ్రీ నెట్ వర్కు పరిధి ఆస్పత్రుల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఇప్పటికే సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ రోగులకు అందించే సేవల పట్ల అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేసారు. ఈ క్రమంలో క్యాన్సర్ వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసింది. వ్యాధిగ్రస్తులకు అవసరతలకు అనుగుణంగా వైద్యసేవలను అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామీణ పరిధిలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆందోళనకరమైన పరిస్థితుల్లో ఉంది. మహిళల్లో ఎక్కువగా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా ఉంటున్నట్లు సమాచారం. దీంతో పాటుగా శ్వాస సంబంధమైన క్యాన్సర్ కన్పిస్తోంది. పిల్లల్లోను క్యాన్సర్ వ్యాధి లక్షణాలను గుర్తిస్తున్నారు.

క్యాన్సర్ బాధితులకు పూర్తి స్వస్థత, ఈ వ్యాధితో జరుగుతున్న మరణాలను నియంత్రించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయి నుంచి క్యాన్సర్‌ను గుర్తించేందుకు స్క్రినింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేదిశలో అడుగులువేస్తోంది. ఇప్పటికే ప్రతి కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది ఏపీ ప్రభుత్వం, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి, వారికి కిమోసైకిల్స్, ఇతర చికిత్సా విధానాల్లో ఎంత ఖర్చుయిన భరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ ≫2

# నిధుల మళ్లింపు నిజమే!

### విచారణలో గుర్తించిన అధికారులు

### ఎన్నారై ఆస్పత్రిలో ముగిసిన ఇడి సోదాలు

**అమరావతి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్నారై హాస్పటల్, దానికి అనుబంధమైన మెడికల్ కాలేజిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) సోదాలు శనివారం మధ్యాహ్నానికి ముగిశాయి. మొత్తం 27 గంటల పాటు జరిపినసోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గతంలో ఎన్నారై ఆస్పత్రిలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఎన్నారైఆస్పత్రి డైరెక్టర్లుగా వ్యవహరించిన పలువుర్ని ఈడి అధికారులు విచారించారు. గతంలో ట్రెజరర్‌గా పనిచేసిన అక్కినేని మణి బసవరాజు చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నల్లి మోహన్‌లతోపాటు మరో 25మంది విచారించినట్లు సమాచారం.

ఎన్నారై ఆస్పత్రి నిధులను సొంత ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 4ప్రత్యేక బృందాలుగా విడిపోయి పలు రికార్డులు పరిశీలించారు.

కోవిడ్ సమయంలో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందిన 1509 మంది ≫2



## ఖర్గేకు జోడు పదవులు మరికొంత కాలం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 7న ప్రారంభం కానుండటంతో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ వ్యూహాలకు పదును పెడుతోంది. మల్లికార్జున్ ఖర్గే ఎఐసిసి అధ్యక్షుడిగా ఎన్నికైనందున ఆయన్ని రాజ్యసభలో పార్టీ నేతగా కొనసాగించాలా..? వద్దా..?అన్నది ఆపార్టీ వర్గాల్లో చర్చకు వచ్చింది. ఈ శీతాకాల సమావేశాల వరకూ ఆయణ్ని రాజ్యసభలో నేతగా కొనసాగించనున్నట్లు ఆపార్టీ వర్గాలు తెలిపాయి. ≫2

## రాజకీయాల్లో పరాజితుడనే

### అందుకు బాధపడటం లేదు : పవన్



**విజయవాడ, డిసెంబరు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో పరాజిత నేతనని జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజకీయాల్లో తాను ఓటమి పాలయ్యానన్నారు. ఈ విషయాన్ని చెప్పుకోవడానికి తాను ఎటువంటి సంకోచపడనన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్జెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా సదస్సులో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంఆ "ఫేసింగ్ ది ఫ్యూచర్" అంశంపై సీఏ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు." నా పరాజయాల గురించి నిర్భయంగా మాట్లాడుతూ పరాజయంలోనే జయం ఉంటుంది. డబ్బున్న వాళ్లంతా గొప్పోళ్లు, పేరున్న వాళ్లంతా మహానుభవాలు అనుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరిని గుడ్డిగా నమ్మొద్దు దేవుడిని కుడా గుడ్డిగా నమ్మొద్దు, ఏదీ తప్పు, ఏదీ ఒప్పు అనేది నిర్ణయించుకోవాలన్నారు.

మన వ్యక్తిగత విజయమే దేశానికి పెట్టు ≫2





భారత తొలిరాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కేన్సర్ పేషెంట్లకు కొత్త సేవలు

≫జగన్మోహనరెడ్డి ఆయా సందర్భాల్లో ప్రకటించారు. ఈ వ్యాధిగ్రస్తులకు రాష్ట్రంలోని, పొరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా వీరికి చికిత్స అనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ వెల్లడించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ తదనుగుణంగా క్యాన్సర్‌కు మందుల పరంగా చికిత్సను అందించేవిభాగం(లో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను, సర్జికల్ అంకాలజీ (శస్త్రచికిత్స) పరంగా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం(లో 16 సేవలను విస్తరించారు. అంతేకాకుండా సర్జికల్ అంకాలజీ ద్వారా చికిత్స అందించడానికి అయ్యే వ్యయాన్ని 5శాతం పెంచారు. ఇదే సందర్భంలో గతంలో మెడికల్ అంకాలజీలో వున్న ఎనిమిది సేవలను తొలగించారు. మెడికల్ అంకాలజీలో కిమోథెరపీలో రిజాబు ప్రోటోకాల్ (డ్రగ్స్ ఇచ్చే) విధానానికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రోటోకాల్‌ను పాటించాలని ఆదేశించారు. ఫలానా లక్షణాలు ఫలానా క్యాన్సర్‌లో కనిపిస్తే సంబంధిత చికిత్సను అందించే అంకాలజిస్టులు ఆ వ్యాధి చికిత్స విషయంలో పరిశోధించి, కారక అన్వేషణ చేయకుండా రోటీన్ కిమోలు ఇస్తున్నారు. దీంతో ఆశించిన ఫలితం రావడం లేదని ప్రభుత్వం గుర్తించి కిమో సర్కిల్ ఉంటే డాక్టర్ పర్యవేక్షణలేకుండా నర్సింగ్ సిబ్బందే వాటిని కొనసాగిస్తారు.

దీనివలన ఆ తరువాత రెండు వారాల్లో కిమో తీసుకున్న రోగి ఇతర రుగ్మతలకు గురై మరణిస్తున్న సందర్భాలున్నాయి. ఈ పరిస్థితులన్నింటిని దృష్టిలో పెట్టుకుని కిమో సర్కిల్ విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైన నిఘాను ఉంచడంతో పాటు, చికిత్సకు సంబంధించిన సిసి ఫ్యూటేజీ, వైద్యులనివేదికలను ఆరా తీసే విధంగా చర్యలు తీసుకుంది. క్యాన్సర్ కేసులకు సంబంధించిన పూర్తి అధ్యయనంతో చికిత్సను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, గుంటూరు, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం మెడికల్ అంకాలజీ విభాగాలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం విస్తరిస్తున్నది. తదనుగుణంగా ప్రత్యేక అంకాలజిస్టు లను నియమిస్తుంది. బోధనాస్పత్రుల్లో సర్జికల్ అంకాలజీ విభాగాలను అందుబాటులోకి తీసుకురానున్నది. ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పరంగా క్యాన్సర్ వైద్యసేవల విస్తరణకు సంబంధించి అధికారిక ఆదేశాలను రాష్ట్ర ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వుల రూపంలో జారీ చేశారు. అవసరమైన బట్టి వారికి పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని ఇస్తూ వైద్యసేవలను విస్తృతం చేయాలని దీనిలోను ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. కనీసం ప్రతిజిల్లా స్థాయి ఆస్పత్రులలోను, జీజీహెచ్‌లోను ఒక అంకాలజీ వైద్యనిపుణుడు ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. వీటితో పాటు కేంద్ర ఆరోగ్యమిషన్ సహకారంతో క్యానర్ తీవ్రస్థాయిలో ఉండి మంచాలకు పరిమితమైన వారికి, వృద్ధులకు జిల్లా, ఆపైస్థాయి ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా పాలియేటివ్ వార్డులను ఏర్పాటు చేస్తారు. ఇక్కడి వ్యాధిగ్రస్తులకు జనరల్ ఫిజిషియన్స్ ద్వారా వైద్యం అందిస్తారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అవసరమై అన్ని చికిత్సలను అందించేందుకు వీలుగా మొత్తం వైద్యవ్యవస్థలో మౌలికమైన మార్పులను చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

## వైకుంఠద్వార దర్శనం
# మహాలఘునే!
### జనవరి 2న వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి
### ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే టిక్కెట్లు
### పదిరోజులు రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం



తిరుమల, డిసెంబరు 3(ప్రభాతవార్తప్రతినిధి): శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి అనుకుని ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం. 2023 జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో మాత్రమే వైకుంఠద్వారం తెరిచి భక్తులకు ముక్తిని కల్పించడం పరిపాటి. అయితే గత ఏడాదినుంచి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయిస్తున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయ నిర్దేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు. ఆ పదిరోజులు ఆన్‌లైన్లో రోజుకు 2వేలు శ్రీవాణి టిక్కెట్లు విడుదల చేస్తారు. శ్రీవాణి దాతలతో సహా ఆఫ్‌లైన్‌లో వచ్చే విఐపిలు ఆ పదిరోజులు మహాలఘుదర్శనం లోనే స్వామి వారిని వీక్షించేలా చూడనున్నారు. ఉదయం 5 గంటలనుంచి వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 2023 జనవరిని ఆన్‌లైన్ 300 రూపాయలు కోటాలో వైకుంఠద్వార దర్శన పదిరోజుల టిక్కెట్లు జారీచేయనున్నారు. తిరుపతి స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్లతోపాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్‌ఎస్‌డి టోకెన్లు జారీచేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రొటోకాల్ విఐపిలు స్వయంగావస్తేనే దర్శనటిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. సిఫార్సులేఖలు స్వీకరించరు. ఆంగ్ల నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా డిసెంబర్ 29వతేదీ నుండి జనవరి 3వరకు వసతికి ముందస్తు బుకింగ్ రద్దుచేశారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశిన తిరుమలలో ఉదయం స్వర్ణరథం ఊరేగింపు ఉంటుంది. 3వతేదీ స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదిన ల్లో భక్తులకు దర్శనాలు, సౌకర్యాలు, మినిరిన ఎనిమిదిరోజుల్లో వైకుంఠద్వార దర్శనాలపై శని వారం సాయంత్రం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి సివి ఎస్‌ఒ నరసింహకిషోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్‌లతో సమీక్షించారు.


శనివారం తిరుమలేశుని ఆలయంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

# నిధుల మళ్లింపు నిజమే!

≫ వివరాలు రికార్డుల్లో చేర్చలేదని, ఆస్పత్రి యాజమాన్యం నిర్వాకం వలనే కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగినట్లు వాటిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఎన్నారై, మేనేజ్‌మెంట్ కోటాల్లో మెడికల్ సీట్లకు కోట్ల నిధులు వసూలు చేసినట్లు ఈడీకి సమాచారం ఉన్నట్లు తెలుస్తుంది. ఈడీ అధికారుల సోదాల సమయంలో ఆస్పత్రి సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆస్పత్రిలోనికి ఎవర్నీ రానివ్వకుండా ఈడీ అధికారులు సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. ఆస్పత్రి, వైద్య కళాశాల, పలువురు డైరెక్టర్ల నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపినట్లు తెలుస్తుంది. ఎన్నారై ఆస్పత్రి వైద్య కళాశాల డైరెక్టర్ల నివాసాలో ఆకాలో వారికి సంబంధించిన వారి ఇళ్లలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ చేరుకుని గతంలో ఎన్నారై పాలకమండలి సభ్యుల వివాదాలకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల తాలూకు ఎఫ్ఐఆర్ కాపీలను స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల పాటు ఎన్నారై జరిగిన సోదాలు మంగళగిరి ప్రాంతంలో చర్చనీయాంశం మారాయి.

## ఢిల్లీ అల్లర్ల కేసులో..
# జెఎన్‌యు విద్యార్థి నేత ఉమర్ ఖలీద్ నిర్దోషి

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో 2020లో జరిగిన అల్లర్లకేసులో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు) విద్యార్థినేత ఉమర్ ఖలీద్‌ను ఢిల్లీలోని కర్కార్‌డూమా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఖలీద్‌తో పాటు మరో విద్యార్థి నేత ఖలీద్ సైఫీని కూడా నిర్దోషిగా పేర్కొంది. చాంద్‌బాగ్ అల్లర్ల కేసులో వీరి ప్రమేయం లేదంటూ బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీలో రాళ్ల రువ్విన ఘటనలో సంగ్రామ్‌సింగ్ అనే కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లర్లకు కుట్ర పన్నారన్న అభియోగాలు మోపారు. అయితే, అందుకు తగిన ఆధారాలు లేవంటూ ఢిల్లీ కోర్టు కేసును కొట్టేసింది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధుకర్‌పాండే ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, ఇంకా వీరిపై ఉపా చట్టం కింద వేర్వేరు కేసులు నమోదై ఉన్నాయి. దాంతో, ఇరువురూ జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు.

### వారం - వర్జ్యం

4-12-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, శార్తి ఋతువు
ఏకాదశి ఉ.07-02; త.ద్వాదశి తె.06-28
రేవతి ఉ.08-20
వర్జ్యం తె.04-24 ల 06-00
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

| | | | |
|---|---|---|---|
| SINGAM KUIL WHITE SATURDAY DrawDate on:03/12/22 | | ROSA DEER DIAMOND SATURDAY DrawDate on:03/12/22 | |
| DAY - SINGAM SERIES Dr No:163 | DAY - KUIL SERIES Dr No:163 | DAY - ROSA SERIES Dr No:163 | DAY - DEER SERIES Dr No:163 |
| 1st Prize Rs.100000/- 334619 | 1st Prize Rs.100000/- 142536 | 1st Prize Rs.100000/- 691943 | 1st Prize Rs.100000/- 683682 |
| 2nd Prize Rs.7000/- 85476 | 2nd Prize Rs.7000/- 39286 | 2nd Prize Rs.7000/- 28663 | 2nd Prize Rs.7000/- 91521 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26463 35919 36276 43313 63747 | 27220 46138 50042 52099 63724 | 05831 09929 09961 16114 30511 | 13382 23459 33469 38860 63422 |
| 67769 70946 79536 81684 87899 | 68235 90495 92692 93130 97356 | 32545 44071 45451 48577 70684 | 64044 69356 75246 86069 86830 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1783 2892 4256 4404 4449 5197 8345 | 1241 1592 2049 2107 2201 4768 7110 | 0051 0654 2202 3116 3633 3791 4844 | 0910 1520 1540 3115 3334 5309 6351 |
| 8354 8807 9326 | 7598 8508 9870 | 9458 9573 9598 | 7730 8734 8745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0277 1096 3152 3377 5485 6005 7157 | 0208 1046 3047 3153 3268 5002 6600 | 0331 1308 1627 2266 4326 5715 7614 | 0010 0406 1840 2906 3095 5702 6978 |
| 8533 9467 9542 | 8466 8912 9626 | 8355 8793 9748 | 7817 9474 9698 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1625 2875 4815 5699 7770 9029 | 0005 1155 3008 4350 6917 8075 9321 | 0099 1928 3649 4678 6373 7972 9604 | 0000 1914 3303 4498 5519 7092 8495 |
| 0057 1648 2941 4891 5933 7835 9035 | 0098 1194 3176 4486 6933 8166 9324 | 0396 1941 3679 4805 6706 8307 9636 | 0077 1963 3463 4540 5632 7300 8613 |
| 0090 1759 3012 4899 6048 7862 9056 | 0146 1203 3201 4599 6974 8256 9349 | 0645 2414 3686 4880 6725 8446 9650 | 0231 1973 3526 4566 5633 7319 8659 |
| 0094 1803 3225 4971 6154 7883 9098 | 0179 1279 3247 5029 7092 8266 9491 | 0797 2452 3703 5057 6915 8505 9657 | 0249 2011 3550 4642 5879 7392 9323 |
| 0393 1968 3565 4977 6266 8099 9229 | 0230 1374 3285 5068 7134 8300 9683 | 0980 2582 3724 5095 6941 8696 9787 | 0256 2062 3567 4741 6010 7398 9401 |
| 0641 1983 3821 5017 6321 8141 9373 | 0316 1798 3296 5161 7194 8317 9732 | 1017 2853 3770 5220 6958 8729 9895 | 0338 2110 3607 4758 6109 7422 9489 |
| 0763 1984 3995 5043 6722 8171 9477 | 0326 2088 3348 5180 7561 8360 9827 | 1030 2903 3895 5300 7048 8735 9935 | 0653 2196 3635 4779 6277 7580 9527 |
| 0794 2267 4188 5179 6822 8194 9507 | 0501 2220 3484 5337 7573 8430 9923 | 1129 2906 3999 5312 7081 8931 9972 | 0838 2324 3729 4986 6331 7631 9583 |
| 0945 2309 4204 5185 6943 8386 9815 | 0504 2602 3564 5686 7643 8494 9942 | 1176 2928 4096 5570 7147 8977 9973 | 0937 2342 3907 5061 6471 7928 9624 |
| 1116 2324 4475 5221 7084 8389 9983 | 0540 2618 3622 6227 7715 8514 9985 | 1194 2945 4158 5673 7169 9155 9976 | 1330 2371 3930 5074 6543 7935 9631 |
| 1416 2386 4504 5238 7418 8570 | 0691 2661 3668 6418 7795 8668 | 1410 2956 4181 5728 7263 9192 | 1536 2670 3941 5139 6710 7959 |
| 1434 2580 4543 5285 7548 8627 | 0779 2742 3720 6464 7829 8704 | 1536 3071 4207 6005 7343 9343 | 1642 2766 4025 5227 6751 8299 |
| 1525 2732 4572 5343 7592 8728 | 0880 2854 3757 6526 7999 8769 | 1788 3525 4301 6081 7384 9356 | 1669 3090 4097 5287 6899 8374 |
| 1553 2771 4722 5366 7609 8757 | 1002 2872 3922 6530 8015 8886 | 1885 3544 4525 6100 7510 9411 | 1671 3120 4142 5329 6971 8440 |
| 1556 2857 4745 5655 7740 8835 | 1111 2883 4190 6799 8072 9085 | 1915 3606 4644 6158 7616 9413 | 1824 3273 4332 5333 7072 8442 |
| THANGAM VAIRAM SKILL SATURDAY DrawDate on:03/12/22 | | NALLANERAM MANI SKILL SATURDAY DrawDate on:03/12/22 | |
| DAY - THANGAM SERIES Dr No:163 | DAY - VAIRAM SERIES Dr No:22 | DAY - NALLANERAM SERIES Dr No:163 | DAY - MANI SERIES Dr No:22 |
| 1st Prize Rs.100000/- 589356 | 1st Prize Rs.50000/- 287164 | 1st Prize Rs.50000/- 619531 | 1st Prize Rs.50000/- 336491 |
| 2nd Prize Rs.7000/- 08119 | 2nd Prize Rs.7000/- 82670 | 2nd Prize Rs.7000/- 77641 | 2nd Prize Rs.7000/- 62840 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00626 00771 05787 27878 43866 | 02481 04300 17248 37578 42955 | 02910 50008 54405 57662 61010 | 06455 19391 39471 50124 57426 |
| 65900 68669 78426 83890 85056 | 44477 66042 70908 84937 93891 | 65602 68718 70142 74590 77212 | 61648 63165 64493 70290 76001 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2406 2796 4045 4609 5752 5800 6106 | 2527 2980 3580 3677 3838 3928 7204 | 0849 1298 1516 1912 4683 5658 6413 | 0767 1063 1212 1450 1746 3673 4400 |
| 7470 8813 9133 | 7510 8341 9961 | 6466 9157 9638 | 4417 6400 8552 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0219 1523 2463 4461 5344 6097 7183 | 1120 1122 1898 3469 3593 4389 5841 | 0259 0304 1427 2595 2609 4637 5315 | 4864 5212 5724 5804 6030 6251 6276 |
| 7427 8277 9037 | 6165 8973 9794 | 6550 7967 8388 | 8571 9246 9894 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0124 0940 2750 4157 6146 7320 8788 | 0037 1412 2842 4794 6207 8000 9374 | 0077 0990 3058 4114 5977 7483 9199 | 0048 1389 2507 3963 5177 7393 9114 |
| 0301 1036 2762 4326 6225 7355 8804 | 0290 1443 2891 4831 6385 8103 9438 | 0103 1123 3166 4365 6072 7525 9260 | 0119 1422 2605 3993 5183 7409 9420 |
| 0304 1043 2803 4484 6239 7480 9270 | 0415 1485 2927 4911 6432 8170 9544 | 0200 1154 3179 4497 6295 7652 9292 | 0158 1433 2633 4080 5329 7441 9489 |
| 0328 1089 3022 4531 6278 7521 9352 | 0467 1553 2959 4941 6522 8240 9610 | 0211 1199 3222 4776 6344 7675 9435 | 0162 1444 2827 4200 5465 7469 9595 |
| 0378 1541 3098 4551 6412 7537 9364 | 0497 1711 3234 5030 6547 8308 9715 | 0240 1324 3288 4795 6656 7767 9543 | 0311 1606 2832 4459 5543 7593 9621 |
| 0402 1578 3450 4553 6470 7699 9394 | 0537 1736 3495 5226 6564 8357 9758 | 0485 1707 3439 4852 6657 7771 9552 | 0344 1633 2849 4509 5585 8056 9759 |
| 0441 1630 3831 4791 6515 7730 9499 | 0614 1785 3836 5321 6668 8501 9797 | 0518 1869 3566 5172 6658 7834 9614 | 0437 1705 3044 4566 5590 8073 9766 |
| 0556 1668 3870 4794 6556 7799 9580 | 0699 1840 4050 5366 6695 8525 9803 | 0571 2109 3569 5295 6745 7877 9650 | 0534 1833 3149 4600 5620 8105 9782 |
| 0617 1680 3874 4997 6567 8082 9638 | 0860 1844 4056 5596 6901 8548 9913 | 0573 2159 3608 5303 6865 7930 9705 | 0567 2036 3314 4736 5670 8115 9926 |
| 0732 1879 3879 5145 6931 8111 9899 | 0933 1914 4242 5634 7019 8560 9968 | 0593 2347 3826 5481 6891 8097 9939 | 0688 2070 3315 4760 5756 8199 9972 |
| 0765 2122 3912 5294 6952 8258 | 0959 2036 4268 5753 7434 8606 | 0606 2517 3840 5507 6939 8284 | 0839 2187 3407 4854 6286 8238 |
| 0811 2311 3956 5525 7039 8296 | 0992 2133 4315 5779 7587 8607 | 0715 2613 3847 5554 7035 8689 | 0851 2337 3516 4907 6686 8459 |
| 0856 2420 4004 5589 7086 8491 | 1260 2380 4601 5816 7743 9264 | 0735 2630 3902 5839 7115 8826 | 1085 2374 3529 4910 6892 8857 |
| 0913 2509 4057 5921 7144 8677 | 1295 2600 4734 6071 7804 9370 | 0768 2976 3997 5879 7224 8896 | 1217 2408 3776 5064 7024 9002 |
| 0939 2571 4090 5985 7280 8767 | 1381 2795 4738 6200 7890 9372 | 0985 2994 4060 5938 7281 9128 | 1243 2474 3935 5084 7278 9082 |
| KUMARAN VISHNU WAVE SATURDAY DrawDate on:03/12/22 | | SWARNALAXMI LION GOLD SATURDAY DrawDate on:03/12/22 | |
| DAY - KUMARAN SERIES Dr No:163 | DAY - VISHNU SERIES Dr No:163 | SWARNALAXMI SERIES Dr No:163 | DAY - LION SERIES Dr No:22 |
| 1st Prize Rs.50000/- 174968 | 1st Prize Rs.50000/- 437523 | 1st Prize Rs.50000/- 728984 | 1st Prize Rs.50000/- 957901 |
| 2nd Prize Rs.7000/- 63606 | 2nd Prize Rs.7000/- 53625 | 2nd Prize Rs.7000/- 85249 | 2nd Prize Rs.7000/- 51946 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01343 11210 16390 26863 48196 | 15948 19439 47579 54615 54782 | 17248 28117 39308 41562 52744 | 16404 27126 38525 49313 51196 |
| 49768 56780 61119 72892 74742 | 56402 62095 85135 93668 95236 | 63612 74411 85835 96287 96907 | 51440 62654 73840 84508 95356 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0845 1492 2108 2305 3355 3676 4541 | 0852 2268 2630 3363 3916 4219 5547 | 1238 4447 5031 5498 5612 5945 7257 | 1989 2344 4458 4774 6200 6842 6866 |
| 6669 7842 8671 | 7522 7859 8509 | 7525 8950 8975 | 6941 7081 7998 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0300 0354 1008 1674 4024 4467 6528 | 2060 2331 4445 5645 7029 7350 7777 | 2581 3324 4251 4337 5549 6636 7978 | 1275 1407 3825 4343 4438 5110 5960 |
| 7550 9026 9097 | 7915 9036 9295 | 8092 8416 9366 | 7142 8707 9602 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 2103 3318 4762 6126 8025 9144 | 0002 1204 2937 4365 5848 7319 9068 | 0017 1461 3364 4933 6505 7741 9121 | 0009 1296 2905 4026 5434 7244 8571 |
| 0379 2255 3347 4800 6239 8039 9176 | 0156 1297 2974 4538 6072 7445 9197 | 0171 1494 3436 4949 6506 7782 9143 | 0026 1349 2948 4251 5858 7296 8783 |
| 0392 2414 3385 4827 6273 8074 9283 | 0206 1452 3084 4684 6183 7614 9278 | 0322 1548 3590 5075 6531 7813 9256 | 0072 1379 2978 4260 5952 7301 8837 |
| 0422 2573 3546 4847 6334 8193 9362 | 0267 1493 3331 4769 6281 7651 9414 | 0359 1583 3720 5079 6728 7919 9270 | 0084 1394 3008 4463 5955 7403 8919 |
| 0512 2596 3598 5085 6515 8204 9437 | 0543 1598 3516 4820 6336 7685 9415 | 0463 1659 3781 5128 6760 8115 9278 | 0145 1614 3020 4480 6035 7412 9081 |
| 0565 2640 3729 5223 6797 8216 9652 | 0601 1623 3564 4822 6355 7690 9417 | 0529 1916 3782 5523 6804 8136 9447 | 0166 2059 3046 4580 6077 7493 9181 |
| 0652 2680 3855 5246 6979 8236 9726 | 0606 1851 3597 4956 6433 7770 9712 | 0598 2098 3794 5582 6920 8154 9716 | 0175 2158 3104 4620 6312 7750 9394 |
| 0939 2711 3884 5511 7115 8419 9921 | 0769 1902 3681 4976 6650 7845 9727 | 0635 2110 3910 5723 7003 8247 9850 | 0345 2192 3321 4770 6313 7782 9488 |
| 0966 2728 4008 5634 7172 8571 9955 | 0833 2069 3706 5116 6666 7938 9776 | 0947 2189 4089 5766 7213 8636 9885 | 0419 2376 3411 5084 6413 7866 9651 |
| 1051 2790 4058 5659 7292 8657 9957 | 0882 2199 3718 5197 6718 8150 9825 | 1110 2210 4173 5826 7353 8639 9940 | 0488 2466 3576 5241 6442 8220 9754 |
| 1085 2814 4115 5714 7353 8727 | 0912 2362 3766 5258 6782 8353 | 1142 2336 4228 5980 7446 8743 | 0734 2517 3621 5324 6516 8328 |
| 1164 2910 4237 5839 7402 8879 | 0957 2384 3896 5417 6923 8579 | 1161 2409 4449 6132 7459 8823 | 0790 2565 3626 5328 6705 8334 |
| 1230 3049 4299 5869 7472 9014 | 1027 2637 3967 5536 6974 8637 | 1209 2482 4479 6168 7582 8920 | 0904 2607 3830 5343 6758 8400 |
| 1802 3057 4478 5917 7718 9025 | 1036 2774 3976 5593 7234 8845 | 1228 3076 4532 6427 7663 8949 | 1043 2634 3838 5350 6774 8501 |
| 1867 3239 4712 5923 7773 9060 | 1148 2919 4271 5627 7240 8976 | 1337 3144 4852 6490 7693 9099 | 1280 2886 3839 5376 6883 8542 |

# ముర్ము నేడు రాక

≫ కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా స్వయంగా ఈ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం విజయవాడ విమానాశ్రయంతోపాటు, రాష్ట్రపతి రాకపోకలు సాగించే రోడ్డుమార్గాలను, సన్మానం జరిగే వేదిక తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్‌ప్రోటోకాల్ పాటిస్తూ టెస్టులు చేయాలని, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. పౌర సన్మాన కార్యక్రమానికి వచ్చే ఆహ్వానితులు గంట ముందుగానే వేదిక వద్దకు రావాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటన సాగే రహదారుల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పౌర సన్మాన కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో పాటుగా సీఎం జగన్ పాల్గొంటారు.

**రాష్ట్రపతి రాక సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు**

నేడు రాష్ట్రపతి నగరానికి రానున్న సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు. నేడు నగరం లోకి భారీ, గూడ్స్ వాహనాలకు అనుమతి లేదని సదరు వాహనాలను ఈ క్రింది మార్గాల్లో మళ్ళిస్తామని తెలిపారు. విశాఖ నుండి హైదరాబాద్‌ల మధ్య భారీ, మధ్యతరహా రవాణా వాహనాలను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మళ్ళింపు:

విజయవాడ వైపుకు వీటిని అనుమతించకుండా హనుమాన్‌జంక్షన్, నూజివీడు, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం వైపుగా మళ్ళిస్తామని తెలిపారు.

హైదరాబాదు నుండి విశాఖ వెళ్లే వాహనాలను విజయవాడ లోకి అనుమతించమని, వాటిని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్లించనున్నామన్నారు.

విశాఖ నుండి చెన్నైల మధ్య భారీ, మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు:

విశాఖ నుండి చెన్నై వెళ్ళే వాహనాలు హనుమాన్‌జంక్షన్, అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా వెళ్లాలని తెలిపారు. చెన్నై నుండి విశాఖల మధ్య భారీ మధ్య తరహా రవాణా వాహనాలు ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు ప్రకాశం జిల్లా త్రోవగుంట వద్ద మళ్ళించి చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్ళిస్తామన్నారు. గుంటూరు నుండి విశాఖల మధ్య భారీ, మధ్య తరహా రవాణా వాహనాలను ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు బుడంపాడు వద్ద నుండి పొన్నూరు, రేపల్లె, అవనిగడ్డ, హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖకు పంపుతామని పేర్కొన్నారు. చెన్నై నుండి హైదరా బాద్‌ల మధ్య భారీ, మధ్య తరహా రవాణా వాహనాలను ఉదయం 7.30 నుండి 10.30 వరకు మేదరమెట్ల నుండి అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, నార్కెట్‌పల్లి వైపుకు మళ్లిస్తామన్నారు. మచిలీపట్నం నుండి విజయ వాడకు వచ్చే భారీ, మధ్యతరహా వాహనాలను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గటల వరకు కంకిపాడు వద్ద నిలువరిస్తామని, మచిలీపట్నం నుండి తాడిగడప వైపుకు భారీ, మధ్యతరహా రవాణా వాహా నాల రాకపోకలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.

# మరికొంత కాలం!

≫అయితే, ఉదయ్‌పూర్ చింతన్ శివిర్‌లో రాహుల్‌గాంధీ ప్రతిపాదించిన సంస్కరణ 'ఒక వ్యక్తికి ఒకటే పదవి' అన్న నిబంధనను ఉల్లంఘించినట్లవుతుందని భావిస్తున్నారు.

ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల సమయంలోనూ ఇదే అంశంపై ఆ పార్టీ వర్గాలు మల్లగుల్లాలు పడ్డాయి. అధ్యక్ష బరిలోకి దిగేందుకు సిద్ధపడ్డ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్..రాహుల్ తన ప్రతిపాదనను మరోసారి తెరమీదికి తేవడంతో వెనక్కి తగ్గారు. ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడం ఇష్టంలేక ఆయన పార్టీ అధ్యక్ష ఎన్నికకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఖర్గేను కొనసాగించాలా..? వద్దా..? అన్నది తేల్చేందుకు కాంగ్రెస్ పార్టీమెంటరీ పార్టీ 'వ్యూహ బృందం' భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఈ బృందంలో మొత్తం 10మంది సీనియర్ నేతలున్నారు. సోనియాగాంధీ, ఖర్గే, జైరామ్ రమేశ్, కెసి వేణుగోపాల్, పి.చిదంబరం, మరి కొందరు ఈ బృందంలో ఉన్నారు. పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన తర్వాత సెప్టెంబర్ 29న ఖర్గే తన రాజ్యసభ నేత పదవికి రాజీనామా చేసిన లేఖను సోనియాకు ఇచ్చారు. గులాంనబీ ఆజాద్ రాజ్యసభ నుంచి రిటైర్ అయిన తర్వాత 2021 ఫిబ్రవరిలో ఖర్గే నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు ఖర్గే ఆ పదవికి రాజీనామాచేస్తే.. తదుపరి నేతగాఎన్నికయ్యేందుకు పి.చిదంబరం, ముకుల్ వాస్నిక్, దిగ్విజయ్‌సింగ్, ప్రమోద్‌తివారీ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, సీనియర్ నేతలంతా భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్నందున శీతాకాల సమావేశాల వరకూ ఖర్గేనే కొనసాగించాలని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# రాజకీయాల్లో పరాజితుడనే

≫బడిని పవన్ కల్యాణ్ అన్నారు. ఏ అంశాన్ని తాను నిర్మోహమాటంగా చెబుతున్నారన్నారు. విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నా పవన్ కల్యాణ్‌ను తనను ఉద్దేశించి విద్యార్థులు సిఎం, సిఎం అంటూ నినాదాలు చేసారు. దాంతో పవన్ సిఎం, సిఎం అనే నినాదాలు సరికాదన్నారు. దీనిని నేను అంగీకరించ నన్నారు. రాజకీయాలు పరాజితుడుగా ఉన్నందుకు తానేమీ బాధపడడం లేదన్నారు. అంతే కాదు, పెయ్యూలర్ అనేది విజయానికి విజయానికి సగం అడుగుదూరంలో ఉంటుందన్నారు. గెలుపును కాదు ఓటమిని స్థయిర్యంగా తీసుకోవాలని ఆయన వ్యాఖ్యానించినప్పుడు విద్యార్థులంతా పెద్ద ఎత్తున కరతాళ ధ్వనులు చేసారు. ఓటమితో తాను చాలా అంశాలపై తాను అవగాహన పెంచుకుంటానన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు ఆకస్మికంగా వాయిదా పడతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొం టారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. అనుకోని ధన లాభం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారులకు స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కన్య:** కుటుంబ ఖర్చులు అధికం. సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

**తుల:** ఊహించని సంఘటనలు ఎదురైనా ధైర్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**మకరం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుం టారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.95 కోట్లు
మరణాలు-66.45 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 253
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 7
మృతులు -0

# 17 నుంచి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై

## టిక్కెట్ లేకుంటే వైకుంఠద్వార దర్శనానికి అనుమతిలేదు

## -7న కార్తీకపర్వదీపోత్సవం - టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున నిర్వహించే మేల్కొలుపు సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు మొదలవుతాయి. ఈనెల 17వతేదీ నుంచి జనవరి 14వరకు గోదాదేవి రచించిన తిరుప్పావైప్రవచనాలు శ్రీనివాసుడికి పఠిస్తారు. ఆనెలరోజులు ఏకంగా తెల్లవారుజామున తిరుప్పావై



ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనం పదిరోజులుపాటు కల్పించేందుకు ,భక్తులకు దర్శనం చేయించేలా టిటిడి నిర్ణయించింది. గత రెండు సంవత్సరాల తరహాలోనే ఈ ఏడాది కూడా రోజుకు 25వేల లెక్కన 10రోజులకు 2.50లక్షలు 300 రూపాయలు టిక్కెట్లు ఆన్‌లైన్ విడుదల చేస్తామని, ముందుగానే భక్తులు టిక్కెట్లు బుక్‌చేసుకోవచ్చని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. అలాగే రోజుకు 50వేల లెక్కన తిరుపతి, తిరుమల వాసులతో బాటు భక్తులకు 5లక్షల సర్వదర్శనం టోకెన్లు కేటాయిస్తామన్నారు. ఈ టోకెన్లు క్యూలలో నిలబడి పొందవచ్చన్నారు. భక్తులకు టోకెన్లపై కేటాయించిన సమయం, తేదీల్లో తిరుమలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రతిరోజూ 75వేల టిక్కెట్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. దర్శన టిక్కెట్ ఉన్నవారిని మాత్రమే వైకుంఠద్వార దర్శనానికి అనుమతించడం జరుగుతుందని, దర్శన టిక్కెట్ లేని భక్తులు తిరుమలకు రావచ్చుగానీ దర్శనం కల్పించలేమన్నారు. ఆనందనిలయానికి బంగారుతాపడం పనులు ఆగమం ప్రకారమే జరుగుతుందన్నారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం మీడియాతో ఇఒ ధర్మారెడ్డి టిటిడి చేపట్టే కార్యక్రమాలపై మాట్లాడారు.

జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశిరోజు రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికే బ్రేక్ దర్శనం కల్పిస్తామన్నారు. జనవరి 2నుంచి 11వరకు రోజుకు 50వేల లెక్కన 5లక్షల సర్వదర్శనం టోకెన్లు కేటాయిస్తారు. జనవరి 1న సర్వదర్శనం టోకెన్లు కౌంటర్లు తిరుపతిలో ప్రారంభించి టోకెన్లు పూర్తయ్యేవరకు కౌంటర్లు పనిచేస్తాయి.

300 రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్లు రోజుకు 25వేల టిక్కెట్లు లెక్కన 2.50లక్షలు కేటాయిస్తామన్నారు. 7వతేదీ సాయంత్రం తిరుమల ఆలయంలో కార్తీకమాస దీపోత్సవం జరుగుతుంది. శ్రీవాణి దాతలకు తిరుపతి మాధవంలో ఆఫ్‌లైన్‌లో విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లు కేటాయించి, అక్కడే వసతి కల్పించేలా చూస్తున్నామన్నారు.

ఈ మీడియా సమావేశంలో జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు. ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు. కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు. తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ఆలయ ఇఒ వికెసాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షిస్తూ అంతరాలయ దర్శనాన్ని రద్దు చేశారు. అంచనాలకు మించిన భక్తులు రావటంతో ఎప్పటికప్పుడు ఇఒ సమీక్షించుకుంటూ ఆలయంలోని తన ఛాంబర్ నుంచే ఆలయంలోపల ఉద్యోగులకు సూచనలిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హర హర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి. ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. రెండు రోజులుగా శివయ్య సన్నిధి భకక్తులతో కిట కిట లాడింది. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం కష్టంగా మారింది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలుకు క్యూలైన్లలో గంటలు కొద్ది నిరీక్షించాల్సి వచ్చింది. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలోలా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు సూచిస్తున్నారు. .వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ ఇఒ, సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పని చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు. సాయంత్రం రాహుకేతుదోష నివారణ మండపాల వద్ద భక్తులు బారులు తీరి కనబడ్డారు.

**రికార్డుస్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు:** అమావాస్య సందర్భంగా శనివారం ఆలయం రాహుకుతుదోష నివారణ పూజల కోసం పడిగాపులు పడ్డారు. శనివారం అమావాస్య కావటంతో శనీశ్వరాలయం వద్ద అభిషేకాలకు భక్తులు పడిగాపులు పడ్డారు. ఉదయం నుంచి ఎటు చూసినా రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తుల తిప్పలు కనబడింది. ఇక ఆలయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న జనాన్ని దళారులు ఎంత దోచుకోవాలో అంత దోచుకున్నారు. ఆలయ ఆవరణలో ఎటు చూసినా దళారులే దర్శనమిచ్చారు. ఇక్కడకు వచ్చిన వారు దళారుల చేతుల్లో విఐపిలుగా మారారు. ఆలయం ఓ వ్యాపార సంస్థగా మారింది. ఎవరు సిబ్బందో ఎవరో దళారో? తెలియని దుస్థితి చోటు చేసుకుంది. ఇక్కడి దళారులు రాజకీయ పార్టీ సిఫార్సులతో కొనసాగుతున్నారు. దాంతో అధికారులు కూడా ఏమి చేయలేని దుస్థితి చోటు చేసుకుంది.

# శ్రీవారి ఆలయంలో సిబ్బంది దురుసుతనం!

## కాషన్‌డిపాజిట్ నాలుగురోజులైనా రిఫండ్ కావడంలేదు : డయల్ యువర్ ఇఒలో భక్తులు

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని మహాలఘులో దర్శనం చేసుకుంటున్నా ,దర్శనానంతరం భక్తులు వెలుపలకు వచ్చే సమయంలో తోపులాట ఉందని, ఆలయంలో కొందరు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని శ్రీకాకుళంకు చెందిన లలిత, అనకాపల్లినుంచి అనంతాళ్వార్ ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా రోజుకు 90వేలమంది వరకు భక్తులకు వెంకన్న దర్శనం చేయిస్తున్నాం. వెండి వాకిలి వద్ద భక్తులను తిరిగి పంపేటప్పుడు తోపులాటలేకుండా చూస్తాం. ప్రవర్తనకు సంబంధించి సిబ్బందికి తగిన సూచనలిస్తామన్నారు. తెలంగాణా నుంచి వివేకానంద మాట్లాడుతూ అన్నదాన భవనంలో అన్నం సరిగా ఉండటం లేదు. గదులు ఖాళీచేసినాకాషన్ డిపాజిట్ మూడునాలుగు రోజులైనా రావడం లేదని తెలిపారు. దీనిపై ఇఒ సమాధానంగా ప్రస్తుతం టెండర్ ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నాం. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన నాణ్యమైన బియ్యాన్ని రైతు సాధికార సంస్థ ద్వారా కొనుగోలుచేసి భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తాం. కాషన్ డిపాజిట్ భక్తులకు సరిగనే అందుతోంది. చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఆన్‌లైన్‌లో ప్రత్యేక దర్శనాలు బుక్‌చేసుకున్న సమయంలో వరాహస్వామి విశ్రాంతి గృహాల్లో గదులు కేటాయించాలని హైదరాబాద్ నుంచి యాదగిరి కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇఒ అవరమైన మేరకు పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తమతమ సందేహాలు, సూచనలు తెలియజేశారు.



మార్కాపురం నుంచి హరిబాబు, మచిలీపట్నం నుంచి సూర్యనారాయణ మాట్లాడుతూ తిరుమలకు నడచివచ్చే భక్తులకు త్వరగా దర్శనం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానమిస్తూ తిరుపతిలో మూడు ప్రాంతాల్లో సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తున్నాం. టోకెన్లు పొందిన భక్తులకు నిర్ధేశిత సమయంలో దర్శనం కల్పిస్తున్నాం. ప్రొద్దుటూరు నుంచి యశ్వంత్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేసే సమయం చెప్పమని కోరారు. త్వరలోనే తగిన వివరాలతో సమాచారం ఇస్తామని ఇఒ స్పందించారు. నెల్లూరునుంచి గిరీశం, తూర్పుగోదావరి నుంచి రామలక్ష్మి మాట్లాడుతూ ఆరునెలలుగా ఆన్‌లైన్‌లో అంగప్రదక్షణ టోకెన్లు ప్రయత్నిస్తున్నా దొరకడం లేదని తెలిపారు, ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా రోజుకు 700 అంగప్రదక్షణ టోకెన్లు అందుబాటులో ఉంటాయి. టిక్కెట్లు తక్కువగా ఉండటంతో త్వరగా బుక్‌చేసుకోవడం జరుగుతుంది. విశాఖ నుంచి ఆదిత్య మాట్లాడుతూ సేవకు వచ్చామని, గదుల కోసం భక్తులు గంటల తరబడి వేచివుండటం గమనించానన్నారు. ఈ ప్రశ్నకు ఇఒ స్పందిస్తూ తిరుమలలో 7వేల గదులు ఉన్నాయని, 50శాతంగదులుఅడ్వాన్స్ రిజర్వేషన్ కోసం ఆన్‌లైన్‌లో ఉంచడం జరుగుతుందన్నారు. గదులపై కొంత ఒత్తిడి ఉంది. భక్తులు తిరుపతిలోనూ బసచేయవచ్చని తెలిపారు. కావలి నుంచి వీరాస్వామి మాట్లాడుతూ దాతలకుబ్రేక్ దర్శనం ఆలస్యమవుతోందని, శ్రీవాణి భక్తులతోబాటు పంపాలనికోరారు. ఇందుకు ఇఒ సమాధానంగా బ్రేక్ దర్శనంలో రాజ్యాంగపదవుల్లో ఉన్నవారిని, శ్రీవాణి ట్రస్ట్‌దాతలను, ఇతర దాతలను ప్రాధాన్యత ప్రకారం పంపడం జరుగుతుందని తెలిపారు. ఏలూరునుంచి రాము మాట్లాడుతూ యోగా దర్శనానికి సంబంధించి శిక్షణ ఇప్పించాలని అడిగారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఇప్పటికే ఎస్వీ వేదవర్సిటీ అధికారులతో చర్చించామని యోగాపై ప్రాక్టికల్ శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, డిప్యూటీ ఇఒలు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ విజయవాడ నగర శాఖకు అధ్యక్షుడుగా సిహెచ్ శ్రీరామ్



ఏపీఎన్జీవోస్ అసోషియేషన్ విజయవాడ నగర నూతన కార్యవర్గం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎన్‌జీవో అసోషియేషన్ విజయవాడ నగర శాఖకు అధ్యక్షులుగా స్త్రీ శిశుసంక్షేమశాఖలో పనిచేస్తున్న సిహెచ్ శ్రీరామ్ ఎన్నికయ్యారు. ఎన్‌జీవో హోంలో శనివారం నగరశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. సహాధ్యక్షులూ వైద్యఆరోగ్యశాఖకు చెందిన బివి రమణ, కార్యదర్శిగా పంచాయతీరాజ్ శాఖకు చెందిన కె.సంపత్‌కుమాం, కార్యనిర్వాహక సమాచార శాఖకు చెందిన వివి ప్రసాద్, కోశాధికారిగా జలవనరులశాఖకు చెందిన ఎస్‌కె నాజీరుద్దీన్,. ఉపాధ్యక్షులుగా పాలిటెక్నిక్‌కు చెందిన సిహెచ్ మధుసూధనావు, వైద్య ఆరోగ్యశాఖకు చెందిన బి,రాజా చౌదరి. పశుసంవర్ధకకు చెందిన ఎస్‌కె కాశీమ్ సాహెబ్, మలేరియా విభాగానికి చెందిన సిహెచ్‌సివిఆర్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా వాణిజ్య పనుల శాఖకు చెందిన కెఆర్‌ఎస్ గణేష్, ఐటిఐకి చెందిన సిహెచ్ రాధాకృష్ణ, పీఏవోకు చెందిన పి.శ్రీనివాస్‌రావు, రెవన్యూశాఖకు చెందిన జి,వరప్రసాద్, వైద్యఆరోగ్యశాఖకు చెందిన బి.విజయశ్రీ, డిఇసీ సభ్యులుగా శివశంకర్, ఏ.నాగరాజు, ఎం, రాంబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీఎన్‌జివో అసోషియేషన్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు విదా ్యసాగర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారానే ఉద్యోగులు సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా నూతన కార ్యవర్గ బాధ్యులు గుర్తించాలన్నారు. ఎన్జీవోస్ అసోషియేషన్ గత ఉద్యమాల విజయాల స్పూర్తితో అంతా ఐక్యంగా ముందడుగు వేయాలన్నారు.



పొలంలో ధాన్యం ఆరబోసిన దృశ్యం

# ధాన్యం కొనుగోలులో జాప్యం

## నిరాశలో రైతులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలులో జాప్యంపై రైతులు నిరాశ చెందుతున్నారు. జిల్లాలోగల 22 మండలాల్లో 56 ధాన్యం కొనుగోలు కేంద్రాలని అధికారులు చెప్పడం జరిగింది. కాని రంపచోడవరం డివిజన్‌లో 43 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక్క రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో మాత్రమే ధాన్యం కొనుగోలు చేసారు. రెండు రోజుల్లో రూ.10 లక్షలు విలువైన 50 టన్నుల ధాన్యాన్ని కొని రైసు మిల్లులకు తరలించారు. ప్రభుత్వం కొత్తగా రైతుకు ఏవిధమైన నష్టం లేకుండా తలపెట్టిన కొనుగోలు విధానంలో శాంకేతిక ఇబ్బందులు వస్తున్నాయి. రైతు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన పిదప లారీని లోడింగ్‌తో తూకం వేయించిన పిదప ట్రక్‌షీట్ జనరేట్ చేయాలి. తూకం వేయడానికి వేబ్రిడ్జ్‌లు అందుబాటులో లేవు. ఆన్‌లైన్ సమస్య ఉంది. గోనె సంచులు, రవాణా సమస్యలు ఉన్నాయి. అక్టోబరు నెల 20 తేదీన చెరుకుంపాలెం గ్రామంలో సమగ్ర భూసర్వేకు పరిశీలనకు వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసు జిల్లాలో 57 వేల హెక్టార్లులో వరి పంట సాగుచేస్తున్నారని, 1.56 వేల టన్నులు దిగుబడికి వస్తుందన్నారు. ఆపంటలో 30 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా సివిల్ సప్లయిస్ డి.యం. గణేష్‌కుమార్ మాట్లాడుతూ 20 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. గణాంకాలను ప్రక్కన పెడితే ధాన్యాన్ని కొనుగోలు చేసిన పిదప తూకం వేయడం, ట్రక్‌షీట్ జనరేట్ జాప్యం జరిగితే ధాన్యంలో తేమ చేరి ధర తగ్గించే ఆస్కారం ఉంటుంది. రంపచోడవరం డివిజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని 40 మిల్లులల్లో ఎక్కడికయినా తరలించడానికి ఏర్పాట్లు చేసామని గణేష్‌కుమార్ అన్నారు.

# సినిమా చూపిస్తూ మెదడుకు అరుదైన సర్జరీ

## గుంటూరులో బాహుబలి సర్జన్ అరుదైన రికార్డు

## మెదడులో భారీ కణితిని తొలగించిన వైద్యులు

**గుంటూరు మెడికల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** వారంలో పలుమార్లు ఫిట్స్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాపాయంలో ఉన్న రోగికి గుంటూరు బహుబలి సర్జన్ గా పేరుగాంచిన సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగి మెళకువలో ఉండగా మెదడుకు సర్జరీ విజయవంతం చేసి ప్రాణాలు రక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ఐటివరమ్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీగా జీవనం సాగించే 45ఏళ్ళ గోపనబోయిన పెదఆంజనేయులు వారానికి పలుమార్లు ఫిట్స్ వచ్చేవి. ఈ క్రమంలో పలువురు వైద్యుల్ని సంప్రదించగా వారు మెదడులో కణితి ఏర్పడిందని క్లిష్టమైన సర్జరీ నిర్వహిస్తే మాట, చేతులు, కాళ్ళు పడిపోయే ప్రమాదముందని స్పష్టంచేశారు. ఈ క్రమంలో ఆంజనేయులును గత నెల 19న గుంటూరు అరండల్‌పేటలోని శ్రీ సాయి హాస్పటల్‌కు తరలించారు. న్యూరో సర్జన్ డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి ఎమ్మార్‌ై తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మెదడులో మాట, చేయి, కాలును నియంత్రించే అతి సున్నిత



భాగమైన ఫ్రంటల ప్రీ మోటార్ ఏరియా నుండి మిడిల్ ఫ్రాంటల గైరస్ వరకు 7.5సెంటీమీటర్ల సైజులో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. రోగి మెళకువలో ఉండగా సర్జరీ నిర్వహిస్తే చేయి, కాలు, మాట కదలికలు తెలుసుకోవచ్చని అవేక్ (రోగి మెళకువలో ఉండగా) పద్దతిని ఎంచుకున్నారు. నవంబర్ 25న కేవలం మెదడుకు మాత్రమే మత్తిచ్చి రెండు గంటలపాటు శ్రమించి కణితిని పూర్తిగా తొలగించారు. సర్జరీ సమయంలో రోగితో చేతి, కాలు, కదలికలు చేయిస్తూ త్రిడి న్యావిగేషన్ పరికరాన్ని వినియోగించి అత్యంత నైపుణ్యంతో సర్జరీ విజయవంతం చేశారు. నాలుగు లక్షల ఖరీదు చేసే ఆపరేషన్‌ను ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ హనుమ శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే బహుబలి, బిగ్ బాస్ రియాల్టీషోలు చూపిస్తూ రోగులకు బ్రైన్ సర్జరీలు నిర్వహించి బహుబలి సర్జన్‌గా అంతరా ్జతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. శనివారం రోగిని డిశా ్చర్జి చేస్తున్నట్లు తెలిపారు. సర్జరీ నిర్వహించిన వైద్య బృంద సభ్యులు డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి, మత్తు వైద్యులు డాక్టర్ బొమ్మిశెట్టి త్రినాధ్, పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ ఆకాష్‌లకు ఈ సందర్భంగా రోగి బంధువులు ధన్యవాదాలు తెలుపగా పలువురు వైద్యులు అభినందించారు.

# పరిశ్రమలను రాజకీయ కోణంలో చూడం

**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను కానీ రాష్ట్రానికి రానున్న పరిశ్రమలను కానీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయ కోణంలో చూడటం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి విఘాతం కలిగించే విధంగా రెండు దినపత్రికలు శనివారం ప్రచురించిన తప్పుడు కథనాలపై అమర్‌నాథ్ తీవ్రంగా స్పందించారు. శనివారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి పరిశ్రమల తరలిపోతున్నాయని ఇందులో భాగంగానే అమర్‌రాజా బ్యాటరీస్ తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్న ఒకే కథనం రెండు దినపత్రికల్లో ప్రచురితం కావడాన్ని బట్టి చూస్తే ఇది చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ అని అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించాలని చూస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని బదనం చేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో వారి అనుకూల దినపత్రికలు అవాస్తవాలను ప్రచురిస్తున్నాయని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అమర్‌రాజా కంపెనీని వెళ్ళగొట్టడానికి ప్రభుత్వం ముకుంజారీ చేసిందని ఈ మీడియా చేస్తున్న ప్రచారం నీచాతి నీచంగా ఉందని అన్నారు. అమర్‌రాజా యాజమాన్యం ఎప్పుడైనా ఏపీలో ఉండలేకపోతున్నాం, పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నామని ఎప్పుడైనా, ఎవరికైనా చెప్పారా అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. వారి అనుకూల పత్రికల ఎండీ లకు, యాజమాన్యానికి అమర్‌రాజా యాజమాన్యం చెప్పుకుందా అని ఆయన ప్రశ్నించారు. అమర్‌రాజా పరిశ్రమలు ఏపీలో మాత్రమే ఉండాలని వేరే రాష్ట్రంలో ఉండకూడదన్న నిబంధన ఏకమైనా ఉందా అని అన్నారు. అమర్‌రాజాకు పలు కంపెనీలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్లో నడుస్తున్నాయని విషయాన్ని అమర్నాథ్ గుర్తు చేశారు. హీరో మోటార్స్ ఏపీలో వ్యాపార కార్యరూపాలు కొనసాగిస్తున్నాయి. అందువలన ఈ సంస్థ దేశంలో మరెక్కడ తమ వ్యాపారాన్ని విస్తరించకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎప్పుడైనా నిబంధనలు పెట్టిందా, అని అన్నారు. అమర్‌రాజా సంస్థ తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక ఎంపీకి సంబందించింది. కావున ఈ రెండు పత్రికలు ఇటువంటి కథనాలు రాస్తున్నాయని అమర్నాథ్ దుయ్యబట్టారు. కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీల విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అమర్‌రాజా కంపెనీల విషయంలో తమ ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుందని అమర్‌రాజా కంపెనీ నుంచి కాలుష్యం విడుదలవుతుందని గుర్తించి నోటీసులు ఇచ్చామని దీనిపై వారు హైకోర్టుకు వెళ్ళగా కాలుష్య నియంత్రణకు చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోవచ్చని హైకోర్టు ప్రభుత్వాన్ని సూచించింది. ఈ

-ప్రభుత్వ వేధింపులే ఉంటే రాష్ట్రంలో చంద్రబాబు హెరిటేజ్ కంపెనీలు ఎలా నడిపిస్తున్నారు?

- కాలుష్య కంపెనీల కన్నా ప్రజారోగ్యమే మాకు ముఖ్యం

: రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ



తీర్పును సవాల్ చేస్తూ అమర్‌రాజు యాజమాన్యం సుప్రీంకోర్టులో నడుస్తోందని అమర్నాథ్ వివరణ ఇచ్చారు. ప్రజలకు హాని కలిగించకుండా నడిపే కంపెనీలకు ప్రభుత్వం ఎంతైనా సాయం చేస్తుందని అన్నారు. ఇదిలా వుండగా చంద్రబాబు నాయుడుకు చెందిన హెరిటేజ్ కంపెనీ కార్పొరేట్ సామ్రాజ్యమంతా ఆంధ్రప్రదేశ్లో ని విస్తరించి ఉంది కదా దాని జోలికి ఎప్పుడైనా మా ప్రభుత్వం వెళ్ళిందా అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలను తాము రాజకీయ కోణంలోనే చూస్తే చంద్రబాబు ఏపీలో హెరిటేజ్ కంపెనీని నడిపించగలరా అని ఆయన ప్రశ్నించారు. అలాగే తెలుగుదేశం పార్టీ అనుకూల పత్రికలు ఏపీలో ప్రింటింగ్ ప్రెస్‌లను నడపటం లేదా అలాగే చిట్‌ఫండ్ సంస్థలు కార్యకలాపాలను కొనసాగించడం లేదా ప్రభుత్వం వీటిపై కక్ష కట్టి ఉంటే ఇప్పటికీ ఇవి సజావుగా ఎలా నడుస్తునా ్నయని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్టానికి మరిన్ని పరిశ్రమలను తీసుకువచ్చి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని తద్వారా వేలాదిమందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన చేస్తుంటే, దీనిపై తప్పుడు కథనాలు వండి వడ్డించి ప్రజలను తప్పుతోపట్టిస్తున్న ఆ పత్రికలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. తప్పుడు రాతలతో ప్రజలను తప్పుదోవ పట్టించి చంద్రబాబు నాయుడుని తిరిగి అధికారంలోకి తేవడానికి ఈ రెండు పత్రికలు చేస్తున్న ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని, మళ్ళీ అధికారంలోకి రాలేని తెలుగుదేశం పార్టీని ఈ రెండు పత్రికలు ఎన్ని జాకీలు పెట్టి లేపినా సాధ్యం కాదని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. మైకు చేపట్టుకుని మాట్లాడలేని చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం కావాలని కోరుకోవడం దేనికి అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి గణనీయంగా ఉందని, భారతదేశ జిడిపి కన్నా రెండు శాతం అధికంగా ఏపనీ జిడిపి ఉందని అమర్నాథ్ వివరించారు. గడిచిన ఆరేడు నెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమలను ప్రారంభించామని, మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశామని సుదీర్ఘమైన సముద్రతీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వ్యూహరచన చేస్తోందని అమర్నాథ్ వెల్లడించారు. కాకినాడలో సుమారు వంద కోట్ల రూపాయలతో యాకరేజ్ పోర్టును అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

దేశవ్యాప ్తంగా సాగుతున్న ఆక్వా ఎగుమతులలో 45శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పారి శ్రామిక ప్రణాళిక వాస్తవాలకు దగ్గరగా ఉందని అమర్నాథ్ చేప్తూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో మూడుసార్లు నిర్వహించిన పార్ట్నర్‌షిప్ సమ్మిట్లలో 16 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగాల జాతర

రాష్ట్రంలో వచ్చే ఏడాది కొత్తగా ఏర్పాటు చేయనున్న 9 మెడికల్ కాలేజీల్లో3,897 పోస్టులను భర్తీ చేసుకోవడానికి అనుమతిస్తూ ఆర్థికశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఒక్కో మెడికల్ కాలేజీకి వివిధ కేటగిరీల్లో కలిపి 433 పోస్టులను మంజూరు చేసింది. రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, జనగాం, నిర్మల్ జిల్లాల్లో మెడికల్ కాలేజీలకు, వాటి అనుబంధ ఆసుపత్రుల కోసం ప్రభుత్వం పోస్టులనుమంజూరు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రారంభించిన 12 మెడికల్ కాలేజీలు సహా,కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల కోసం ఇప్పటివరకు డైరెక్టర్ ఆఫ్



మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోమొత్తం 15,476 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం 5మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే.. రాష్ట్రం ఏర్పడిన వెంటనే సీఎం కేసీఆర్ మహబూబ్ నగర్, సిద్ధిపేట, నల్గొండ, సూర్యాపేటలో 4 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. తరువాత మరో 8 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 17 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. నవంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన 8మెడికల్ కాలేజీల మూలంగా అదనంగా 1150 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 2014లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 850 సీట్లు ఉండగా ఈ ఏడాది వాటి సంఖ్య 2790కి చేరింది.

నాగమణీంద్ర పల్లాపు

ఏడాదిలోపు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇటు తెలంగాణతో పాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభుత్వ ఉద్యోగాల జాతర ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసి తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. అందులో భాగంగానే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ఎంతో కాలంగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు శుభవార్తలను అందిస్తున్నాయి. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఆయా సంస్థల ద్వారా నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లను జారీ చేస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 503 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేయగా 16వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడి ప్రిలిమ్స్ పరీక్షను సైతం నిర్వహించారు. డిసెంబర్ 1న 9168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్ సైతం వెలువడింది. అటు ఆంధ్రప్రదేశ్‌లో 6511 పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. అలాగే వైద్య, ఆరోగ్యశాఖలో 1507 పోస్టుల భర్తీకి సైతం నోటిఫికేషన్ వెలువడింది. త్వరలో రెండు రాష్ట్రాల్లోనూ మరికొన్ని నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా గ్రూప్-1 నోటిఫికేషన్‌ను ఈ ఏడాది ఏప్రిల్‌లో జారీ చేశారు. గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను సైతం నిర్వహించింది. 503 పోస్టుల కోసం గ్రూప్-1 నోటిఫికేషన్‌కు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) ఏప్రిల్‌లో జారీ చేయగా పరీక్ష కోసం 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 2,86,051 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని టీఎస్‌పీఎస్‌సీ విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి అభ్యర్థులు తమ రెస్పాన్స్ షీట్స్‌ను సైతం వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని కమిషన్ ప్రకటించింది. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ఫిబ్రవరి, మార్చి నెలల్లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రంలోని పోలీస్ శాఖలో సుమారు 16వేలకు పైగా కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు కూడా ఇప్పటికే తెలంగాణ స్టేట్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి భర్తీకి సంబంధించి కూడా త్వరలోనే నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇవి కాకుండా ప్రభుత్వ వైద్య కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో 9 కొత్త మెడికల్ కాలేజీల్లో 3897పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలుపుతూఈ నెల 1వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. త్వరలోనే వీటి భర్తీకి సంబంధించి తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసే



ఫలితాలను ప్రకటించింది. వారికి ఈ నెల 8 నుంచి దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించి అనంతరం మెయిన్స్ పరీక్షను నిర్వహించనున్నారు. గ్రూప్-1, పోలీస్ రిక్రూకట్ పోస్టులు కాకుండా తెలంగాణలో గురువారం 9168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్‌ను సైతం టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల క్రితం గ్రూప్-2, 3,4 ఉద్యోగాల్లో వివిధ ఉద్యోగాలను చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఉత్తర్వులు ఇచ్చిన వారం తిరగక ముందే 9168 పోస్టులకు గ్రూప్-4 నోటిఫికేషన్‌ను సైతం జారీ చేశారు. ఇక మిగిలిన గ్రూప్-2, 3 పోస్టుల అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో గ్రూప్-4 స్థాయిలో ఉన్న ఉద్యోగాలను గుర్తిస్తూ వాటి భర్తీకి ఆర్థిక శాఖ అనుమతించి వారం తిరగక ముందే వాటి భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 25 ప్రభుత్వ శాఖల్లో ఉన్న 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్ నవంబర్ 19/2022ను టీఎస్‌పీఎస్‌సీ గురువారం జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఈ నెల 23నుంచి జనవరి 12, 2023 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. గ్రూప్-4కి సంబంధించిన ఖాళీల వివరాలు, వయోపరిమితి, వేతనం, విద్యార్హతలు తదితర పూర్తి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 23 నుంచి పొందపర్చనున్నారు. గ్రూప్-4 దరఖాస్తులను ఈ నెల 23 నుంచి జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పరీక్షను ఏప్రిల్ లేదా మే నెలలో నిర్వహించనున్నట్టు కమిషన్ పేర్కొంది. పరీక్షను అబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ గత శుక్రవారం(నవంబర్ 25)న జీవో ఎంఎస్ నంబర్ 175ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 9168 పోస్టులను డైరక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. గ్రూప్-4లో భర్తీ చేయనున్న పోస్టులకు సంబంధించిన శాఖలు ఆయా పోస్టుల భర్తీ కోసం అవసరమైన పూర్తి వివరాల కోసం టీఎస్‌పీఎస్‌సీ వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులను కోరింది. వీటి కోసం కమిషన్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో గత రెండు, మూడు రోజులుగా సమావేశాలను నిర్వహించింది. వివిధ శాఖల అధికారుల నుంచి తీసుకున్న వివరాల మేరకు గ్రూప్-4 ద్వారా రాష్ట్రంలో 9168 పోస్టులను భర్తీ చేయడానికి టీఎస్‌పీఎస్‌సీ గురువారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు,429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి ఏపీ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. 6100 కానిస్టేబుల్ (3580 సివిల్, 2520 ఏపీఎస్పీ) 411 ఎస్ఐ (315 సివిల్, 96 రిజర్వు) పోస్టుల భర్తీకి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనుండగా ఎస్ఐ పోస్టులకు ఫిబ్రవరి 19 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనున్నా రు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు నిర్వహించి అనంతరం మెయిన్ పరీక్షను నిర్వహించనున్నారు. త్వరలోనే ఏపీలో గ్రూప్-1కి సంబంధించిన నోటిఫికేషన్‌తో పాటు మరికొన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ●

# తిరోగమనం!

ఓటెత్తి

హర్యానా

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల వ్యూహాలలో ఆరితేరిన బిజెపికి ఎక్కడైనా పరాజయం పొందడమంటె అది అశనిపాతం వంటిదే. ముఖ్యంగా, అధికారంలో ఉన్న చోట ఎదురుదెబ్బలు తగిలితే అది మరింతగా ప్రతీకార కాంక్షను పెంచుతుంది. హర్యానాలో తాజా రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే ఇదే దృశ్యం కనిపిస్తుంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఘనమైన మెజారిటీని సాధించి అధికారంలోకి వచ్చిన బిజెపికి తాజాగా జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఊహించలేనటువంటి ఎదురుదెబ్బతగిలింది. చాలా సునాయాసంగా గెలుపు గుర్రం ఎక్కుతామనుకొన్న చోట పరాజయభూతం ప్రత్యక్షమైంది. ముఖ్యమంత్రిగా ఉన్న మనోహర్‌లాల్ ఖట్టర్ ఈ ఫలితాలను చూసి దిగ్భ్రాంతి చెందినట్లే కనిపిస్తోంది. ఎందుకంటే ఈ ఎన్నికలను ఆయన చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొనడంతో ఫలితాలు మరింతగా బాధిస్తున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో ఓటర్లు, బిజెపికి అనూహ్యమైన షాక్ ఇచ్చారు. పొరుగున గల పంజాబ్‌లో తిష్ట వేసిన 'ఆప్' హర్యానా జడ్‌పి ఎన్నికల్లో కూడా తన ప్రభావం బలంగా చూపడంతో గుజరాత్ తరహాలోనే ఇక్కడా ముక్కోణపు పోటీ తప్పదనే అనిపిస్తుంది. బిజెపికి చాలా పట్టు ఉన్న జిల్లాలలోనే ఓడిపోవడం ఆ పార్టీ నేతలకు సైతం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మొత్తం 102 స్థానాలకు పోటీ చేసిన బిజెపికి 22 సీట్లు మాత్రమే రాగా, ఆప్‌కు 15, ఐఎన్‌ఎల్‌డికి 12 సీట్లు వచ్చాయి. ప్రధానప్రతిపక్షమైన కాంగ్రెస్ గాని, బిజెపికి మిత్రపక్షమైన జననాయక్ జనతా పార్టీ గాని ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులపై పోటీ చేయకపోవడం అధికార పార్టీకి లాభం చేకూర్చవచ్చునుకున్నారు కానీ, మరింత నష్టం కలిగించడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. 22 జిల్లా పరిషత్‌లలోని 411 మంది సభ్యుల ఎన్నిక కోసం ఈ పోలింగ్ జరిగినా, అధిక శాతం ఫలితాలు ఇండిపెండెంట్లకే అనుకూలంగా రావడంకూడా అందరిని దిగ్భ్రాంతికి గురి చేసింది. స్థానిక ఎన్నికల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపైగాని, లోక్‌సభ ఎన్నికలపై గాని ఉండబోదని ముఖ్యమంత్రి ఖట్టర్ మనసుకు సరిద్దిచెప్పుకున్నా మోగుతున్న పరాజయగంటలు మాత్రం చాలా ఎక్కువ సౌండ్‌తోనే వినిపిస్తున్నాయి. ఆప్ 100కుపైగా సీట్లలో పోటీ చేసి 15 సాధించగా, 72 చోట్ల బరిలోకి దిగిన 'ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌పార్టీ' (ఐఎన్ఎల్‌డి)12 సీట్లలో జయకేతనం ఎగురవేసింది. ఇటీవల మూడు దశాబ్దాలుగా జరిగిన జడ్‌పి ఎన్నికల ఫలితాలు గత ఆదివారం (27,నవంబరు) విడుదలైనప్పటి నుంచి రాజకీయ పరిణామాలు చాలా ఆసక్తికరంగా మారుతున్నాయి.



మనోహార్ లాల్ ఖట్టర్

ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు 350 చోట్లవిజయఢంకా మోగించడం కూడా అనూహ్య పరిణామమే. 15 జిల్లాలలో 151 మంది బిజెపి మద్దతుతో గెలిచారనీ, వారంతా తమ మద్దతు దారులేననీ బిజెపి చెబుతోంది. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులను బరిలోకి దింపి గెలిచిన తర్వాత వారిని తమ పార్టీల్లో చేర్చుకొని ఆ బలం తమదేనని ఆయా పార్టీలు చెబుతూంటాయి. వాటిలో ముఖ్యంగా బిజెపి, కాంగ్రెస్‌లకు ఈ విద్య బాగావచ్చు. అందుకే కాంగ్రెస్ తన గుర్తుతో ఒక్క అభ్యర్థిని కూడా పోటీ చేయనివ్వలేదనిపిస్తుంది. గెలిచిన ఇండిపెండెంట్లంతా తమవారేనని అటుబిజెపి,ఇటు కాంగ్రెస్ కూడా చెప్పుకొంటున్నాయి. ఆ పార్టీలు చెబుతున్నట్లు అందరూ కాకపోయినా, కొందరు మద్దతు దారులుండవచ్చు. కొందరిని ఆకర్షించే ప్రయత్నాలు ఆ రెండు పార్టీలూ చేస్తాయి. అప్పుడే మొదలు పెట్టాయి కూడా. స్థానిక అభ్యర్థులకు సైతం ఆ రెండుపార్టీలు పెద్దవలనే వేస్తున్నాయి. అయితే ఎన్ని చేపలు పడతాయో ఇంకొంచెం వేచి చూడాలి. ముఖ్యంగా సిర్సా,పంచకుల జిల్లాలలో బిజెపికి ఒక్కసీటు కూడా రాకపోవడంతో ఆప్రాంతాల ఇండిపెండెంట్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తోంది. ఆ రెండు జిల్లాలలో బిజెపి ఒక్కసీటునైనా సాధించలేకపోవడమేగాక, మరికొన్ని జిల్లాల్లో కేవలంనామమాత్రంగా మిగిలింది. రాష్ట్ర హోంమంత్రి అనిల్ విజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అంబాలాలో 15 సీట్లకు పోటీ చేసిన బిజెపి చివరికి రెండు సీట్లు మాత్రమే సాధించగలిగింది. కురుక్షేత్ర ఎంపి నయాబ్‌సింగ్‌సైని భార్య సుమన్ సైని ఓడిపోవడం కూడా అందరికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అలాగే తనకు చాలా పట్టుఉన్న గురుగ్రామ్‌లో కూడా 10లో నాలుగు చోట్ల మాత్రమే బిజెపి విజయం సాధించింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ముఖ్యమంత్రి మనోహర్ లాల్‌ఖట్టర్ సొంత జిల్లా అయిన కర్నాల్‌లోని 25 జడ్‌పి సీట్లలో బిజెపి, ఐఎన్‌ఎల్‌డిలు ఒక్కొక్కసీటు సాధించగా, మిగిలినవన్నీ ఇండిపెండెంట్లు కైవసం చేసుకొన్నారు. ఇది బిజెపికి గట్టిదెబ్బ అనే చెప్పాలి. అలాగే కైతాల్లోని 21 సీట్లలో 20వరకు స్వతంత్రులే గెలుచుకున్నారు. యమునా నగర్, నుహ్,కురుక్షేత్రలో మాత్రం కొందరు విజయం సాధించగలిగారు. పార్టీ గుర్తుపై పోటీచేసి విజయం సాధించినవి 22 మాత్రమే అయినా తమ మద్దతుతో దాదాపు 300మంది ఇండిపెండెంట్లు గెలిచారనిబిజెపి చెబుతోంది.అయితే ఆ అంకెలు సబబుకాదనీ, బిజెపికి ఆదరణ బాగా తగ్గిందనీ కాంగ్రెస్,ఆప్ నేతలు అంటున్నాయి.జడ్‌పి ఫలితాలను బట్టి అంచనావేస్తే,అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నష్టపోయే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తాయి.జజ్జర్, హిస్సార్, రేవారి, రోహ్‌తక్ వంటి జిల్లాల్లో పూర్తిగా ఇండిపెండెంట్లే విజయం సాధించారు. ఆ ఇండిపెండెంట్లు తర్వాత ఎవరి బుట్టలో పడతారన్నది వేరే విషయం. ప్రత్యక్షంగా కనిపిస్తున్నది మాత్రం అధికార బిజెపి బాగా బలహీన పడిందనే విషయం. ఇదే వాతావరణం కొనసాగితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పరిస్థితి తారుమారు కావచ్చు. ఈ జడ్‌పి ఎన్నికలు బిజెపికి ఒక ప్రమాద ఘంటికగా చెప్పవచ్చు. బలహీన పడినచోట తిరిగి లేవగలిగితేనే ఖట్టర్ తలెత్తుకోగలుగుతారు. ●


# అధ్యక్షుడికి నిరసన సెగలు!

ఓటెత్తి

దక్షిణాఫ్రికా

గన్ని మోహన్

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంపోసా భవిష్యత్తు ఇపుడు ప్రతికూల దిశలో నడుస్తోంది. అవినీతిని అంతమొందిస్తానని చెప్పి అధికార పగ్గాలు చేపట్టిన రాంపోసా తనకు చెందిన సంస్థలోనే మిలియన్లకొద్దీ డాలర్లు బయటపడటం, పైగా వాటిని దొంగలు తస్కరించుకునిపోగా వాటిపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం వంటి అంశాలు రాంపోసా రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితిని స్పష్టంచేస్తున్నాయి. తన గేమ్‌ఫామ్ నుంచి మిలియన్లకొద్దీ డాలర్లను తస్కరించుకుని పోయిన సంఘటనలో ఇవి దక్షిణాఫ్రికా అధ్యక్షుడివే అని చెప్పడానికి ఆధారాలు లభించడంతో ఇపుడు రాంపోసా భవిష్యత్తు అంతా సవాళ్లతో ఎదురీదే పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటు స్పీకర్ నియమించిన ప్యానెల్ నివేదికలో ఇందుకు సంబంధించి తస్కరించుకుని పోయిన సొమ్ము రాంపోసా ఫాలాఫాలా గేమ్‌ఫామ్‌లోనిదేనని తేల్చారు. 2020లో జరిగిన ఈసంఘటన గత జూన్‌లో వెలుగులోకి వచ్చింది. అవినీతిని తుదముట్టించేంతవరకూ విశ్రమించనన్న హామీలపై అధికారంలోకి వచ్చిన రాంపోసా ఇపుడు ఈ సొమ్ముపై ఏం సమాధానం చెపుతారని విపక్షాలు ప్రశ్నలు గుప్పిస్తున్నాయి. గేమ్స్ అమ్మకాలతో వచ్చిన చిన్నపాటి మొత్తం మాత్రమేనని అధ్యక్షుడు చెపుతున్నప్పటికీ మిలియన్లకొద్దీ డాలర్లు అక్కడ లభించడంతో పలు విమర్శలకు తావిస్తోంది. పార్లమెంటు స్పీకర్ నియమించిన ప్యానల్ నివేదికపై ఇపుడు పార్లమెంటులోనే చర్చించాల్సిన పరిస్థితి ఉంది. ప్యానెల్ ఇచ్చిన సిఫారసులపై చర్చించి తర్వాత నిర్ణయాలు తీసుకుంటే రాంపోసా అధ్యక్షపదవికే ఎసరు వస్తుందన్నది నిర్వివాదాంశం. రాంపోసా ఇప్పటివరకూ ఈ సొమ్ముపైనా, దొంగతనంపైనా ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడం కూడా ఇదంతా ఆయన అక్రమంగా సంపాదించిన సొమ్ముకాదా అని ఆయన ప్రత్యర్థులు ధనుమాడుతున్నారు.దక్షిణాఫ్రికా కరెన్సీ ర్యాండ్ డాలరుతో పోలిస్తే నాలుగుశాతంకంటే ఎక్కువ క్షీణించింది. అంతే కాకుండా ఇప్పటికీ కరెన్సీ చెలామణి భారీ నష్టాలతోనే కొనసాగుతోంది. దక్షిణాఫ్రికా సావరిన్‌డాలర్ బాండ్లు కూడా ఈదొంగతనం ఫామ్‌గేట్ కుంభకోణంగాపేర్కొంటుండటంతో బాండ్ల విలువలు కూడా పడిపోయాయి. రాంపోసా ఈ వ్యవహారంతో తన పదవికి రాజీనామా చేస్తారని విస్తృతంగా ప్రచారం జరగడంతో కరెన్సీ క్షీణతతోపాటు బాండ్ల మార్కెట్ కూడా భారీగా నష్టపోయింది.దొరికిందే ఛాన్స్ అన్నట్లు దక్షిణాఫ్రికాప్రధాన విపక్షం డెమొక్రటిక్ అలయన్స్ సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ తెరపైకి తెచ్చింది. దీనితో ఇపుడు అధికారంలో ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్నట్లయింది. అక్కడితో ఆగకుండా రాంపోసా చర్యలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని కోల్పోయేలాచేసాయని ఆఫ్రికాకు ఎక్కువగా పారిశ్రామికరంగ ఆధారిత ఆర్థిక వ్యవస్థ కీలకమని ఇపుడు రాంపోసా అవినీతిచర్యలవల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం సన్నగిల్లిందని విపక్ష కూటమి ఆరోపించింది.



సిరిల్ రాంపోసా

మాజీ అధ్యక్షుడు జాకబ్‌జుమా అవినీతి కుంభకోణాలతర్వాత వాటన్నింటికీ చెక్‌పెడతానని చెప్పి అధికారంలోకి వచ్చిన రాంపోసా ఇపుడు తానే స్వయంగా అవకతవకలు, అవినీతికి పాల్పడుతున్నట్లు ఆయన ఫాలాఫాలా గేట్‌ఫామ్‌లో లభించిన మిలియన్లకొద్దీ డాలర్ల సొమ్ములే నిదర్శనమని ప్రతిపక్షం ఆయన్ను తూర్పారబడుతోంది. ఇపుడు ఈ ఫామ్‌గేట్ వ్యవహారానికి సంబంధించి పార్లమెంటరీ ప్యానెల్ ఇచ్చే నివేదిక కొంతమేర తమ ప్రభుత్వానికి చిక్కులు తెచ్చేదేనని విదేశాంగ మంత్రి నాలేడి పాండార్ అన్నారు. అంతేకాకుండా రాంపోసా కేబినెట్‌లోని ఇద్దరు మంత్రులు అయితే ఏకంగా అధ్యక్షుడు తక్షణమే రాజీనామాచేసి పదవి నుంచి దిగిపోవడం ఉత్తమమని డిమాండ్ చేస్తూ బహిరంగ వ్యాఖ్యలు కూడా చేసారు. రాంపోసా వ్యవసాయ క్షేత్రంలో జరిగిన దొంగతనానికి సంబంధించి మరింత లోతైన దర్యాప్తు జరుగుతోందని దేశంలోని అత్యున్నత పోలీస్ వ్యవస్థ హాక్స్ వెల్లడించింది. వాస్తవానికి అధికారంలోని ఎఎన్‌సి ఈనెలలోనే త్వరలో రానున్న ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. రాంపోసాకు రెండోసారి అవకాశం వచ్చేందుకువీలుగా 2024 ఎన్నికల్లో మళ్లీ ఆయనే అధ్యక్షుడు అయ్యేవిధంగా పావులు కదిపింది. ఇపుడు రాంపోసాను పక్కనపెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. గత ఎన్నికల్లో జాకబ్‌జుమా సతీమణి ఎన్‌కోసాజానా డ్లామినీ జుమా స్వల్పతేడాతోనే రాంపోసాపై ఓటమి చవిచూసారు.ఇపుడు మళ్లీ ఆమె పేరు విస్తృతంగా వినిపిస్తోంది.మరోపక్క రాంపోసా కేబినెట్ లోని పర్యాటక మంత్రి లిండీవ్ సిసులు ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నేతగా తానే ఎన్నికవుతున్నట్లుగా విస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారపార్టీ నిర్వహించే జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయోనన్న ఆందోళన రాంపోసా వర్గీయుల్లో నెలకొంది. ఒకవేళ రాంపోసాను మార్చాల్సిన పరిస్థితే వస్తే దక్షిణాఫ్రికాలో రాజకీయసంక్షోభం మళ్లీ పతాకస్థాయికి చేరుతుందని కూడా అంచనాలున్నాయి. ఎన్నికల పరిస్థితి అంటుంచితే పార్లమెంటు స్పీకర్ నియమించిన కమిటీ సిఫారసులను పార్లమెంటులో చర్చించి రాంపోసాపై చర్యలకు నిర్ణయిస్తే వెంటనే ఆయన్ను పదవీచుత్యున్ని చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటవుతుంది. ఈ కమిటీకి అవసరమైతే రాంపోసాను తొలగించే అధికా రాలు కూడా ఉంటాయి. పార్లమెంటులో ఫాలాఫాలా గేట్ వ్యవహారంపై వచ్చిన పూర్తిస్థాయి నివేదికపై రాంపోసాకు ప్రతికూలత ఎదురైతే ఆయన తక్షణమే పదవి నుంచి అయినా దిగిపోవాలి లేదంటే ముందస్తు ఎన్నికలకయినా మొగ్గు చూపించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.అప్పటివరకూరాంపోసా రాజకీయ భవిష్యత్తు అనిశ్చితితోనే పయనిస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. ●

# గంధర్వహేల గాయకమణి ఘంటసాల



రమాప్రసాద్ ఆదిభట్ల

ఘంటసాల వెంకటేశ్వర రావు సినీ నేపథ్య గీతానికి, సంగీతానికి వన్నె తెచ్చిన పేరు. తన గళంతో సుమధుర రసవెన్నెలలు పంచిన పేరు. మహాఅద్భుతాలు సృష్టించిన పేరు. ఎన్నో గాన రస ఝురులను పారించిన పేరు. చిత్ర జగత్తుకు లభించిన అద్భుతాల మహాద్భుతం ఘంటసాల. మానవ రూప గంధర్వగాన అమరత్వం, అవ్యక్త పుణ్యరాగాల స్వరతంత్ర అనుభవాల అమలినత్వం ఘంటసాల. సినీ వినీలాకాశాన కలకాలం ధృవతారగా వెలిగే మహా నక్షత్రం ఘంటసాల. తెలుగు వారి ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వరుడయితే, తెలుగు వారి గళవేల్పు ఘంటసాల అని అంటారో మహనీయుడు. ఏ శాపం కారణంగానో, మరి ఏ ఇతర కారణం చేతనో, ఏ గంధర్వుడో భువికి మానవునిగా వచ్చినట్లయితే, ఆ మానవాకారం, నిస్సందేహంగా కీ.శే ఘంటసాల వెంకటేశ్వరరావు అని చెప్పటం అతిశయోక్తికాదు. ఎందుకంటే గంధర్వ గానామృత వైశిష్ట్యాన్ని మనం కథలలో చదువుకున్నాం. స్వయంగా వినే అదృష్టం నోచుకోలేదు. అయితే ఘంటసాల గారి గానామృత రసఝురిలో తడిసిన ప్రతి ఒక్కరికీ, ఆ గంధ్వర గాన రసధుని అనుభవమవుతుంది. ఘంటసాల గళం మనల్ని తెలీని ఏవో లోకాల సరిహద్దులలో విహరింప చేస్తుంది.సంగీత గాన సరస్వతి రస సౌందర్య గళం ఘంటసాల సొంతం. సుస్వరాల తల్లి మధుపుంతలు ఘంటసాల గొంతులో తారాడుతాయి. మధుర రస తరంగాలలో మనల్ని ఓలలాడిస్తాయి. ఘంటసాల పాట ఎద లోతులలో పలకరింతల పులకరింతలను ప్రతిష్టింప చేస్తుంది. ప్రణవ రాగాల పున్నములు పూయిస్తుంది. సురాగాల సరాగాల స్వర సందోహం వినిపిస్తుంది. చిత్ర నేపథ్య గీత సంగీతాల విశ్వవిద్యాలయం ఘంటసాల. స్వరాల తల్లికి ఇచ్చే పవిత్ర నీరాజనం ఘంటసాల.ఘంటసాల పాట మధురోహల ఊట.ఘంటసాల పాట అమృతాల మూట. ఘంటసాల పాడిన ప్రతి పాట అజరామరమైన ఆనంద ఆస్వాదనల సంగీత తేట. ఘంటసాల పాట సుగంధ పరిమళాలు అందిస్తుంది. ఆనంద లోకాలలో మనలను ఊగిస్తుంది. ఏవో తెలీని మధుర లోకాలలో శ్రోతలను ఊరేగిస్తుంది. నీలిమేఘాల గాలి కెరటాల సంరంభం ఘంటసాల పాట. ఆనంద సుధాబిందువుల ఉత్తుంగ తరంగం, మకరంద తురంగం ఘంటసాల పాట. అవ్యక్తం కాని అనంత వ్యక్తీకరణ భావాలను ఎద లోయలలో పూయిస్తుంది. ఘంటసాల గొంతులో ఏ గీతమైనా భావావేశ సుగంధమవుతుంది. భావనామయ ప్రపంచ పరిగంధమవుతుంది. భావాతీత స్నిగ్ధ మనోహరమవుతుంది. పరిశుద్ధ అపూర్వ సౌందర్యమవుతుంది.ఘంటసాల అమోఘం.అమూల్యం. మరువలేని చెరపలేని సుందర స్వప్నం ఘంటసాల. సుగంధాల మధురోహతుంపరులు చిలికే అనుభూతుల అనుభవాల కదంబం ఘంటసాల. భావ గీతమైనా, భావనా గీతమైనా, ప్రణవమైనా, ప్రళయమైనా,విరహమైనా, ప్రబోధ గీతమైనా,ఉద్యమ గీతమైనా, భక్తిపాటైనా, దేశభక్తి గీతమైనా, లలిత గీతమైనా, లాలిపాటైనా, జోల పాటైనా, జానపదమైనా, జ్ఞానపదమైనా, పద్యమైనా, గద్యమైనా, ఏదైనా అమరత్వపు అంచులను తాకించే అనుభవైక వేద్య ఆణిముత్యమే.గంధర్వ గానామృత అద్భుతమే. ఘంటసాల అందించిన భగవద్గీత, అలౌకిక ఆధ్యాత్మిక భావనామయ ధారాపాతం. ఆధ్యాత్మిక తరంగాల ఆలోచనాత్మక జలపాతం. ఈయన పాడిన భక్తి గీతాలు దేవాలయాలలో ప్రతి ఉదయం భక్తి తరంగాలను పంచుతుంటాయి. భక్తి ప్రపత్తులను నింపుతుంటాయి. భక్తులను మైమరపిస్తుంటాయి. ఇంతటి అమృత తుల్యమైన గళం, సంగీత స్వరం తెలుగువారి సొంతమవడం, తెలుగుజాతి చేసుకున్న ఎన్నో జన్మల సుకృతం.అందుకనే 'అతడు ప్రసన్న మధుర భావార్ధమూర్తి, సరస సంగీత సామ్రాజ్య చక్రవర్తి, లలిత, గాంధర్వ దేవతలు కొలువుదీరు, కలికి ముత్యాల శాల మా ఘంటసాల'అని అన్నారు కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి. అతడు కోట్ల తెలుగుల ఎద అంచున ఊయల, తీయని గంధర్వ హేల గాయకమణి ఘంటసాల అని అన్నారు జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.సి.నారాయణరెడ్డి. ఘంటసాల వారి కమనీయకంఠాన పలకనట్టి రాగమేది? ఘంటసాల గాన ధారలలోన తడియనట్టి తెలుగు ఎడద ఏది? అని కొనియాడేరు దాశరథి. స్వరంలో, గళంలో జీవన పథం లో జీవితాన్ని అర్థం చేసుకున్న విధంలో విధానంలో, వృత్తియెడల నిబద్ధతలో, మానవ సంబంధాలు నెరపడం లోఘంటసాలకుఘంటసాలే సాటి. అందరినీ ఎంతో ఆప్యాయంగా ఆదరించే పెద్ద మనసు ఘంటసాలది. సినీ సంగీత సువర్ణ పథం. అద్భుతవరం ఘంటసాల.ఘంటసాల చలన చిత్ర సంగీత చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం. రెండు విషయాలను ఇక్కడ ప్రత్యేకంగా చెప్పక తప్పదు. పద కవితా పితామహుడు అన్నమయ్య తర్వాత తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మూలవిరాట్టుకి సమీపంలో గాన ప్రదర్శన ఇచ్చిన అదృష్టం ఒక్క ఘంటసాల గారికే దక్కింది. ఇక భగవాన్ సత్యసాయి బాబా ఓ సందర్భంలో ఘంటసాల గారితోనే 'నువ్వెవరివో నీకు తెలీదు బంగారూ. నీకూ నాకూ ఉన్న బంధం, సంబంధం నాకు మాత్రమే తెలుసు. నీకు తెలీదు బంగారూ! అని అన్నారు.పై రెండు సంఘటనలు దివి నుంచి భువికేతెంచిన గంధర్వుడు ఘంటసాల అని చెప్పేటందుకు



నేడు ఘంటసాల జయంతి


నిదర్శనాలేమో అని చెప్పవచ్చు. ఘంటసాల 1922 డిసెంబర్ 4న సూర్యనారాయణ రావు (సూరయ్య) శ్రీమతి రత్తమ్మ పుణ్య దంపతులకు కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా చౌటపల్లిలో జన్మించేరు. విజయనగరం మహారాజా సంగీత నృత్యకళాశాలలో పట్రాయని సీతారామశాస్త్రిగారి దగ్గర శిష్యరికం చేసి, సంగీతంలో మెళకువలు నేర్చుకున్నారు. మధూకరం చేస్తూనే సంగీత శిక్షణ కొనసాగించేరు.'ఏ తల్లి అమృతహస్తం మొదటి సారి నా జోలెలో పిడికెడు మెతుకులు వేసిందో ఆ మహాతల్లికి జీవితాంతం నేను రుణపడి ఉంటాను' అన్ని అన్నారు ఘంటసాల. సీనియర్ సముద్రాల సలహాతో, చిత్రరంగంలో అవకాశాల కోసం ప్రయత్నాలు చేసేరు. గాలిపెంచల నరసింహారావు, సి.ఆర్ సుబ్బురామన్ గార్లతో కలిసి పనిచేసేరు. పేకేటి శివరామ్ హెచ్.ఎమ్.వి స్టూడియో ద్వారా ఘంటసాల పాడిన ప్రైవేట్ గీతాలు రికార్డు చేసేరు.సుమారు 240 తెలుగు సినిమాలకు నేపథ్య గాయకుడిగా ఎన్నో పాటలు పాడేరు. చాలా చిత్రాలకు సంగీత దర్శకత్వం అందించేరు. 30 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఉత్తమ నేపథ్య గాయకుని అవార్డు అందుకున్నారు. ఈ ఘనత మరి ఏ గాయకునికీ దక్కలేదు. సంగీతంలోని మూడు అష్టపదాలను ఏక రూపంలో ఉంచగలిగే పూర్తిస్థాయి శ్రావ్యమైన శక్తివంతమైన స్వర శ్రేణి కలిగి ఉన్న, నేపథ్య గాయకులలో ఘంటసాల అగ్రగణ్యుడు అని ప్రముఖ సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావు,ప్రముఖ గాయని పి. సుశీల ఘంటసాలను కొనియాడటం ఘంటసాల ప్రతిభాపాటవాలకు నిదర్శనం. హిందుస్తానీ, కర్ణాటక సంగీతాల శైలిలో అతి క్లిష్టమైన సవాల్ ఆయన శివ శంకరీ! శివానందలహరి" అనే పాటనూ, అలాగే 'రసిక రాజ తగువారము..' అనే పాటనూ, 'మాణిక్య వీణా' శ్యామలా దండకాలను ఒక్క టేకులో ఘంటసాల పాడేరని పెండ్యాల చెప్పేరు. శాస్త్రీయ సంగీతంలో ఎనలేని మంచి పట్టు ఉన్నప్పటికీ సినిమాకు శాస్త్రీయ సంగీతాన్ని ఎంతవరకు ఏరకంగా ఎక్కడ ఎలా వాడుకోవాలో తెలిసిన విజ్ఞత ఘంటసాలది. భారత మాతకు జేజేలు పాటలో ఒలికించిన దేశభక్తి, గాంధీ పుట్టిన దేశమా ఇది?లో పలికించిన ఆవేశం, 'రానిక నీ కోసం చెలి' అంటూ ఒలికించిన మార్దవం,'సందేహింపకుమమ్మ రఘురాముని ప్రేమను సీతమ్మా', 'నారాయణ నీ లీల నవరస భరితం'లో పలికించిన తత్వం, 'మానవుడే మహనీయుడు' 'ఘనాఘన సుందరా!లో స్రవించిన భక్తి, 'రారాక్రిష్టయ్య రారాక్రిష్టయ్య, 'హే క్రిష్ణా ముకుందా మురారి' తల నిండ పూదండ దాల్చిన రాణి' పుష్పవిలాపం' కుంతీ కుమారి', ఇలా ఎన్ని ఎన్నని చెప్పగలం?ఘంటసాల పాడిన ప్రతిపాటా, పద్యమూ ఓఆణిముత్యమే. ఓ అనర్ఘరత్నమే.ఓ ప్రత్యేక పద్ధతిలో పద్యాలను పాడి, వెండితెర మీద పద్యాన్ని వెలిగిపోయేలా చేసేరు ఘంటసాల.1970లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు.2003లో భారత ప్రభుత్వం ఘంటసాల స్మారకార్థం ఓ పోస్టల్‌స్టాంపు విడుదల చేసింది.ఈ గౌరవం దక్కించుకున్న దక్షిణాది సినీనేపథ్య గాయకుడు ఘంటసాల ఒక్కరే. తెలుగు,కన్నడ, తమిళ, మలయాళ, హిందీ, తులు భాషల్లో పాటలు పాడేరు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులుగా పనిచేసేరు. క్విట్ ఇండియా ఉద్యమంలో 18నెలల పాటు జైలు జీవితం అనుభవించేరు. బతికినంత కాలం పాడాలని, పాడగలిగినంతకాలం బతకాలని' కోరుకున్న అసమాన గాన సంగీత మూర్తి, గాన శేముషి ఘంటసాల. నిలువెత్తు సంస్కార దీప్తి ఘంటసాల. మంచి తనవు శేషకీర్తి ఘంటసాల. 1974 ఫిబ్రవరి 11న యాభైఏళ్లే చిన్న వయస్సులో మనందరినీ శాశ్వతంగా వదిలి, చెన్నైలో సంగీత కళామతల్లి ఒడిలో ఘంటసాల కలిసిపోయేరు. ఘంట సాల భౌతికంగా మన మధ్యన లేకపోయినా, ఘంటసాల గాత్రం మన హృదయాలను తడుముతూనే ఉంటుంది. అమృత ధారగా, ఆనందాల చారగా, పూబాలల గంధంలా, ప్రత్యూష సుగంధం లా, దివ్యానుభూతుల శోభలా, ఘంటసాల గానం మనకు వినిపిస్తూనే ఉంటుంది. ఆ పాటలలో ఘంటసాల కనిపిస్తూనే ఉంటారు. ●

04-12Pg5:Layout 1 12/4/22 12:19 AM Page 1



# యుద్ధానికి, హింసకు భారత్ సర్వదా వ్యతిరేకం..

## కయ్యానికి కాలు దువ్వితే అందుకు సిద్ధమే:రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**బెంగళూరు, డిసెంబరు 3:** యుద్ధానికి, హింసకు భారత్ ఎప్పుడూ అనుకూలం కాదు, కోరుకోదు.. అయితే ఎవ్వరైనా అన్యాయం, అణచివేత జరుగుతుంటే చూస్తూ తటస్థంగా ఉండబోదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. భారతదేశం తరతరాలు ఇబ్బందులను గురిచేయదు.. అలాగే తమ దేశానికి ఇబ్బందులు కలిగిస్తే, భంగం కలిగిస్తే ఎంతమాత్రం సహించబోదని ఆయన శనివారం అన్నారు. తమ దేశ స్వభావం ఏమిటంటే.. అన్యాయం, అణచివేతపై తటస్థంగా ఉండదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. బెంగళూరులో వసంతపురలోని అద్భుతమైన రాజాధిరాజ గోవింద దేవాలయం వద్ద ఇస్కాన్ వారు నిర్మాహించిన గీతా దాన యజ్ఞ కార్యక్రమంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. కౌరవులు, పాండవుల మధ్య మహాభారత యుద్ధానికి దారితీసిన పరిస్థితులను ఆయన వివరించారు. కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి చేసిన హిత బోధనే ప్రసిద్ధమైన శ్రీమద్ భగవద్గీతను మనం తెలుసుకోవాలని ఆయన అన్నారు. అలాగే కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సభికులనుద్దేశించి మాట్లాడుతూ భగవద్గీతలోని అంశం దానికి శాశ్వతత్వాన్ని, సార్వత్రికతను తెచ్చిపెడుతున్నాయి. గీతను చదవడం, అధ్యయనం చేయడం వల్ల దాని సారాన్ని జీవితానికి అన్వయించుకున్న వ్యక్తి నిర్భయంగా, భయరహితంగా జీవించగలుతాడని కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# రెండో విడత గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## 93 నియోజకవర్గాల్లో 833 మంది అభ్యర్థులు

### చివరినిమిషం వరకూ ప్రచారం మోతమోగించిన పార్టీలు

### ప్రధాని మోదీ సుదీర్ఘ ఎన్నికల ర్యాలీ

**అహ్మదాబాద్,డిసెంబరు3:** మొదటిదశ పోలింగ్‌పూర్తిచేసుకున్న గుజరాత్ అసెంబ్లీకి జరిగే రెండోదశ ఎన్నికల్లో 93 నియోజకవర్గాలకు గాను పోలింగ్ ఏర్పాట్లకు సిబ్బంది సిద్ధం అయితే అత్యంత పతాకస్థాయిలోజరిగిన ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. రెండోదశలో 93 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు, రాజకీయ పార్టీలుకూడా చివరి నిమిషం వరకూ ప్రచారంలో మునిగిపోయారు. కచ్, సైరాష్ట్ర, దక్షిణగుజరాత్‌లో 89 సీట్లకు ఒకటవ తేదీ జరిగింది. రెండో దశలోఎన్నికలు మిగిలిన సీట్లకు సోమవారం జరగనున్నాయి. మొత్తం 833 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సుమారు 60ఇకిపైగా రాజకీయ పార్టీల అభ్యర్థులు ఈ పోటీలో పాల్గొంటున్నారు. బిజెపి, విపక్ష కాంగ్రెస్,



అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీతోపాటు స్వతంత్రులు కూడా బరిలో ఎక్కువమంది నిలిచారు. మొత్తం 14 జిల్లాలపరిధిలో ఉత్తర, మధ్యగుజరాత్‌లో ఈ ఎన్నికలు జరుగుతాయి. వాటిలో అహ్మదాబాద్, బరోడా, గాంధీనగర్ ప్రాంతాలు కూడా ఉన్నాయి. వీటిలోకొన్ని కీలక నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ పోటీచేస్తున్న ఘట్లోడియా స్థానం, పటీదార్ నాయకుడు హార్దిక్‌పటేల్‌పోటీ చేస్తున్న విరంగం స్థానం, అల్పేష్‌ఠాకూర్‌పోటీలో ఉన్న గాంధీనగర్ సౌత్ స్థానాలున్నాయి. వీరంతా కూడా బిజెపి టికెట్లపైనే పోటీ చేస్తున్నారు. ఒకటి,రెండు తేదీల్లో 50 కిలోమీటర్లమేర 16 నియోజకవర్గాలను చుట్టి వచ్చేవిధంగా ప్రధాని మోదీ తుపాను తరహా ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. అహ్మదాబాద్‌లో కూడా రోడ్‌షో నిర్వహించారు. శనివారం కూడా అనేక ప్రాంతాల్లో స్టార్‌క్యాంపెయినర్లు వెంటరాగా ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. బిజెపి తరంగా యుపిముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ధోల్కా, మహుదా, ఖంబాట్ పట్టణాల్లో ర్యాలీలు నిర్వహించారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరాని మోదాసా, సిద్ధపూర్ పట్టణాల్లో ర్యాలీలు కొనసాగించారు.



# జి 20 అధ్యక్షుడైన నా స్నేహితుడు మోడీకి మద్దతు ఇస్తా : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్:** అమెరికాకు భారత్ బలమైన భాగస్వామి అని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన కూటముల్లో ఒకటైన జి20 అధ్యక్ష పదవిని భారత్ అధికారికంగా స్వీకరించిన నేపథ్యంలో బైడెన్ ట్విటర్‌వేదికగా స్పందించారు. జి20 అధ్యక్షుడి హోదాలో ఉన్న తన స్నేహితుడు మోడీకి మద్దతు ఇవ్వడానికి ఎదురు చూస్తున్నానని ఆయన పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్' అనే ఇతివృత్తం ప్రేరణతో ఏకత్వాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రధాని మోడీ చెప్పిన సంగతి తెలిసిందే.ఐక్యతతో ఉగ్రవాదం,పర్యావరణ సమస్యలు, మహమ్మారులులాంటి సవాళ్లను ఎదుర్కోవచ్చునని మోడీ అన్నారు. భారత్ జి20 అజెండా ప్రతిష్ఠాత్మకంగా, సమ్మిళితంగా, కార్యాచరణ ఆధారితంగా,నిర్ణయాత్మకంగా ఉంటుందని మోడీ తెలిపారు. భారత్, అమెరికాలు వాతావరణం, శక్తి, ఆహార సంక్షోభాలవంటి వాటిని భాగస్వామ్యంతో ఎదుర్కొంటాయని, స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని బైడెన్ స్పష్టం చేశారు. 2023, సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలో జి 20 సదస్సు నిర్వహించనున్నారు.గతనెలలో ఇండోనేషియాలోని బాలిలో జి 20 సదస్సు జరిగిన విషయం తెలిసిందే. ఆ దేశం నుంచి అధ్యక్ష బాధ్యతలను భారత్ గురువారం లాంఛనంగా తీసుకున్నది.

# చత్తీస్‌గఢ్‌లో 76 శాతానికి రిజర్వేషన్లు రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం

**న్యూఢిల్లీ,డిసెంబరు3:** జనాభా దామాషా ప్రకారం ఆయా సామాజికవర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతూ రూపొందించిన రెండు బిల్లులకు ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుల ప్రకారం ఆ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగలకు 32 శాతం, ఇతర వెనకబడినవర్గాలకు 27శాతం, షెడ్యూల్డ్ కులాలకు 13 శాతం, ఆర్థికంగా వెనకబడినవర్గాలకు 4 శాతం రిజర్వేషన్లు లభిస్తాయి. ఛత్తీస్‌గఢ్ పబ్లిక్ సర్వీస్ అమెండ్‌మెంట్ బిల్లు, ఛత్తీస్‌గఢ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అమెండ్‌మెంట్ బిల్లు పేరుతో రెండు బిల్లులను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేశ్‌బాఘెల్ శాసనసభలో ప్రవేశపెట్టారు. దాదాపు 5గంటల చర్చ అనంతరం రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులపై చర్చ సందర్భంగా బాఘెల్ సమాధానమిస్తూ ప్రతిపక్షమైన బిజెపిపై విమర్శలు ఎక్కుపెట్టారు. రాష్ట్రంలోని ఓబిసిలు, ఆర్థికంగా వెనకబడినవర్గాల వారు ఎంత సంఖ్యలో ఉన్నారో నిర్దిష్టంగా తెలుసుకునేందుకు క్వాంటిఫయబుల్ డేటా కమిషన్‌ను గతబిజెపిప్రభుత్వాలు ఏర్పాటుచేయలేదని ఆయన గుర్తుచేశారు. తమ(కాంగ్రెస్) ప్రభుత్వం 2019లో ఈకమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కొవిడ్19 వల్ల కమిషన్ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ సవరణలను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తిచేయాలని అన్ని పార్టీల ఎమ్మెల్యేలను కోరారు. శాసనసభాపతి నేతృత్వంలో ఢిల్లీవెళ్లి మోడీని కలవాలని తెలిపారు. ఈ కమిషన్ నివేదిక ఇటీవలే ప్రభుత్వానికి అందింది. దానిప్రకారం ఛత్తీస్‌గఢ్‌లో ఓబిసిల జనాభా42.41శాతం,ఆర్థికంగావెనకబడినవర్గాలజనాభా3.48శాతం ఉంది.

# కోల్‌కతాలో హుక్కాబార్లపై నిషేధం విధించిన ప్రభుత్వం

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కోల్‌కతాలోని హుక్కా బార్లపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది. ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీం తెలిపారు. హుక్కా బార్ల వల్ల జరుగుతున్న నష్టంపై ప్రజల నుంచి తమకు ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. హుక్కాబార్లను నిర్వహిస్తున్నట్లు తెలిస్తే..ఆయా రెస్టారెంట్ల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. హుక్కాకు యువతను బానిసలుగా మార్చేందుకు అందులో కొన్ని మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయని గుర్తు చేశారు. హుక్కాబార్లను మూసివేయాలని ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.



పోలీసుల సహకారంతో అధికారులు హుక్కాబార్లపై నిషేధాన్ని అమలు చేస్తారని ఆయన తెలిపారు. ఇప్పటికే హుక్కా బార్లను నిర్వహిస్తున్న రెస్టారెంట్ల లైసెన్సులను రద్దు చేస్తామని ఆయన తెలిపారు.

# దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా ఫామ్‌హౌస్‌లో దొంగతనం



## అధ్యక్షపదవికి ముప్పు తెచ్చిన అక్రమసంపాదన సొమ్ము గుట్టులీక్

**కేపిటల్, డిసెంబరు3:** డబ్బుపోయే శనిపట్టే అన్నట్లుంది దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా పరిస్థితి. అక్రమంగా ఫామ్‌హౌస్‌లో దాచుకొన్న డబ్బు పోయింది. తేలుకుట్టిన దొంగలా ఉందామని ఆయన యత్నించినా ఆ విషయం బయటకు వచ్చి పదవి కూడా ఊడే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా రాజకీయాలను ఫలాఫలా ఫామ్‌గేట్ కుంభకోణం కుదిపేస్తోంది. అవినీతిని నిర్మూలిస్తానంటూ ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన రామఫోసా అక్రమ సొమ్ము కూడబెట్టారనే అపవాదును మోస్తున్నారు. పోయిన డబ్బేదో పోయింది. దొంగల నోరు మూయించడానికి ఎదురు చెల్లింపులు చేశారంటే ఆయన పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అధ్యక్షుడు సిరిల్ రామఫోసాపై ఆరోపణలు చేసింది ఎవరో సాధారణ వ్యక్తి కాదు. సౌతాఫ్రికన్ స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మాజీ అధిపతి ఆర్థర్ ఫ్రాసెర్. 2020 ఫిబ్రవరి 9న దక్షిణాఫ్రికాలోని లింపూపూప్రావిన్స్‌లోని రామఫోసాకు ఫలాఫలా వైల్డ్‌లైఫ్ ఫామ్ ఉంది. అక్కడి ఫర్నీచర్‌లో లక్షల డాలర్లను దాచిపెట్టారు. అక్కడి హౌస్‌కీపర్ ఈ విషయాన్ని గుర్తించి తన సోదరుడికి చెప్పింది. అతడికి తెలిసిన ఓ క్రిమినల్ గ్యాంగ్ రంగంలోకి దిగింది. ఆరుగురు సభ్యుల ఈ గ్యాంగ్‌లో నలుగురు నమిబియా వాసులు ఉన్నారు. వీరు ఫామ్‌హౌస్‌లోకి రావడానికి హౌస్‌కీపర్ సహకరించింది. ఆ గ్యాంగ్ అక్కడి సొమ్మును దోచుకొంది. ఆ సమయంలో అధ్యక్షుడు రామఫోసా విదేశీ పర్యటనలో ఉన్నారు. దొంగతనం విషయం తెలియగానే ప్రెసిడెన్షియల్ ప్రొటెక్షన్ పోలీస్ యూనిట్‌ను నిందితులను పట్టుకోవాలని పురమాయించారు. అంతేగానీ సంబంధింత శాఖ వద్ద ఎటువంటి కేసు పెట్టలేదు. ప్రెసిడెన్షియల్ ప్రొటెక్షన్ పోలీస్ యూనిట్ అధిపతి మేజర్ జనరల్ వాలీ రుడ్ మాత్రం రిటైర్డ్ పోలీసులు, క్రై ఇంటెలిజెన్స్ యూనిట్‌లోని పోలీసులతో కలిపి బృందాన్ని ఏర్పాటు చేశాడు. వారు హౌస్‌కీపర్, అతడికి సహకరించిన వారిని పట్టుకుని కొంత సొమ్ము రికవరీ నిందితులు ఈ విషయాలు ఎక్కడా చెప్పకుండా ఉండటానికి ఎదురు డబ్బు చెల్లించారు. 2022 జూన్1 దేశాధ్యక్షుడు రామఫోసాపై కిడ్నాప్, లంచాలు, మనీలాండరింగ్, సుమారు 4 మిలియన్ డాలర్లకు సంబంధించి నేరాలను దాచడం వంటి ఆరోపణలు చేస్తూ జొహన్నెస్‌బర్గ్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. సౌతాఫ్రికన్ స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మాజీ అధిపతి ఆర్థర్ ఫ్రాసెర్ ఆ ఫిర్యాదుదారు. ఇందుకు సంబంధించిన కీలక ఆధారాలు కూడా సమర్పించాడు. ఆ దేశంలోని ప్రివెన్షన్ అండ్ కాంబాట్ కరెప్ట్ యాక్టివిటీస్ చట్టం కింద ఈ ఆరోపణలు నమోదయ్యాయి. ఈ చట్టం కింద వచ్చే నేరాలపై ఫిర్యాదు చేయకపోవడం కూడా నేరమే అవుతుంది. దొంగతనంలో పోయిన సొమ్ము అక్రమ సంపాదనగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఫామ్‌గేట్ కుంభకోణంగా ఇది పాపులర్ అయింది. దీంతో అధ్యక్షుడు ప్రతినిధి జూన్ 2వ తేదీన ఫలాఫలా ఫామ్‌లో దొంగతనం జరిగిందని అంగీకరించాడు. ప్రెసిడెన్షియల్ ప్రొటెక్షన్ యూనిట్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా ధృవీకరించారు. ఈ నేపథ్యంలో రామఫోసాపై దర్యాప్తు మొదలైంది. మరోవైపు రామఫోసా ఆ డబ్బు ఎలా వచ్చిందో చాలాకాలం నోరు మెదపలేదు. దర్యాప్తు సంస్థ విచారణలో మాత్రం పశువుల విక్రయాలతో సంపాదించిన సొమ్ము అని పేర్కొన్నాడు. ఆ దేశ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ శాండిల్ నగ్‌కోబో ఆధ్వర్యంలోని దర్యాప్తు ప్యానెల్ తన నివేదికను నేషనల్ అసెంబ్లీ స్పీకర్‌కు అందజేసింది. అందులో రామఫోసాను తప్పుబట్టింది. ఆయనను అభిశంసించడానికి మార్గం సుగమం చేసింది. దక్షిణాఫ్రికాలో ఎటువంటి అనుమతి లేకుండా భారీ మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని వ్యక్తుల వద్ద నిలువ చేయడం నేరం. దీంతో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాయి. కాకపోతే ఆయన్ను పదవి నుంచి తొలగించే బలం ప్రతిపక్షాలకు లేదు. ఆర్థర్ ఫ్రాసెర్ దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమాకు నమ్మినబంటుగా పేరుంది. జాకబ్ జుమాపై అవినీతి ఆరోపణలు రావడంతో రామఫోసాకు దేశాధ్యక్ష పగ్గాలు అందాయి. ఆ తర్వాత అవినీతిని నిర్మూలిస్తానంటూ రామఫోసా ఎన్నికలకు వెళ్లి విజయం సాధించాడు. రాజకీయ వైరం కారణంగా ఆర్థర్ ఫ్రాసెర్ ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. 2024లో జరిగే ఎన్నికల్లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకోవడానికి దాదాపు నెలరోజుల ముందు ఈ కుంభకోణం సౌతాఫ్రికాను కుదిపేస్తోంది.

# అఫ్ఘానిస్థాన్‌లో పాక్ రాయబారిపై హత్యాయత్నం

**కాబూల్:** అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని పాక్ రాయబార కార్యాలయంపై శుక్రవారం దాడి జరిగింది. ఎంబసీ ఆవరణలో వాకింగ్ చేస్తున్న పాక్ రాయబారి ఉబైదుర్ రెహ్మాన్ నిజామనీని హత్యగావించే లక్ష్యంతో ఓ గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరిపాడు. అయితే, సెక్యూరిటీ గార్డు అప్రమత్తం కావడంతో ఆయన ఈ ఘటన నుంచి సురక్షితంగా తప్పించుకున్నారు. కాగా, రాయబారిని కాపాడే యత్నంలో సెక్యూరిటీ గార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనతో రాయబారితోపాటు తమ దేశ అధికారులను పాక్ ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కి పిలిచింది. తమ రాయబారిపై జరిగిన హత్యాయత్నాన్ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ట్వీట్ చేశారు. రాయబారి ప్రాణాలు కాపాడిన గార్డుకు సెల్యూట్ చెబుతూ..త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నిజామనీ నవంబర్ 4న కాబూల్‌లో రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. పాక్ మంత్రి హీనా రబ్బానీ కాబూల్‌లో పర్యటించిన కొద్ది రోజులకే ఈ దాడి జరగడం గమనార్హం. అఫ్ఘాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వాన్ని పాకిస్థాన్ ఇంకా అధికారికంగా గుర్తించలేదు. అయినా, తమ దౌత్య కార్యాలయాన్ని కొనసాగిస్తోంది.



టిఎంసి మద్దతుదారుడి ఇంట్లో బాంబు పేలుడు

# ముగ్గురు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**కోల్‌కత్తా, డిసెంబరు 3:** రాష్ట్రంలోని పూర్బా మెదినిపూర్‌జిల్లాలోని భూపతినగర్‌ప్రాంతంలో టిఎంసి మద్దతుదారు ఇంట్లో పేలిన బాంబు వల్ల ముగ్గురు చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే పార్టీనేత అభిషేక్ బెనర్జీ ఒక ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు. తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడు రాజ్‌కుమార్ మన్నా ఇంట్లో ఈ పేలుడు సంభవించింది. ఈ ఇంట్లో ఉన్న ఎక్కువ భాగాలు దెబ్బతిన్నాయి. పైకప్పు కూడా అగ్నిఇకి ఆహుతి అయింది. ముందు రోజు రాత్రిపొద్దుపోయాక ఈ పేలుడు సంభవించింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం ఇంట్లోనుంచి ఒక భారీ పేలుడుశబ్దం వినిపించిందని తెలిపారు. ఈ పేలుడులో చనిపోయిన వ్యక్తి తండ్రి బిశ్వజిత్ గాయెన్ మాట్లాడుతూ రాజ్‌కుమార్ మన్నా ఇంటికి తనకుమారుడు వెళ్లాడని చెప్పాడు. పేలుడుకు గల కారణాలను అన్వేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు రాష్ట్రంలో తరచూ ఒకరినొకరు టార్గెట్‌చేసుకుంటూ ఇలాంటి ఘాతుకాలకు తెగబడుతున్నాయి. ఈసంఘటనపైనా ఇపుడు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలకు దిగాయి. ప్రతిపక్షనేత సువేందు అధికారి మాట్లాడుతూ ఈసంఘటనపై ఎన్ఐఎ లేదా ఇతర కేంద్ర దర్యాప్తుసంస్థలతో విచారణజరిపించాలని డిమాండ్‌చేసారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంతఘోష్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు దిలీప్‌ఘోష్ మాట్లాడుతూ టిఎంసి హయాంలో నాటుబాంబుల తయారీపరిశ్రమగా మారిందని, రాష్ట్రాన్ని బాంబుల తయారీ హబ్‌గా మార్చివేసారని ఆరోపించారు. టిఎంసి అధికారప్రతినిది కునాల్‌ఘోష్ మాట్లాడుతూ బిజెపియే ఈ సంఘటనకు కారణమని గడచిన కొన్ని రోజులుగా బిజెపి మద్దతుదారులు టిఎంసి మద్దతుదారులే లక్ష్యంగా దాడులుచేస్తున్నారన్నారు. ఎన్ఐఎ దర్యాప్తుకోసం ఈ పేలుడు కుట్రచేసారని పంచాయితీ ఎన్నికలకు ముందు టిఎంసి కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నారన్నారు. రెండు భారీ ఎత్తున నిర్వహించతలపెట్టిన ఎన్నికల ర్యాలీలసందర్భంగా ఈ పేలుడు సంభవించింది. టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పూర్బామెద్నిపూర్ జిల్లాలోని కోంతాయ్‌ప్రాంతంలో ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు. బిజెపి నేత సువేందు అధికారి ఇంటికి సమీపంలోనే ఈ ర్యాలీని నిర్వహించారు. అదేసమయంలో బిజెపికూడా డైమండ్ హార్బర్‌ప్రాంతంలో ర్యాలీని నిర్వహించింది. ఈ నియోజకవర్గంనుంచే అభిషేక్ బెనర్జీ ఎన్నికయ్యారు. ఈసభలో సువేందు అధికారి కీలకప్రసంగంచేసారు. కోల్‌కత్తా హైకోర్టుజోక్యంతోనే ఈర్యాలీని నిర్వహించారు. గడచిన కొన్ని వారాలుగా బాంబుపేలుడు సంఘటనలు ఎక్కువ చోటుచేసుకుంటున్నాయి. కొందరు చిన్నపిల్లలుకూడా తీవ్రగాయాలపాలయ్యారు. మరికొందరు చనిపోయారు. విపక్షపార్టీలుమాత్రం పంచాయతీ ఎన్నికలకోసమే రాష్ట్రంలో బాంబులు తయారుచేసి సిద్ధంచేసుకుంటున్నారని ఆరోపిస్తున్నాయి.

# కెనడా టిక్‌టాక్ స్టార్ మేఘా ఆకస్మిక మృతి



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కెనడాకు చెందిన టిక్‌టాక్ స్టార్ మేఘా ఠాకూర్ 21 ఏళ్లకే ఆకస్మిక మరణం పాలయింది. టిక్‌టాక్‌లో 9.30 లక్షలమంది ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు. ఆమె డాన్సులకు సంబంధించిన విడియోలను తరచూ ఆమె షేర్ చేస్తుంటుంది. ఇన్‌స్టాపోస్టులో ఆమె ప్రొఫైల్ ద్వారానే ఆమె తల్లితండ్రులు ఆమె మరణం సమాచారం వెల్లడించారు. గతనెల 24వ తేదీ ఆమె చనిపోయినట్లు తేలింది. ఉద్వేగభరితమైన తల్లితండ్రులు తమ పోస్టులో మేఘా ఒక ఆత్మవిశ్వాసంతోకూడిన స్వతంత్ర యువతి అని పేర్కొన్నారు. ఆమెను సత్వరమే ఆదేవుడు తీసుకుపోయాడని ఆవేదన చెందారు. మేఘా ఆత్మకు శాంతిచేకూరాలని అందరూ ఆకాంక్షించాలని వారు విజ్ఞప్తిచేసారు. మీ ఆలోచనలు, ప్రార్థనలు ఆమె పరలోకప్రయాణంలో ఎంతో శాంతిని చేకూరుస్తాయని వారన్నారు. మేఘా ఠాకూర్‌మరణం వార్తను ఆమె తల్లితండ్రులే వెల్లడించడంలో అనేక మంది ఇన్‌స్టా, ట్విట్టర్లలో తమతమ సంతాపాలను వెల్లడించారు. మేఘా ఠాకూర్ తల్లితండ్రులు మేఘా ఏడాది వయసున్నపుడే కెనడాకు వెళ్లిపోయారు. మేఫీల్డ్ సెకండరీ స్కూలులో 2019లో ఉత్తీర్ణురాలయిన తర్వాత ఆమె వెస్టర్న్ యూనివర్సిటీలో చేరింది. కళాశాలలో చేరిన వెంటనే ఆమె టిక్‌టాక్‌లో పాపులర్‌స్టార్‌గా మారిపోయింది. కైల్‌జెన్నర్, బెల్లా హదీద్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు కూడా ఆమె డాన్సులనుచూసి అభినందనలు తెలిపేవారు. మేఘా ఠాకూర్ ఇన్‌స్టాలో అత్యంత ప్రాచుర్యం కలిగిన స్టార్‌గా కూడా ఎదిగారు. లక్షకుపైగా ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు.

# పార్లమెంటులో చట్టం ఆమోదం ప్రజల అభిమతానికి నిదర్శనం

## ఎన్‌జెఎసిని సుప్రీం రద్దుచేయడాన్ని ప్రశ్నించిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పార్లమెంటులో ఒక చట్టంచేస్తే అది ప్రజల అభిమతంగా భావించాలని, రాజ్యాంగంలో మనం అంటే ప్రజలని ప్రజలదే అధికారం అని వారి ఆలోచనలే మనకు శాసనాలని ఆయన పేర్కొన్నారు. కేంద్రం పార్లమెంటులో ఆమోదించిన నేషనల్ జుడిషియల్ అపాయింట్‌మెంట్స్ కమిటీ చట్టాన్ని సుప్రీంకోర్టు గలేదని ఆయన అన్నారు. ఎన్‌జెయెసి చట్టంతో కొల్లిజియం వ్యవస్థ రద్దవుతుంది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలు ఇక నేరుగా ఎన్‌జెఎసి చట్టంపరిధిలోనే జరుగుతాయి. అయితే ఈ చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దుచేసింది. రాజ్యాంగ వ్యతిరేకమని అభిప్రాయపడింది. ఇదే తరహా అభిప్రాయాలను ఉపరాష్ట్రపతి ధంకర్



చెల్లదని చెప్పడంపైనే ఉపరాష్ట్రపతి ధంకర్ ఈ పరుష వ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది. ఎల్ఎం సింగ్వి స్మారక ప్రసంగంచేసిన ధంకర్ మనం అంటే ప్రజలని, పార్లమెంటు అంటేనే ప్రజల నమ్మకం విశ్వాసానికి ప్రతీక అని రాజ్యాంగంలోనే ఉందన్నారు. అలాంటిపార్లమెంటులో ఆమోదించిన చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దుచేసిన అంశం నేడు ప్రపంచానికి తెలియాల్సి ఉందన్నారు. మొత్తం లోక్‌సభ ఏకగ్రీవంగా ఈచట్టానికి ఓటువేసిందని, రాజ్యసభలో కూడా ఏకగ్రీవం అయిందని, ఒకరు మాత్రమే హాజరుకాలేదని ఆయన గుర్తుచేసారు. ప్రజల అభిమతాన్ని రాజ్యాంగపరమైన చట్టం రూపంలోకి తీసుకువచ్చే ప్రయత్నం ఒక సహేతుకమైన వేదికపై చర్చించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటన ప్రపంచంలో మరెక్కడా జరగతనెల 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవం రోజున కూడా వెల్లడించారు. పార్లమెంటులో ఆమోదం పొందిన బిల్లును సుప్రీంకోర్టులో రద్దుచేసిన తర్వాత పార్లమెంటులో మళ్లీ ఎలాంటి గుసగుసలు కూడా రాకపోవడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.

ఈపరిస్థితి తీవ్రంగా ఆలోచించాల్సిన తరుణమని ఉపరాష్ట్రపతి అన్నారు. ఒక న్యాయవిద్యార్థిగా పార్లమెంటు సార్వ భౌమత్వం ఎప్పటికీ రాజీపడకూడదని గత పార్లమెంటుచేసిన చట్టాలను కూడా ప్రస్తుత పార్ల మెంటు ఆమోదించే వైఖరి ఉండాలని అన్నారు. కార్యనిర్వాహక, శాసనవ్యవహారాలు, న్యాయ వ్యవస్థలే ప్రజాస్వామ్య పరిపుష్టికి కీలకంగా ఉంటాయని ఆయన గుర్తుచేసారు.

# వరల్డ్‌నంబర్ సిక్స్ షట్లర్ లక్ష్యసేన్ కుటుంబం, కోచ్‌పై పోలీసులకు ఫిర్యాదు

## తప్పుడు వయసు ధృవీకరణపత్రాలతో లబ్ధిపొందారని ఆరోపణలు

## బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** భారత్ నంబర్‌వన్ షట్లర్ లక్ష్యసేన్ ఆయన కుటుంబంతోపాటు జాతీయ కోచ్ విమల్ కుమార్‌లపై మోసం చేసారన్న అభియోగాలు నమోదయ్యాయి. బెంగళూరులో ఈమేరకు వీరందరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. లక్ష్యసేన్; ఆతడి సోదరుడు చిరాగ్‌సేన్‌లు వారి వయసును తక్కువచేసి చూపించేవిధంగా ఫోర్జరీ పత్రాలు అందచేసారని, 2010నుంచి కూడా వీరు తప్పుడు వయసు ధృవపత్రాలతోనే టోర్నమెంట్లలో పాల్గొంటున్నట్లు ఎంగోవియప్ప నాగరాజ అనే వ్యక్తి ఫిర్యాదులుచేసాడు. 21 ఏళ్ల కామన్‌వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ కుటుంబంతోపాటు జాతీయ కోచ్‌పైనా ఆయన ఫిర్యాదులుచేసాడు. లక్ష్యసేన్‌తండ్రి ధిరేంద్ర, క్రీడాప్రాధికారసంస్థ కోచ్, తల్లి నిర్మలా, కుమార్ తదితరులు ఆతడికి పదేళ్లుగా కోచింగ్ ఇస్తున్నారు. వీరందరిపైనా ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ఐపిసి 420, ఫోర్జరీ 468, బోగస్ పత్రాన్ని అసలు పత్రంగాచూపించడం 471, అనేకమందిని ప్రలోభాలకు గురిచేసారన్న అభియోగం సెక్షన్ 34 కింద వీరిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. సేన్‌సోదరులు ఉత్తరాఖండ్ నుంచి వచ్చినవారు. ప్రకాష్‌పదుకోనే బ్యాడ్మింటన్ అకాడమిలో కుమార్ ఆధ్వర్యంలో శిక్షణపొందారు. అలాగే ఫిర్యాదిదారు కూడా మరొక బ్యాడ్మింటన్ అకాడమీని బెంగళూరులోనే కొనసాగిస్తున్నారు. కోచ్‌కుమార్ లక్ష్యసేన్ తల్లితండ్రులతో కుమ్మక్కయి 2010లో నకిలీ జన్మధృవపత్రాన్ని సాధించారని, ఆరోపించారు. ఈ అభియోగాలు కనుక రుజువయితే స్టార్‌షట్లర్‌కు చిక్కులతోపాటు గతంలో వచ్చిన అవార్డులన్నింటినీ నష్టపోతాడు. లక్ష్యసేన్‌కు ఇటీవలే కేంద్రం అర్జున అవార్డును కూడా ఇచ్చింది. కోచ్‌కుమార్‌మాత్రం ఈ ఫిర్యాదులో పొందుపరిచిన అంశాలు పూర్తిగా అవాస్తవమని, కుట్రపూరితంగా తనపై అభియోగాలుమోపారని ఆరోపించారు. 30ఏళ్లుగా కోచ్‌గా కొనసాగుతున్నానని, ఇప్పటివరకూ తన రికార్డులో ఎలాంటి మచ్చలేదని, అనేకమంది యువకులను తనశక్తివంచనలేకుండా తర్ఫీదునిచ్చినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుల ప్రకారంచూస్తే లక్ష్యసేన్ వయసు 24 అని చెపుతున్నారు. 2001 ఆగస్టు 16వ తేదీ జన్మించినట్లు ఫిర్యాదులోపేర్కొన్నారు. ఆతడి అన్న చిరాగ్‌సేన్ కూడా 1998 జులై 22వ తేదీ పుట్టారని, ఆతని వయసు 26 సంవత్సరాలని ఫిర్యాదులో వివరించారు. తప్పుడు ధృవపత్రాలతోనే అనేక మంది అర్హులైనవారిని దాటుకుని అన్ని సౌకార్యలు లక్ష్యసేన్ పొందలిగారని, అనేక టోర్నమెంట్లలో పాల్గొన్నారని గ్రూప్‌కేటగిరీలో ఎంతమాత్రం చెల్లదన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై లక్ష్యసేన్‌కుటుంబం మాత్రం స్పందించలేదు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 253, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,73,166

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 253 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,166 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,37,942 మంది కోలుకోగా 4597 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,627కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,900కి చేరగా,79,87,133 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,26,478కి చేరింది.అందులో 67,53,364 మంది కోలుకున్నారు.71,500మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,340కి చేరింది.అందులో 40,29,394 మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,173కి చేరింది.అందులో 35,55,964 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 65 కోట్లమంది కరోనా బాధితులు

## 66.45 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, డిసెంబరు 3:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇంకా తగ్గలేదు. రోజు రోజుకూ కొత్తకేసులు బయటపడుతున్నాయి. శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 64.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.45 లక్షలమంది చనిపోయారు. మరో 37,034 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.68 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.61 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.64 లక్షలమంది చనిపోయారు. మరో 7700మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.43లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.94 కోట్లకుపైగా కేసులు వెలుగులోకిరాగా 15.65 లక్షలమందిచనిపోయారు. మరో 8678 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.64 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.98 కోట్లకుపైగా కరోనా కేసులు రాగా వారిలో 14.99 లక్షలమంది చనిపోయారు. మరో 9508 మందిపరిస్తితి ఆందోళనగా ఉంది. రికవరీలు19.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 75.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.53 కోట్లకుపైగా కరోనాకేసులురాగా 13.36లక్షలమరణాలు సంభవించాయి.

4-12Pg6exHMNWJQE:Layout 1 12/4/22 12:22 AM Page 1



# రాయలసీమ వెనుకబాటుతనాన్ని దేశమంతా చాటుదాం

## రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**కర్నూలు,డిసెంబరు 3,ప్రభాతవార్త బ్యూరో :** గత దశాబ్దాలుగా రాయలసీమ వెనుకబాటు తనాన్ని సీమ హక్కులను దేశమంతా చాటుదామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. శనివారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. మద్రాస్ పాలన నుండి విడిపోయాక అప్పట్లో కర్నూలు రాజధానిగా చేశారన్నారు. ఆ తదనంతరం నైజాం పాలనలో ఏపి,కర్ణాటక,మహారాష్ట్రాల పరిధిలో ఉన్న తెలుగు వారందరిని ఒకటే రాష్ట్రంగా ఉండేలా అప్పటి పెద్దల అంగీకారంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడగా ఇప్పుడు అది రెండు రాష్ట్రాలుగా చూస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశంకు రాయలసీమ మద్యభాగంలో ఉండడంతో ఇక్కడ ఈశాన్య,నైరుతి రుతుపవనాలు గ్యారెంటీగా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. దీంతో రాయలసీమ అనాదిగా అన్నివిధాలుగా నష్టపోతుందని కాబట్టి ఇక్కడ న్యాయరాజధానిని ఏర్పాటు చేస్తే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయగలమని ఆలోచించి మూడు రాజధానుల బిల్లును తేవడం జరిగిందన్నారు. అమరావతి రాజధానికి అనుకూలం కాదని శివరామకృష్ణన్ కమిటీ తెలిపినప్పటికీ అప్పటి సిఎం చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. మూడేసి పంటలు పండే పచ్చని పొలాలను కేవలం ఒక ప్రాంత అభివృద్ధి కోసం నాశనం చేశారని బుగ్గన విమర్శించారు. ఈ నెల 5న జిల్లా కేంద్రం కర్నూలులో జరిగే రాయలసీమ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.

జెఏసి ఆద్వర్యంలో జరుగుతున్న ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. అలాగే ఈ జేఏసిలో విద్యార్థి,ఉద్యోగ సంఘాలు, ఎన్‌జిఓలు, టప్రజాసంఘాలు,న్యాయవాదులు ఇలా అందరు పాల్గొని మన హక్కులకై నినదించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై బాబు చేస్తున్న ఆరోపణలు అన్నీ అవాస్థవమని ప్రతి అభివృద్ధికి ఫిగర్స్‌తో సహా రికార్డ్ ఉందన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ బివై రామయ్య,ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్,రాం భూపాల్‌రెడ్డి,బుట్టారేణుక తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి బుగ్గన

# భూములిచ్చిన కుటుంబాలకు అండగా ఉంటాం

## కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్

**గుడ్లూరు(నెల్లూరు), డిసెంబరు 3,ప్రభాతవార్త:** రాష్ట్రానికి వన్నె తెచ్చే ప్రాజెక్టుల్లో రామాయపట్నం పోర్టుముందువరుసలో ఉంటుందని, పోర్టు ఏర్పాటుకు భూములిచ్చిన కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉండి మెరుగైన పునరావాస వసతులు కల్పిస్తామని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. శనివారం ఉదయం గుడ్లూరు మండలం రామాయపట్నం పోర్టు భూ నిర్వాసిత కుటుంబాలకు పునరావాస సహాయ కార్యక్రమాల్లో భాగంగా రామాయపట్నం సమీపంలో ఏర్పాటుచేసిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభికతో కలిసి జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో వ్యవసాయ, మైనింగ్ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులకు అనుకూలంగా ఉండి, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విరివిగా లభిస్తాయన్నారు. ఒక వైపు కృష్ణపట్నం పోర్టు, మరోవైపు రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో పారిశ్రామికరణంగా జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. రామాయపట్నం పోర్టు ఏర్పాటుకు మొండివారిపాలెం, ఆవులపాలెం, రావులపాలెం, కర్లపాలెం గ్రామాల ప్రజల సహకారం మరువలేనిదని, ఈ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వపరంగా అన్ని విధాల అండగా ఉంటామని కలెక్టర్ చెప్పారు. న్యాయపరంగా నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందిస్తున్నామని చెప్పారు. ఈ కాలనీలో నిర్వాసితులు అందరూ ఇళ్లు నిర్మించుకుని త్వరగా గృహప్రవేశాలు చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ పోర్టు నిర్వాసిత గ్రామాల ప్రజలకు చెప్పిన మాటకు కట్టుబడి నూరుశాతం హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. గతంలో లాగా శంకుస్థాపనతో సరిపెట్టకుండా ముందుగానే అన్ని రకాల అనుమతులు, నిదులు సమకూర్చిన తరువాతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోర్టు ఏర్పాటుకు ఈ ఏడాది జూలైలో భూమి పూజ చేశారని, అప్పటి నుంచి నిర్విరామంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ప్రలోభాలకు గురి చేసినా నీతి నిజాయితీ గల మత్స్యకారులు వాటిని తిరస్కరించారని, ప్రభుత్వంపై నమ్మకంతో పోర్టు ఏర్పాటుకు, ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి తమ భూములను అందించారని చెప్పారు. అదే విధంగా తాము కూడా మత్స్యకారులకు వచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూమి పూజ జరిగిన నాలుగు నెలలకే ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి శంకుస్థాపన చేయడం, ప్యాకేజీ భూసేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టినట్లు చెప్పారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి ఈ ప్రాంత ప్రజలు తమకు వచ్చినట్లు ఇంటి నిర్మాణాలు చేసుకునే సంపూర్ణ స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించిందన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ మాట్లాడుతూ అత్యంత వేగంగా రామాయపట్నం పోర్టు పునరావాస ప్రక్రియను చేపట్టామని, గతంలో ఎక్కడా కూడా ఇంత వేగంగా చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మెరుగైన ప్యాకేజీని ఈ ప్రాంత ప్రజలకు అందించామని, సద్వినియోగం చేసుకుని ఇళ్లను నిర్మించుకోవాలని ఆయన సూచించారు.

కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక మాట్లాడుతూ రామాయపట్నం పోర్టును 2023 డిసెంబరు లోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. 850ఎకరాల భూసేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 450 ఎకరాలు భూసేకరణ పూర్తయిందన్నారు. ఈ పోర్టు ఏర్పాటుతో భవిష్యత్తు తరాలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమ చెప్పారు. అనంతరం మొండివారిపాలెంకు చెందిన 111కుటుంబాలకు సుమారు రూ.22కోట్ల 49లక్షల విలువైన భూ నష్టపరిహార చెక్కులను, ఇంటి నివేశన పట్టాలను జిల్లా కలెక్టర్, కందుకూరు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.

తొలుత ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో రామాలయ నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కందుకూరు ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, కందుకూరు సబ్ కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రామాయపట్నం పోర్టు మేనేజింగ్ డైరక్టర్ ప్రతాప్‌రెడ్డి, లైజనింగ్ ఆఫీసర్ ఐ.వెంకటేశ్వరరెడ్డి, గుడ్లూరు తహశీల్దార్ లావణ్య, ఎంపీపీ పులి రమేష్, గ్రామ కాపు పోలయ్య, పోర్టు నిర్వాసిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నా

## :తిరుమలలో తెలంగాణా గవర్నర్ తమిళిసై సుందరరాజన్

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలంగాణా గవర్నర్ తమిళిసై సుందరరాజన్ తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, ప్రజలు అన్ని విధాల ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న తెలంగాణా గవర్నర్ తమిళిసై సుందరరాజన్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన ప్రారంభసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, పేష్కార్ శ్రీహరి స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి గవర్నర్‌కు శ్రీవారి తీర్థప్రసాదాలు , 2023 నూతన సంవత్సర క్యాలండర్‌లు, డైరీలు బహుకరించారు.

# ర్యాగింగ్ రహిత యూనివర్సిటీగా ఎఎన్యూ

## ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ర్యాగింగ్ రక్కసి లేని విశ్వవిద్యాలయంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిలుస్తుందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు.శనివారం వర్సిటీలోని డైక్‌మన్ ఆడిటోరియంలో నూతన విద్యాసంవత్సరంలో మొదటి ఏడాది విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్,జెండర్ డిస్క్రిమినేషన్‌పై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైస్ చాన్సలర్ రాజశేఖర్ మాట్లాడుతూ గత కొన్నేళ్ళ నుండి ఏఎన్యూ ర్యాగింగ్ రహిత యూనివర్సిటీగా ఎన్నో బహుమతులు పొందిందన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో వర్సిటీకి వచ్చి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని తద్వారా నూతన సమాజ నిర్మాతలుగా మారాలని ఆకాంక్షించారు.వర్సిటీతోపాటు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేలా ఎదగాలని సూచించారు.గౌరవాతిధులుగా పాల్గొన్న ఏఎస్పీ టి.శోభామంజరి మాట్లాడుతూ వర్సిటీలో విద్యను అభ్యసించడం ఒక అదృష్టంగా భావించాలన్నారు.విశ్వవిద్యాలయం దేవాలయం వంటిదని కొనియాడారు.ర్యాగింగ్ రహిత విశ్వవిద్యాలయంగా విద్యార్థిని విద్యార్థులు స్నేహభావంతో మెలగడం హర్షణీయమని పేర్కొన్నారు. తెలిసీ తెలియక ఏ ఒక్కరూ ర్యాగింగ్ కి పాల్పడవద్దని సూచించారు.ర్యాగింగ్‌పై అవగాహన కలిగించేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆలోచింపజేసేలా ఉన్నాయని వారిని అభినందించారు.మరో గౌరవాతిధిగా పాల్గొన్న ఐపిఎస్ అధికారిణి రాజకుమారి మాట్లాడుతూ దేశంలోనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంకు విశిష్ట గుర్తింపు ఉందని కొనియాడారు.వర్సిటీ ర్యాగింగ్ రహిత వర్సిటీగా ఉంటూ విద్యార్థులకు ఎంతో ఉన్నత విలువలు నేర్పుతుందని విద్యార్థులందరూ సమానమేనని,రైతు భారతంగా పేరున్న మనదేశంలో గ్రామీణ ప్రాంతాలతో సహా యువత ప్రపంచ దేశవ్యాప్తంగా ఉన్నత వ్యక్తులుగా ఎదిగినప్పుడే అసలైన అభివృద్ధి అని విశ్వవిద్యాలయం అందుకు దోహదం చేసిందని పేర్కొన్నారు.భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో మహిళలకు విశిష్ట స్థానం ఉందని క్రమశిక్షణ సమయపాలనతో విద్యార్థులు భావిభారత నిర్మాణ కర్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ బండి కరుణ,విశ్వవిద్యాలయ కళాశాలల ప్రిన్సిపాల్స్ కో-ఆర్డినేటర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# కైలాస్‌సదన్ అతిథి గృహానికి శ్రీసిటి విరాళం

## రూ.18లక్షలు: ఎండి రవీంద్ర సన్నారెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం కైలాసగిరుల్లో నిర్మించిన కైలాస్ సదన్‌కు విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సదన్‌కు దేవాదాయశాఖ రూ.12కోట్లు వెచ్చింది. అయితే యువ ధర్మకర్తల మండలి నిర్మించిన అతిధి గృహానికి దాతల నుంచి విరాళలు సేకరిస్తూ ఆ గదులకు దాతల పేర్లను పెట్టటానికి సిద్ధం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి రెండు సూట్ రూంలకు రూ.18లక్షలు విరాళాన్ని త్వరలోనే ఆలయానికి అందిస్తానని తెలిపారు. భరద్వాజ తీర్థంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అతిధి గృహాలను నిర్మించారు. అయితే ఈ అతిధి గృహాలపై పెట్టిన పెట్టుబడిని భక్తుల నుంచి సేకరించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ నిర్ణయించి వచ్చిన భక్తుల నుంచి సేకరిస్తున్నారు. ధర్మకర్తల మండలి నిర్మించిన ప్రాజెక్టుకు కాకుండా కొత్త ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తే భక్తులకు మరిన్ని సదుపాయాలు కల్పించిన వారౌతారు.

స్వామి అమ్మవార్ల సేవలో శ్రీసిటి ఎండి..

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో ప్రపంచప్రఖ్యాతిగాంచిన శ్రీసిటి రూపకర్త ఎండి రవీంద్ర సన్నారెడ్డి కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారకశ్రీనివాసులు స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతుపూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రత్యేక ఆశీర్వచనాలు వేదపండితులచే అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలు అందించారు. తరువాత ఆలయం నిర్వహిస్తున్నసేవలు, భక్తుల సౌకర్యార్థం కైలాసగిరుల్లోఏర్పాటు చేసిన కైలాససదన్‌కు విరాళాలుసేకరిస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క సూట్ రూంకు రూ 9లక్షలు చెల్లిస్తే దాత పేరును పెట్టడమే కాకుండా ఏడాదిలో నెల రోజుల పాటు వారి తరఫున ఆలయంలో ఏర్పాట్లు దర్శనాలు కల్పిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఆలయాధికారులు పాల్గొన్నారు.



శ్రీసిటీ ఎండికి స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ చైర్మన్

# మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పోస్టు ఖాళీ

## చిత్తూరులో నిర్వహణ లోపించిన పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

**చిత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పారిశుద్ధ్య పనుల పర్యవేక్షించడంలో కీలకమైన మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ పోస్టు ఖాళీ ఏర్పడింది. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా ఎస్ఆర్ పురం మండల పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అనికుమార్‌ను ప్రభుత్వం నియమించడంతో ఆయన ఒక ఏడాది పాటు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించారు. అయితే ప్రభుత్వం మళ్ళీ ఈయన నియామకం రెన్యూవల్ చేయకపోవడంతో గత పదిహేను రోజుల క్రితం చిత్తూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పోస్టు ఖాళీ అయ్యింది. ఈ పోస్టుకు కొత్తగా ఇప్పటి వరకు ప్రభుత్వం ఎవరిని నియమించకపోవడంతో చిత్తూరు నగర పరిధిలో పారిశుధ్య పనులు పర్యవేక్షించడం కష్టతరం అయ్యింది. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య పనులను పర్యవేక్షించడానికి ఒక మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌తో పాటు ముగ్గురు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు వున్నారు. ఇందులో ఇద్దరు మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ల పోస్టులు రెగ్యులర్ కాగా మరొక శానిటరీ ఇన్స్‌పెక్టర్ పోస్టును ఇన్‌ఛార్జీతో మున్సిపల్ అధికారులు భర్తీ చేశారు. పై స్థాయిలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చిత్తూరు నగర పరిధిలో జరిగే పారిశుధ్య పనులను ముగ్గురు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షిస్తుంటారు. ప్రస్తుతం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పోస్టు ఖాళీ ఏర్పడటం ఆ పోస్టుకు కొత్తగా ఎవరిని నియమించకపోవడంతో మున్సిపల్ అధికారులు ప్రస్తుతం శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చిన్నయ్యను ఇన్‌ఛార్జీ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించారు. ప్రస్తుతం వున్న ముగ్గురు శానిటరీ ఇన్స్‌పెక్టర్లలో ఒకరిని ఇన్‌ఛార్జీ ఎంహెచ్‌ఓగా నియమించడంతో నగర పరిధిలో జరిగే పారిశుధ్య పనులను మిగిలిన ఇద్దరు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు మాత్రమే పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందులో ఒకరు మాత్రమే రెగ్యులర్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ కావడం మరొక శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇన్‌ఛార్జ్‌గా విధులు నిర్వర్తిస్తుండటంతో నగర పరిధిలో పారిశుధ్య పనులు ఆశించిన మేరకు చేపట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్లతో విస్తరించి వుండటంతో ప్రభుత్వం పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడానికి 50 డివిజన్లలో 50 వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. ప్రతి వార్డు సచివాలయం పరిధిలో పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ప్రభుత్వం ఒక శానిటేషన్ సెక్రటరీని నియమించింది. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో మొత్తం 50 వార్డు సచివాలయాలు వుంటే ఇందులో 44 మంది శానిటేషన్ సెక్రటరీలు విధులు నిర్వర్తిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పారిశుధ్య పనులు నిర్వహణ కోసం శానిటేషన్ సెక్రటరీల ఆధ్వర్యంలో మేస్త్రీలు, వర్కర్లు వుంటారు. అయితే చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం వార్డు సచివాలయం యూనిట్‌గా పారిశుధ్య పనులు జరుగడం లేదు. పారిశుధ్య మేస్త్రీలు, వర్కర్ల కొరత నెలకొనడంతో చిత్తూరు నగరంలో ఇది వరకు వున్న మస్టర్ పాయింట్ల ప్రాతిపదికపైనే ఇప్పటికీ మేస్త్రీలు, వర్కర్లు పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు. ఈ మేస్త్రీలు, వర్కర్ల పారిశుధ్య పనులను వార్డు సచివాలయ పరిధిలో శానిటేషన్ సెక్రటరీలు పర్యవేక్షిస్తే ఆ పై స్థాయిలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు వీరిని పర్యవేక్షించాలి. ఈ మొత్తం ప్రక్రియను మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పర్యవేక్షిస్తుంటారు. అయితే ప్రస్తుతం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పోస్టు ఖాళీ ఏర్పడటంతో చిత్తూరు నగర పరిధిలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టడంలో ఆలసత్వం పెరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఖాళీగా వున్న మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పోస్టును వీలైనంత త్వరగా భర్తీ చేసి చిత్తూరు నగరంను పారిశుధ్య నగరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన చర్యలను ఉన్నత అధికారులు చేపట్టాల్సి వుంది.

# గండికోట ముంపు వాసుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

## - భారీ నీటి పారుదల మంత్రి అంబటి రాంబాబు

**కొండాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త :** గండికోట ముంపు వాసుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటిరాంబాబు అన్నారు. శనివారం ఆయన పులివెందులలో సీఎం వైఎస్ జగన్ పర్యటనలో పాల్గొన్న అనంతరం కొండాపురం మండలంలోని గండికోట ఎత్తిపోతల పథకం ఫేస్1 పంప్‌హౌస్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గండికోట ప్రాజెక్టులో ముంపునకు గురైన గ్రామాలకు సంబంధించి పునరావాస ప్యాకేజీ, ఇతరా సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. అలాగే దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కడప జిల్లా జీవనాడి అయిన గండికోట ప్రాజెక్టును జిల్లా ప్రజల అవసరాల కోసం సాగు, తాగునీటికి ప్రారంభించారన్నారు. అదే విధంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా గండికోట ప్రాజెక్టుకు సంబంధించి ముంపు గ్రామాలకు ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా రూ.10లక్షలు ప్యాకేజీ ఇచ్చి హామీ నిలబెట్టుకున్నారన్నారు. అలాగే రాజశేఖర్‌రెడ్డి కట్టిన ప్రాజెక్టును ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే చూసి వెళ్లేందుకు వచ్చానన్నారు. అనంతరం ఆయనను అఖిలపక్షం నాయకులు, సీపీఎం నాయకులు ముచ్చుమర్రి మనోహర్‌బాబు కలిసి ప్రాజెక్టు కింద ముంపు గ్రామాలను ఆదు కోవాలని వినతిపత్రం ఇచ్చారు. తహసీల్దారు శోభన్‌బాబు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



సమస్యలు వింటున్న మంత్రి అంబటి రాంబాబు

# నెల్లూరులో పాఠశాల కరస్పాండెంట్ జీవన్‌పై ఫోక్సో కేసు నమోదు

### -నక్షత్ర పాఠశాల ఘటనపై మంత్రి కాకాణి ఆగ్రహం

### -తక్షణం విచారించి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశం

### -పాఠశాల అనుమతులు రద్దుచేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన

**నెల్లూరు, డిసెంబరు3 ప్రభాతవార్త-విద్య** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని స్థానిక మాగుంటలే అవుట్‌లోని నక్షత్రపాఠశాలలో 8వ తరగతి చవుదుతున్న విద్యార్థినిపై అదే పాఠశాల కరస్పాండెంట్ జీవన్ లైంగికంగా వేదించిన ఘనటపై రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. నిజానిజాలను వెలికితీసి నింధితులను కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు నగరంలో చోటుచేసుకోవటం విచారకరమన్నారు. మరో పక్క నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి కూడా ఈ ఘటనపై విచారాన్ని వ్యక్తంచేస్తూ అభియోగం నిజమైతే నిందితులను శిక్షించాలని సూచించటంతో పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు ఆగమేఘాల మీద ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థి తల్లిని విచారించిన ఎంఈఓ, రూరల్ తాశీల్దారు: నక్షత్రా పాఠశాల యాజమాన్యంపై లైంగిక దాడి ఆరోపణలను చేసిన విద్యార్థిని తల్లి హరితను నెల్లూరు మండల విద్యాశాఖ అధికారి బి.తిరుపాలు, రూరల్ తాహాశీల్దారు వెంకటేశ్వర్లులు ఆమే నివాసంలో కలిసి విచారించారు.తన కూతురుపై లైంగికంగా దాడికి పాల్పడంతోపాటూ తన కూతురుని ఆత్మహత్య చేసుకునేలా ఇబ్బందులకు గురిచేయటం, మిక్కిలి క్షోభకు గురిచేసిన పాఠశాల కరస్పాండెంట్ జీవన్, వ్యాన్ డ్రైవర్ మహేష్‌లపై ఆమే పిర్యాధుచేసినట్లు సమాచారం.ఈ అంశంపై తాను రెండు రోజులనుండి పాఠశాల యాజమాన్యంతో చర్చలు జరిపినా తనకి న్యాయం జరగలేదని, తన బిడ్డకు జరిగిన అన్యాయం మరో చిన్నారికి జరకుండా ఉండేందుకే తాను ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకురావటం జరిగిందని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయ్యాలని ఆమె తన వాంగ్మూలంలో తెలిపినట్లు విశ్వసనీయసమాచారం. కాగా దీనిపై స్పందించిన అధికారులు బాధితురాలి తల్లిని విచారించి ఆమే తెలిపిన వివరాలను సేకరించటం జరిగిందని, ఈ వివరాలకు ఉన్నతాధికారులకు నివేదించటం జరగుతుందని తెలిపారు.

పాఠశాల అనుమతులు రద్దుచేయ్యాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన: విద్యాబుద్దులు నేర్పించాల్సిన పాఠశాలలో అదే పాఠశాల కరస్పాండెంట్ జీవన్ 8వ తరగతి విద్యార్థిపై లైంగికంగా దాడికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. దీనిని నిరశిస్తూ ఆయా పాటశాల అనుమతులు రద్దుచేయ్యాలని నిందితులను కఠినంగా శిక్షించానలి డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఎపిఎస్‌యూ,సమైక్యాంధ్రా విద్యార్థి జేఏసీ, నాయకులు పాఠశాల ఎదుట శనివారం ఆందోళణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యావత్ సమాజం సిగ్గుతో తలదించుకునే ఈ అంశంలో నిందితును కఠినంగా శిక్షించానలి డిమాండ్‌చేశారు. పాఠశాల అనుమతులు రద్దుచేసి , మరో మారు ఇటువంటి తప్పులు జరుగకుండా ఉండేలా అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చేరే అవకాశం కల్పించాలని కోరారు. పాఠశాల యాజమాన్యంపై ఫోక్సో కేసు నమోదు: నక్షత్రా పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి అంశంలో విద్యార్థిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాఠశాల కరస్పాండెంట్ జీవన్, వ్యాన్‌డ్రైవర్ మహేష్‌లపై నెల్లూరు 6వ నగర సిఐ రాములు నాయక్ శనివారం ఫోక్సో కేసును నమోదు చేశారు.



విద్యార్థి ఇంట్లో విచారణ జరుపుతున్న అధికారులు



# చంద్రబాబు, తెదేపా నేతలది అవకాశవాదం

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టాలని తన సొంత పార్టీకి చెందిన ఎంపినే ఒప్పించలేని చంద్రబాబు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు తీసుకువస్తానని ఏ విధంగా మాట్లాడగలుగుతున్నాడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. 9500 కోట్ల రూపాయలతో అమర్ రాజా బ్యాటరీస్ తెలంగాణాలో పెట్టుబడి పెట్టడాన్ని టీడీపీ నేతలు, చంద్రబాబులు అవకాశావాదంగా పేర్కొన్నారు. ఇవే తనకు చివరి ఎన్నికలని కర్నూలు జిల్లా రోడ్డు షోలో ప్రకటించిన చంద్రబాబు, ఇప్పుడు ఇవే తనకు చివరి ఎన్నికలని సైకోలు అంటున్నారని చెప్పడం చూస్తే చంద్రబాబు తనను తాను సైకోగా అభివర్ణించుకుంటున్నాడని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీకి రంగం సిద్ధమవుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన మాట వాస్తవ రూపం దాల్చబోతుందని అన్నారు. ఒక్క గుంటూరు జిల్లాలో 12127 మందికి లబ్ధి చేకూరుతుందని, మొదటి విడతలో జిల్లాలో 3060 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారని అన్నారు.



# నేవీ డేకు నగరం ముస్తాబు

## సాగర తీరాన భారీ ఏర్పాట్లు - రాష్ట్రపతి, గవర్నర్‌లు హాజరు

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త





తూర్పు నావికాదళం ఆధ్వర్యంలో సాగరతీరంలో ఆదివారం నిర్వహించనున్న నావికాదళ దినోత్సవానికి నగరం ముస్తాబైంది. బీచ్‌రోడ్‌లో సాయంత్రం నాలుగున్నర గంటల నుంచి నావికాదళం ఆధ్వర్యంలో పెరేడ్‌తో పాటు సముద్రంలోయుద్ధ విన్యాసాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రెండుసార్లు విన్యాసాల రిహార్సల్స్ జరిపారు. గడిచిన ఎనిమిదేళ్లలో 3వ అతిపెద్ద నావికాదళ వేడుక ఆదివారం జరగనుంది. గంలో ఐఎఫ్ఆర్, సిఎఫ్ఆర్‌లు విశాఖ తీరంలోనే నిర్వహించారు. ఈ ఏడాది కూడా నావికాదళ దినోత్సవానికి దేశ సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ముఖ్యఅతిధిగా హాజరు కానుండడంతో భారీ ఎత్తున యుద్ధ విన్యాసాలకు ఏర్పాట్లు చేశారు.

**నేడు రాష్ట్రపతి రాక**

నావికాదళ దినోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆదివారం విశాఖ రానున్నారు. విమానంలో మధ్యాహ్నం 3.45 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ నావికాదళ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం రాష్ట్రపతి, గవర్నర్ 4.20 గంటలకు బయల్దేరి 4.35 గంటలకు ఆర్కేబీచ్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే నావికాదళ కార్యక్రమాల్లో పాల్గొంటారు. తదుపరి మిగతా 11లో

# పరిశ్రమలను రాజకీయ కోణంలో చూడం

## -చంద్రబాబును గద్దెనెక్కించేందుకు తప్పడు వార్తలు రాస్తున్న ఎల్లోమీడియా

## -ప్రభుత్వ వేధింపులే ఉంటే ఏపీలో చంద్రబాబు హెరిటేజ్ కంపెనీలు ఎలా నడిపిస్తున్నారు. - ప్రభుత్వాన్ని బదనం చేయాలన్న వార్తులు రాసిన పత్రిక యాజమాన్యాలు ప్రజలకు క్షమాపణ చెప్పాలి -కాలుష్య కంపెనీలు కన్నా ప్రజారోగ్యమే మాకు ముఖ్యం : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను కానీ రాష్ట్రానికి రానున్న పరిశ్రమలను కానీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయ కోణంలో చూడటం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి విఘాతం కలిగించే విధంగా రెండు దినపత్రికలు శనివారం ప్రచురించిన తప్పుడు కథనాలపై అమర్‌నాథ్ తీవ్రంగా స్పందించారు. శనివారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి పరిశ్రమల తరలిపోతున్నాయని ఇందులో భాగంగానే అమర్‌రాజా బ్యారటీస్ తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్న ఒకే కథనం రెండు దినపత్రికల్లో ప్రచురితం కావడాన్ని బట్టి చూస్తే ఇది చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ అని అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించాలని చూస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని బదనం చేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో వారి అనుకూల దినపత్రికలు అవాస్తవాలను ప్రచురిస్తున్నాయని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అమర్‌రాజా కంపెనీని వెళ్ళగొట్టడానికి ప్రభుత్వం ముకుంజారీ చేసిందని ఈ మీడియా చేస్తున్న ప్రచారం నీచాతి నీచంగా ఉందని అన్నారు. అమర్‌రాజా యాజమాన్యం ఎప్పుడైనా ఏపీలో ఉండలేకపోతున్నాం, పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నామని ఎప్పుడైనా, ఎవరికైనా చెప్పారా అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. వారి అనుకూల పత్రికల ఎండీ లకు, యాజమాన్యానికి అమర్‌రాజా యాజమాన్యం చెప్పుకుందా అని ఆయన ప్రశ్నించారు. అమర్‌రాజా పరిశ్రమలు ఏపీలో మాత్రమే ఉండాలని వేరే రాష్ట్రంలో ఉండకూడదన్న నిబంధన ఏకమైనా ఉందా అని అన్నారు. అమర్‌రాజాకు పలు కంపెనీలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్లో నడుస్తున్నాయని విషయాన్ని అమర్నాథ్ గుర్తు చేశారు. హీరో మోటార్స్ ఏపీలో వ్యాపార కార్యరూపాలు కొనసాగిస్తున్నాయి. అందువలన ఈ సంస్థ దేశంలో మరెక్కడ తమ వ్యాపారాన్ని విస్తరించకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎప్పుడైనా నిబంధనలు పెట్టిందా, అని అన్నారు. అమర్‌రాజా సంస్థ తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక ఎంపీకి సంబందించింది. కావున ఈ రెండు పత్రికలు ఇటువంటి కథనాలు రాస్తున్నాయని అమర్నాథ్ దుయ్యబట్టారు. కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీల విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అమర్‌రాజా కంపెనీల విషయంలో తమ ప్రభుత్వ కఠిపంగా వ్యవహరిస్తుందని అమర్‌రాజా కంపెనీ నుంచి కాలుష్యం విడుదలవుతుందని గుర్తించి నోటీసులు ఇచ్చామని దీనిపై వారు హైకోర్టుకు వెళ్ళగా కాలుష్య నియంత్రణకు చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోవచ్చని హైకోర్టు ప్రభుత్వాన్ని సూచించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అమర్‌రాజు యాజమాన్యం సుప్రీంకోర్టులో నడుస్తోందని అమర్నాథ్ వివరణ ఇచ్చారు. ప్రజలకు హాని కలిగించకుండా నడిపే కంపెనీలకు ప్రభుత్వం ఎంతైనా సాయం చేస్తుందని అన్నారు. ఇదిలా వుండగా చంద్రబాబు నాయుడుకు చెందిన హెరిటేజ్ కంపెనీ కార్పొరేట్ సామ్రాజ్యమంతా ఆంధ్రప్రదేశ్లో ని విస్తరించి ఉంది కదా దాని జోలికి మిగతా 11లో

# రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట భద్రత

## 5400 మంది పోలీసులతో బందోబస్తు

## డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌తో నగరమంతా క్షుణ్ణంగా తనిఖీలు





విశాఖ క్రైం, ప్రభాతవార్త

విశాఖ నగరంలో నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ నేతృత్వంలో విస్తృ ్తత భద్రతా చర్యలు చేపట్టారు. గతవారం రోజులుగా ప్రతీరోజు నగర పోలీసులతో, నేవీ అధికారులతో రెవెన్యూ, జీవీఎంసీ ఇతర శాఖలతో పలు సమావేశాలు నిర్వహించారు. పలు జిల్లాల నుంచి వచ్చిన అధికారులు, సిబ్బందికి రాష్ట్రపతికి మిగతా 11లో

# నగరంలో పోలీస్ నిఘా...!

## ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 902 మందిపై కేసులు - అక్రమ మద్యం విక్రయాలపై సెబ్ కొరడా - విస్తృతంగా వాహనాల తనిఖీలు

## బహిరంగంగా మద్యం సేవించిన 19 మందిపై కేసులు నమోదు

విశాఖ క్రైం - ప్రభాతవార్త



విశాఖ నగరంలో నేరాలను నియంత్రించేందుకు నగరమంతా పోలీసులు విస్తృ ్తత తనిఖీలు నిర్వహిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టి ప్రజా శాంతికి భంగం కలుగజేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈ నెల 2న ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైం బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 259 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 9 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి, ఒక కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేసి 1.08 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 19 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 15 మందిపై కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 902 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి 547 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. వాహన తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు, విజిబుల్ పోలీసింగ్, దిశా పెట్రోలింగ్, బీచ్ సౌండ్ బందోబస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్ లోన్ యాప్స్ ఓటీపీ ఫ్రాడ్స్ తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



# డిజిటల్ లావాదేవీలతో తగ్గిన అవినీతి

## వెబినార్‌లో కేంద్రమంత్రి నారాయణస్వామి - ఏయూలో ముగిసిన 'డిజిటల్ ఇండియా' ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ ఆధ్వర్యంలో సదస్సు





విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

నగదు లావాదేవీలు డిజిటల్(ఆన్‌లైన్) చేసిన తర్వాత అవినీతి తగ్గిందని కేంద్ర మంత్రి నారాయణస్వామి వివరించారు. శనివారం ఏయూ అసెంబ్లీ హాల్‌లో అంబేద్కర్ విజన్, డిజిటల్ ఇండియా అంశంపై జరిగిన సదస్సులో ఆయన వెబినార్ ద్వారా ప్రసంగించారు. విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీతో అప్‌డేట్ కావాలని సూచించారు. దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే డిజిటల్ ఇండియా లక్ష్యమని, అదే అంబేద్కర్ కోరుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా సాకారం చేస్తోందని, గ్రామాల్లో సైతం ఇంటర్నెట్ అందించడంలో పాటు రహదారులను అనుసంధానం చేస్తోందన్నారు. ఆ విధంగా ప్రధాని మోడీ, దేశాన్ని డిజిటల్ ఇండియాగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఏయూ వీసీ డాక్టర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఏం కోరుకున్నారో, అది వంద శాతం ఆంధ్రప్రదేశ్ అమలు జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారతతో పాటు, 50 శాతం పైగా అన్ని రంగాల్లో ప్రభుత్వం వారికి అవకాశం కల్పిస్తోందన్నారు. మహిళల ఖాతాల్లోకి నగదు వేస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అంబేద్కర్ కోరుకున్నట్టు అందర్నీ విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు, ఆయన ఆలోచనా విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విభాగ ఫుల్ టైం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్‌స్టీఫెన్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా రకరకాల సదుపాయాలు వచ్చాయని, వాటిపై అవగాహన పెంచుకొని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 'స్పందన' కోసం కలెక్టర్‌ను కలవడానికి బాధితులు వెళ్తుంటారని, అలా కాకుండా ఆన్‌లైన్‌లోనూ నేరుగా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ సదస్సులో రెక్టార్ సమత, రిజిస్ట్రార్ కృష్ణమోహన్‌తో పాటు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# లంబసింగికి పర్యాటకుల తాకిడి

## - పాలసముద్రం తిలకించేందుకు రాష్ట్రాల నుంచి తరలివస్తున్న పర్యాటకులు - ప్రకృతి సమతుల్యంతో లంబసింగికి ప్రత్యేక ఖ్యాతి

పాడేరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్రా కాశ్మీర్‌గా ఖ్యాతి చెందిన లంబసింగికి పర్యాటకులు తాకిడి విపరీతంగా పెరిగిపోతూ ఉంది. శని, ఆదివారాల్లో అయితే వీకెండ్ టైం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లంబసింగి అందాలను తిలకించడానికి వందలాదిగా తరలివస్తూ ఉన్నారు. విశాఖపట్నం నుంచి నర్సీపట్నం మీదుగా సుమారు 135 కిలో మీటర్ల దూరంలో లంబసింగి ఉంటుంది. ఈ ప్రయాణంలో సుమారు 35 కిలో మీటర్ల వరకూ ఘాట్ రోడ్డు ఉంటుంది. లంబసింగి తిలకించడానికి వచ్చే పర్యాటకులకు ఘాట్ రోడ్డు ప్రయాణం వింత అనుభూతిని ఇస్తోంది. వంపులు తిరిగే ఘాటఖ్ మధ్యలో ఉన్న కొండలు ఎత్తైన పర్వతాలు కనువిందు చేస్తూ అందరినీ ప్రకృతి అందాలు ఆహ్వానం పలుకుతుంటాయి. ఘాట్ రోడ్డు ప్రయాణం ఎంతో ఆహ్లాదకంగా ఉంటూ వస్తూ లంబసింగి వచ్చేసరికి ఒక్కసారిగా కాశ్మీర్ కొండల్లో వచ్చేసామా అంటూ మంచు దర్శనం ఇస్తోంది. లంబసింగి ఆంధ్రా కాశ్మీర్‌గా పేరు తెచ్చుకుంది. లంబసింగి ప్రయాణం పర్యాటకులకు వింత అనుభూతిని ఇవ్వడమే కాకుండా మనస్సులను కట్టిపడేస్తుందంటే నమ్మండి. లంబసింగి వచ్చిందటే కాశ్మీర్‌ను తలదన్నేలా చలి వేస్తూ మంచు కురుస్తూ స్వాగతం పలికే మంచు అందాలు వర్ణనాతీతం. కొత్తగా పెళ్లయిన జంటలు.. ప్రేమ జంటలు లంబసింగి అందాలు తిలకిస్తూ ఎంజాయ్ చేయడానికి వచ్చివెళుతుంటారు. హనీమూన్ వెళ్లాలంటే ఊటీ, కొడైకెనాల్ ఇతర పర్యాటక ప్రదేశాలు వెళ్లే వారికి అంబసింగి అందాలు విడిది బాగుంటుందని ఈ ప్రాంతాన్నే ఎన్నుకుంటున్నారంటే లంబసింగి అందర్నీ ఎంత ఆకర్షించిందో అర్థం చేసుకోవచ్చు. శీతాకాలంలో ప్రతీరోజూ కురుస్తున్న మంచు అందాల నుంచి ఆకాశం నుంచి వచ్చే సూర్య కిరణాలు చూపరులను కట్టిపడేస్తున్నాయి. విశాఖ సముద్ర మట్టానికి 3,600 మిగతా 11లో

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్



11లో

# విశాఖలో మరో హత్య

## సత్యం జంక్షన్ వద్ద యువకుడిని కడతేర్చిన వైనం - ఎంవిపి పోలీసుల దర్యాప్తు

విశాఖ క్రైం - ప్రభాతవార్త



విశాఖ నగరంలో మరో హత్య సంఘటన చోటు చేసుకుంది. ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధి, సత్యం జంక్షన్ గీత బార్ వద్ద శనివారం యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు విజయనగరం జిల్లాకు చెందిన క్యాటరింగ్ పనులు చేసుకునే చిక్కురి చంద్రశేఖర్ (30)గా పోలీసులు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న గండి బాబ్జీ




అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో ఇంచార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో 27వ వార్డు దొండపర్తి ఏరియాలో ఉన్న కుప్పుల వారి వీధి, రామాలయం వీధిలో శనివారం ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ప్రతి కుటుంబం నుంచి కూడా ఈ ప్రభుత్వం పట్ల వ్యతిరేకిత అనేది తీవ్రంగా చెప్తున్నారు మరి ముఖ్యంగా పెంచిన అధిక ధరలు కరెంటు చార్జీలు రోడ్లు బాగోకపోవడం నిత్యవసర ధరలు పెరగడం వీటిని మీద ప్రజలు చాలా అసంతృప్తిగా ఉన్నట్లు తెలియజేస్తున్నారు. ఈ గవర్నమెంట్ ఎప్పుడు దిగిపోతుందా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తామని వారి మనసులో మాట తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, వార్డు సెక్రటరీ శివప్రసాద్, వెంకన్న, వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, 31వ వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, గొంప సత్యనారాయణ, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాంకీ ఫౌండేషన్ ద్వారా వృద్ధాశ్రమంలో దుప్పట్లు, చీరలు పంపిణీ

పరవాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



పెద్దలు జీవితంలో ఎదుర్కొన్న సంక్లిష్ట పరిస్థితులు, సంతోషకరమైన సందర్భాలు ఈనాటి యువతకు ఎంతగానో ఉపయోగపడతాయని రాంకీ ఫౌండేషన్ అద్యక్షులు ఎం.వి రామిరెడ్డి అన్నారు. శనివారం అనకాపల్లి మండలంలోగల సుందరయ్యపేటలో హృదయశాంతి వృద్ధాశ్రమంలో పెద్దలకు దుప్పట్లు, మహిళలకు చీరలును రాంకీ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేశారు. ఇక్కడ ఉంటున్న వృద్ధులకు ఉచితంగా సదుపాయలు కల్పిస్తున్న హృదయశాంతి నిర్వాహకులను అభినందించారు. నేటి సమాజంలో వృద్ధులకు మంచి స్థానం కల్పించిన కుటుంభాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయని వీటిపై నేటి తరం యువత ఆలోచన చేస్తె మంచిదని ఈ సందర్బంగా రాంకీ ఫౌండేషన్ అద్యక్షులు ఎం.వి రామిరెడ్డి అన్నారు. ఆశ్రమంలో వంట మనిషి భర్తకు ప్రమాదం జరిగిందని తెల్సుకున్న రాంకీ ఫౌండేషన్ అద్యక్షులు ఎం.వి రామిరెడ్డి 10వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందించారు. అక్కడే ఉన్న దయ పిల్లల ఆశ్రమాన్ని కూడా రాంకీ ప్రతినిధులు సందర్శించి పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌కీ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర అధ్యక్షులు కనుమెట్ట శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ కొల్లి శ్రీనువాసరెడ్డి, ఆదర్శ మార్క్స్ పర్యవేక్షకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ప్రారంభమైన మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ



పరవాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మన రాష్ట్రానికి పట్టిన ఖర్మ ఒదిలిపోవాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే నినాదంతో పార్టీ పరంగా ప్రజల్లోకి వెళుతున్నా మని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల వ్యాప్తంగా శనివారం నుంచి మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా వెన్నలపాలెంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు పాల్గొని అక్కడి ప్రజలకు వైసిపీ ప్రభుత్వం వలన పడుతున్న ఇబ్బందులును వారికి వివరించారు. వచ్చె ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో అస్థవ్యస్థ పాలన, నిత్యవసర సరుఖుల ధరలు, ఎక్కడపడితే అక్కడ రోడ్లకు గుంతలు, వంటి సమస్యలతో పాటు అనేక సమస్యలు వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, వెన్నల అప్పారావు, పైల సన్యాసిరావు, పైల వరలక్ష్మి, ఈశ్వరరావు, లోకిరెడ్డి అభినాయుడు, కనకరాజు, చుక్క అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టుశాలి జాతీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పట్టుశాలి జాతీయ సంక్షేమ సంఘం ఆదివారం శివాజీ పార్కు విశాఖలో సంఘం వనభోజన మహోత్సవం (పిక్నిక్) జరుగును. ఏ.కాలేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వసభ్య సమావేశం కొత్తకమిటి ఎన్నిక, వివాహ పరిచయ కార్యక్రమం, వినోదకార్యక్రమాలు వంటి నిర్వహించునని తెలిపారు.

## గ్రామీన ప్రాంతంలో విద్యాదానం ఎంతో గొప్పది

### అవంతిలో ఇంజక్షన్ డే సమావేశంలో వక్తలు



మాకవరపాలెం డిసెంబర్ 3, ప్రభాతవార్త

గ్రామీన ప్రాంతంలో విద్యాదానం ఏంతో గొప్ప ఆలోచనని అనకాపల్లి ఎంపి డాక్టర్ సత్యవతి అన్నారు. అవంతి కళాశాలలో ప్రెసర్సుడే (ఇంజంక్షన్ డే) సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రశంగించారు. ప్రతీ ఒక్కరు ఉన్నత విద్యను అదును అందుకోవాలని ఉన్నత శిఖరాలకు ఏదగాలని ఏన్నోకలలు ఉంటాయన్నారు. అటువంటి వారి కలళలను నిజం చేసిన గొప్పవ్యక్తిగా అవంతీ విద్యాసంస్థలు ముందు వరసలో ఉంటాయన్నారు.



అనంతరం మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యను తమ భవిష్యత్‌కు ఉపయెగపడేలా మలుచుకోవడం విద్యార్దులు అలవర్చు కోవాలన్నారు. తదుపరి ఉన్న సంస్థలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోందే అవకాశం వస్తుందన్నారు. ఒక్క విజయం జ్ఞానాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ఆంగ్లభాష ప్రావీణ్యం ప్రతీ విద్యార్థికి ముఖ్యం అన్నారు. స్వామి వివేకానంద రచించిన ఎరీస్ అవాక్, అండ్ స్టాప్ నాట్ టిల్ యూ రీచ్‌యూవర్ గోల్‌ను గుర్తు చేశారు. పెద్ద పెద్ద కళలను కంటూ వాటిని సాకారం చేసుకోవాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విధ్యాబోదన చేయించడం ద్వారా విద్యార్ధులకు మంచి ఇంజనీర్లుగా తీర్చు దిద్దుతుందన్నారు. అనతం పూర్వ విద్యార్దులు అతిధులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ యాంకర్ రెడ్డి నాని ఆధ్వర్యంలో సంగీత విభాగం విద్యార్థి విద్యార్దులను అలరించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ మోహనరావు, ప్రత్యేక అతిదులు ఇమేజ్ లోపేట్ జీఎం దీపక్ కాదరి, ఇండియన్ అర్మీ సభేదర్ రాజీవ్ కుమార్, అవంతి పూర్వవిద్యార్థులు ప్రస్తుత న్యూజిలాండ్ హెచ్‌ఎల్‌ఎల్ వైస్ ప్రెసిడెంట్ రవి తదితరులు పాల్గోన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక పరికరాలు పంపిణీ



మాకవరపాలెం, డిసెంబర్ 3,ప్రభాతవార్త

మండలంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు అనువైన పరికరానలు ఎంపిపి రుత్తల సత్యనారాయణ పంపిణీ చేశారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా ఎంఇఓ కె నరేష్ అద్యక్షతన మండల కేంద్రం హైస్కూలో భవితా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి పాల్గొని దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలను ఆదరించాలని, వారి అవసరాలను గుర్తించి తగిన సహకారం అందించాలన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రై సైకిళ్ళు, వినికిడి యంత్రాలు అందించడం అభినందనీయమన్నారు. వీరి ఉత్సాహం తగిన ఆటలు పాటలు నిర్వహించడం వారితో ఉత్సాహన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రుత్తల లక్ష్మి, సర్పంచ్ గోంతిన హరిబాబు, వైసిపి మండల అధ్యక్షుడు రుత్తల వాసు, విద్యాకమిటీ చైర్మెన్ రుత్తల బంగారయ్య, జిల్లాపరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, స్కూలు కాంప్లెక్సు చైర్మెన్ అచ్యుతరామయ్య, ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జిఆర్‌ఎస్‌ఎన్ రాజు, సీనియర్ నాయుకులు ఆదినారాయణ, శేషు,ఎన్ఎస్ఆర్ మూర్తి, చక్రవర్తి, సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

## గాజువాక జోనల్ కమిషనర్‌తో బాలల హక్కుల కమిషన్ భేటీ

గాజువాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త



గాజువాక పర్యటనలో భాగంగా శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం మున్సిపల్ జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలంతో జోనల్ కార్యాలంలోని ఆయన చాంబర్‌లో వివిధ శాఖాధికారులతో భేటీ అయ్యారు. ఈ భేటీలో గాజువాకలో ఉన్న అన్ని పార్కుల్లో పిల్లల కోసం ఆట పరికరాలు ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టే విధంగా మున్సిపల్ కమిషనర్, అలాగే పాలకమండలి సభ్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. వివిధ పాఠశాలల్లో మరిన్ని మౌళిక వసతులు కల్పించాలని పిల్లల శాతం పెరుగుతున్న దృష్ట్యా మరిన్ని కొత్త పార్కులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని పిల్లలకు వారి హక్కులతో ముడిపడి ఉన్న సంక్షేమ కార్యక్రమాలను అమలు జరిగేలా చూడాలని సతీరాం కోరారు. ఈ పర్యటనలో గాజువాక మండల విద్యా శాఖ అధికారి పైడిపునాయుడు, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, ఐసీడీఎస్ సీడీపీ ఓ.నీలవేణి, కార్మిక శాఖ అధికారులు వి.నరేష్, డీఎస్ఎన్ మూర్తి, సీఆర్పీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ పి.శేఖర్, గాజువాక ఫోరం ప్రతినిధులు రౌతు గోవిందు, సనపల ఢిల్లీ, బొడ్డేపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రవి శుభాష్ పట్టాన్‌శెట్టి

### రెండు సచివాలయాల్లో పలు అభివృద్ధి పనులు పరిశీలన

### నిలిచిన కాలనీ బిల్లులపై కలెక్టర్‌కు లబ్ధిదారుల వినతి

గొలుగొండ డిసెంబర్ 3, ప్రభాతవార్త



గొలుగొండ మండంలో జిల్లా కలెక్టర్ రవిశుభాష్ పట్టాన్‌శెట్టి శనివారం పర్యటించారు. చీడిగుమ్మల, గుండుపాల గ్రామ సచివాలయం పరిధిలో అభివృద్ది కార్యక్రమానలు పరిశించి గృహనిర్మాణ లబ్దిదారులతో మాట్లాడారు. జగనన్న కాలనీలకు అగస్టు నుండి ఒక్క బిల్లుకూడా అందిలేదని గృలబ్ధిదారులు కలెక్టర్‌కు వివరించారు. తామే సోంతంగా నిర్మాణాలు చేసుకుంటున్నామని తెలిపారు. మద్యవర్తుల ద్వారా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. ఇప్పటివరకు అయిన ఖర్చు వచ్చిన బిల్లు, ఇచ్చిన సిమెంట్, ఐరన్ అందు తున్నాయా ఇసుక తీసుకున్నారని అడిగారు. చీడిగుమ్మల పంచాయితీ ప్రయారిటీ భవనాల అర్‌బికే వివాదంలో ఉన్న విషయం స్థానిక జెడ్పిటీసి గిరిబాబు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు విచారణ చేసి నివేదికలు అందించినా



అనుమలు రాలేదని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయంను సందర్శించి అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్లో నాడు-నేడు పనులు పరిశీలించారు. విద్యార్ధులకు అందుతున్న వసతి సౌకర్యాలపై మాట్లాడారు. జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామకృష్ణతో మాట్లాడారు. అక్కడ నుండి గుండుపాల సచివాలయం సందర్శించి సిబ్బంతో మాట్లాడారు. ఇక్కడ జరుగుతున్న అబివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, మండల ప్రత్యే అధికారి కూర్మినాయుడు, ఆర్‌డిఓ జయరామ్, తహాశీల్దార్ అంబేద్కర్, డిప్యూటీ తాహాశీల్దార్ అనందరావు,హౌసింగ్ డిఈ ఫణీ,పిఆర్ డిఈ ప్రసాధరావు,మండల వైసిపి అధ్యక్షుడు లెక్కడు సత్యనారాయణ,మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత, ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు,సర్పంచ్‌లు చిన్నబ్బాయి,జాగు లక్ష్మీ,రామకృష్ణ,వైస్ సర్పంచ్ సత్యనారాయణ, ఎంపిడిఓ ఎస్ దేవిడ్‌రాజు,ఇఓపిఆర్‌డి రఘురాం,ఎయిలు మదు,అరుణకుమారి పాల్గోన్నారు.

## ప్రభుత్వ భవనాలే మందుబాబులకు విలాస లోగిళ్లు

గొలుగొండ డిసెంబర్ 3,ప్రభాతవార్త



కృష్ణాదేవిపేటలో ఉన్న ప్రభుత్వ భవనాలే మందుబాబులకు విలాస లోగిళ్లుగా మలుచుకుంటున్నారు. చీకటి పడితే చాలు తమ సొంత ఇంటికి వచ్చినట్లు మద్యం బాటిల్సుతో వచ్చి హాయిగా తాగి తూగుతున్నారు. తాగిన ఆనందంలో కాళీ బాటిల్సును అక్కడే పగలగోట్టి పైశాచిక ఆనందం పోందుతున్నారు. ఇలా కృష్ణదేవిపేట ఉన్న రేంజర్ కార్యాలయం,హైస్కూల్, పంచాయితీ భవనాల వద్ద,ప్రభుత్వ భనాలు అన్ని ప్రదేశాల్లో మందుబాలకు నిలయంగా బారులుగా వాడుకుంటున్నారు. అక్కడ వదిలేసిన, పగలగోట్టిన సీసాలతో అధికారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. కార్యాలయాలకు వచ్చే సరికి ఇక్క దుస్థితి చూసి అవాక్కు అవడమే కాకుండా పగిలిన సీసా పెంకులు, కాళీ సీసాలను పోగుచేసి ఎత్తి చెత్తకుప్పలకు తరలించే పరిస్థితి ఏదురవుతుందని వాపోతున్నారు. ఇలా ఇష్టాను సారంగా మందుబాలు రెచ్చిపోయి ప్రభుత్వ భవనాలు అడ్డాలుగా మార్చుకోని వ్యవహరించడం ఏవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందని సిబ్బంది వాపోయారు

## అల్లూరి అనుచరుల విగ్రహాల ఏర్పాటుకు సర్వం సిద్ధం

### అనుమతులు కోరిన పడాల వీరభద్రరావు

గొలుగొండ డిసెంబర్ 3, ప్రభాతవార్త



అల్లూరి పార్కులో అల్లూరి అనుచరులు విగ్రహాలు ఏర్పాటు అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు అధికారులను కోరారు. ఈమేరకు స్పందనలో వినతిపత్రం అందిచామని తెలిపారు. అల్లూరి అనుచరుడు మల్లుదోర విగ్రహం పార్కులో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే విగ్రహం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 66 లక్షలతో పార్కు ఆధునీకరణ, మంచినీటి సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ హామీని విస్మరించారని తక్షణం తాగునీరు మెరుగు పర్చాలన్నారు. మల్లుదోర విగ్రహం ఏర్పాటుకు ఎంపి సత్యవతి చొరవచూపి కలెక్టర్‌కు సిపార్సు చేయాలని వినతిపత్రం కలెక్టర్ వద్ద ఉందన్నారు.

## 50 వేల వంట పొయ్యిల పంపిణీకై సమగ్ర ప్రణాళిక

### క్రాప్‌జోన్ ఆగ్రోఫారెస్ట్రీ సంస్థ కార్యక్రమంలో ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 50వేల పొగరాని పొయ్యిల ఉచిత పంపిణీకి క్రాప్‌జోన్‌ఆగ్రోఫారెస్ట్రీ సంస్థ సహకారంతో సమగ్రప్రణాళిక తయారుచేసినట్టు ఎంపిపి బడుగు రమేష్ తెలిపారు. శనివారం మండలంలోని వైఎన్‌పాకలు గ్రామంలో క్రాప్‌జోన్ ఆగ్రోఫారెస్ట్రీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ ఈ పొగరాయిపొయ్యిల వాడకం వలన వంటచెరకు ఆదా అవ్వటకేకాకుండా, కాలుష్యం గణనీయంగా తగ్గిపోయి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ ఆధునిక పొగరానిపొయ్యి వలన సాంప్రదాయపొయ్యికంటే 3.5రెట్లు అధికసామర్థ్యం ఉండటంతోపాటు 70శాతం తక్కువ వంటచెరకు వినియోగం ఉంటుందన్నారు. దీనివలన పర్యావరణపరిరక్షణ ఉంటుందని వివరించారు. పొగవలన వచ్చే త్రోట్‌క్యాన్సర్, ఊపిరితిత్తులకువచ్చే వ్యాధులు ఈ పొయ్యిలవలన తగ్గుముఖం పడతాయన్నారు. ఈ పొయ్యిలు ప్రతీఒక్కరికి అందేలా చర్యలుచేపట్టాలని సంస్థప్రతినిధులను ఎంపిపి కోరారు. అటుపై స్థానిక వైఎన్‌పాకలు గిరిజనసంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపిపి మెనూ, విద్యాభ్యాసంపై విద్యార్థునులతో ముచ్చటించారు. కార్యక్రమంలో వైసిపిమహిళా అధ్యక్షురాలు కొప్పు రాజులమ్మ, సర్పంచ్ జంపా రాజకుమారి, సిపిఐనేత ఇరువాడదేముడు, ప్రాజెక్టుడైరెక్టర్ రమేష్, మేనేజర్ శ్రీకాంత్, మండల కోఆర్డినేటర్ ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

## సంతోష, విచారాల సమ్మేళనమే 'ఉద్యోగ విరమణ'

### చిరుద్యోగికి ఘనసన్మానంలో ఎంపిపి బడుగు రమేష్



కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

సంతోష,విచారాల సమ్మేళనమే ఉద్యోగ విరమణనీ, జీవితంలో మనిషికి జననమరణాలు ఎంతసహజమో? ఉద్యోగి జీవితంలో విరమణకూడా అంతే సహజమని ఎంపిపి బడుగురమేష్‌బాబు అన్నారు. అనివార్యమైన ఈ విషయం గూర్చి శోకింప తగదన్నారు. మండలంలో మంపపంచాయితీ, గంగవరం అంగనవాడికేంద్రంలో హెల్పర్‌గా 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న జర్తాసత్యవతి ఉద్యోగవిరమణ పొందడంతో శనివారం ఆమెను గ్రామపెద్దలు, అంగనవాడికార్యకర్త, సహచర సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ఉద్యోగవిరమణ పొందిన జర్తా సత్యవతి తనశేషజీవితాన్ని తన కుటుంబసభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంగువత్రినాథ్ పడాల్, అంగనవాడికార్యకర్త ఆగూరుఅచ్చియమ్మ, వాసు, కొండబాబు, సిపిఎంనేత వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు,పంచాయితీ కార్యదర్శి పవన్, పంచాయితీపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంపలో గాం గంటందొర, మల్లుదొర విగ్రహాలు

### అల్లూరి సీతారామరాజు యువజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు 'పడాల'

కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మంపలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్మారక మందిరంవద్ద అల్లూరి అనుచరులైన గాంగం టందొర, మల్లుదొర విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్టు, అలాగే స్మారకమందిర ఆధునీకరణకు మరిన్ని చర్యలు తీసుకోనున్నట్టు అల్లూరిసీతారామరాజు యువజనసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పడాలవీరభద్రరావు వెల్లడించారు. శనివారం మంప అల్లూరిస్మారకమందిరం వద్ద వందమంది పేదగిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరిస్మారకమందిరాల అభివృద్ధికి అల్లూరి యువజన సంఘం కృషిచేస్తున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల, అధికారుల, నేతల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో అల్లూరి యువజన సంఘ కార్యనిర్వాహకకార్యదర్శి శ్యామలవరలక్ష్మి, సహాయకార్యదర్శి మాకాడబూర్గులయ్య, రేవళ్లసర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, అనిమిరెడ్డి అప్పలకొండ, గొల్లపల్లినూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సిఎం ప్రైజ్‌మనీ టోర్నమెంట్

పాడేరు, డిసెంబర్ 3,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సిఎం ప్రైజ్‌మనీ టోర్నమెంట్ జగనన్న క్రీడా సంబరాలు జిల్లా స్థాయి క్రీడా పోటీలు అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలను అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ పి.రమేష్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. జిల్లా స్థాయి మహిళా పురుషులు వాలీబాల్, కబడ్డీ క్రీడాంశాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో



పాడేరు, అరకు, రంప చోడవరం నియోజక వర్గాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. నియోజకవర్గ పోటీల్లో గెలుపొందిన వారు జోనల్ స్థాయి పాల్గొనడానికి అర్హులు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.జగన్‌మోహన్‌రావు, పి.సూరిబాబు, పిడిలు, పిఇటిలు,క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక నమోదు మేళాను సద్వినియోగం చేసుకోండి

### ఇన్‌చార్జి తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ

రాజవొమ్మంగి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



రెండో రోజు ఆదివారం జరిగే ప్రత్యేక ఓటర్ల నమోదు మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజవొమ్మంగి మండల డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ తెలియజేస్తున్నారు. 18 సం. నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని హక్కుని పొందాలన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలంలో గల అనంతగిరి, శరభవరం, తాళ్ళపాలెంలో పోలింగ్ కేంద్రాల్లో నూతన ఓటర్ల నమోదుని ఆయన పరిశీలించారు. 50 పోలింగ్ కేంద్రాల్లో శనివారం 212 మంది ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని సత్యనారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు రామదాసు, కనిగిరి ద్రాక్షాయణీరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో సిసి రహదారి పనులు ప్రారంభం



రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయతీ సుబ్బంపాడు గ్రామంలో శనివారం రూ.4 లక్షలు ఎమ్మెల్యే ధనలక్ష్మి నిధులుతో చేపడుతునన్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ చీడి శివ, ప్రజాప్రతినిధులు పూజలను చేసి ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రానికి చిన్నారులు, గర్భవతులు, బాలింతలు రావడానికి సిసి రహదారి మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, చింతలపూడి వెంకటరమణ, కలవలపల్లి రాంబాబు, కండేపల్లి సన్యాసిరావు, స్థానికులు పాల్గొన్నారు.

## మహిళల వ్యాపార తోడ్పాటుకు రుణసౌకర్యం : ఏపిఎం ఆదినారాయణ



రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త

జగనన్న చేయూత పథకంలో గల 877 మందిలో వ్యాపారం చేసే ఆశక్తి ఉన్న మహిళాసంఘ సభ్యులకు తక్కువ వడ్డీకి రుణ సౌకర్యం కల్పించబడుతుందని సిసిలకు ఏపియం ఆదినారాయణ సూచిం చారు. శనివారం రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల ప్రగతిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రుణవసూలు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్, షేడ్‌నెట్స్‌లో పంటల సాగు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, ఆదినారాయణ, నిర్మల, సింహాచలం, నానిబాబు, సిబ్బంది అనూష, రాజశేఖర్ పాల్గొన్నారు.

## 10 లీటర్లతో మహిళ అరెస్టు

రాజవొమ్మంగి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో శనివారం ఉదయం 10 లీటర్ల నాటుసారాతో జి.లోవకుమారి (33) అనే మహిళను పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధిస్తూ తీరుని ఇచ్చారని రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమణ, సచివాలయ మహిళా కానిస్టేబుల్ పెంటమ్మ విధులను నిర్వహించారు.

## ప్రతిభ చాటిన ధరణి

### జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఇంజనీరింగ్ విద్యార్థినీ

గాజువాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త



దువ్వాడ విజ్ఞాన్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ పొదిలాపు ధరణి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో నవంబరు 29న జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన ధరణి జేఎన్‌టీయూ వాలీబాల్ జట్టులో స్థానం దక్కించుకుంది. కేరళలోని కొట్టాయంలో ఈనెల 27నుంచి 31వరకు జరిగే జాతీయస్థాయి విశ్వ విద్యాలయాల ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆమె పాల్గొనున్నారు. ఈమేరకు మెకానికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న ధరణిని విజ్ఞాన్ కళాశాల యాజమాన్యం అభినందించింది.

## గ్రామ వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొయ్యూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని వివిధ పంచాయితీల్లో ఖాళీగాఉన్న గ్రామవాలంటీర్ల పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్థులనుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు ఎంపిడిఓ మేరీరోజ్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని వెలగలపాలెం పంచాయితీలోని క్లస్టర్2,4లకుగాను, బాలారం పంచాయితీలో క్లస్టర్15కుగాను ధరఖాస్తులు కోరుతున్నట్టు వివరించారు. అర్హులైన ఆయాపంచాయితీల అభ్యర్థులు ఈనెల 5నుండి 7వరకు ఆన్‌లైన్‌ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల8న ధరఖాస్తులు పరిశీలించి, ఈనెల9న ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి, 13న ఎంపిక ధృవపత్రాలు జారీచేయనున్నట్టు ఎంపిడిఓ తెలిపారు. ఎంపికకాబడిన అభ్యర్థులు ఈనెల14న విధుల్లో జాయిన్‌కావాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 9491035289 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## 21వ వార్డు పర్యటనలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



21వ వార్డు పరిధిలోగల పాండు రంగపురం, రజక వీధి ప్రాంతాలలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను స్థానిక సమస్యల పట్ల ఆరా తీశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస అవసరాలకు సంబంధించిన అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజల ఇంటి పట్టాలు కావాలని అదేవిధంగా కొన్ని సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా రజక వీధి, పాండు రంగపురం ప్రాంతాలలో సర్వే నిర్వహించి అర్హులైన వారందరికి ఇల్లు నిర్మాణం చేపట్టుటకు తమవంతు సహకారం కృషి వుంటుందని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక వార్డు అధ్యక్షులు మధుపాడ రవికుమార్, స్థానిక నాయకులు వంకాయల రామ్‌గోపాల్, కావీ, పద్మ. రాము, స్థానిక ప్రజలు, సచివాలయం సిబ్బంది రవితేజ, వెంకట్రావు, స్థానిక వాలంటీర్లు జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోకకళ్యాణార్ధం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



లోకకళ్యాణార్ధం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం శంకరమఠం ప్రాంతం సంతువారిపాలెం 80 అడుగుల ప్రధాన మార్గంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై లోకకళ్యాణార్ధం శ్రీ భూనీలాసమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో అత్యంత వైభవంగా జరిగింది. పి.రంగనాథ్ చార్యులు బృందం మంగళధ్వని వేద మంత్రములు ఉచ్చరణతో కళ్యాణోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. పి సూర్యనారాయణ వెంకటలక్ష్మి దంపతలు కళ్యాణోత్సవానికి దాతలుగా వ్యవహరించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ కళ్యాణోత్సవానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కళ్యాణ విశిష్టతను అందరికి వివరించారు.

## 17న శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం

అనకాపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరుని కళ్యాణం ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, సూర్యకుమారి దంప తులతో ఈనెల 17 శనివారం సాయంత్రం 6 గంటల నుంచి నరసింగరావు పేటలో గల వారి స్వగృహం నందు ప్రముఖ వేద పండితులచే సహస్ర కమలాలతో చతుర్వేద పారాయణంతో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ వైభోగం అంబరానిన అంటే విధంగా జరుపబడుతుందని ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు సంజయ్ తెలిపారు. స్థానిక విజయరెసిడెన్సిలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకకళ్యాణార్ధం జరపబడుతున్న ఈ కళ్యాణారికి ముఖ్యఅతిధులుగా అతిరథ మహారధులందరూ విచ్చేస్తున్నారని అందులో వివిధ రాష్ట్రాల నుంచి రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రముఖ సినీతారలు ఉన్నారన్నారు. వెంకటేశ్వరదంపతలు చేజరుపబడే కళ్యాణాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తడుపు తండాలుగా తరలిరావడానికి వారికి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం కళ్యాణ ఆహ్వాన పోస్టర్ ను ఆవిష్కరించారు కార్యక్రమంలో వేగి వెంకట్రావు నాయుడు, గిరిబాబు చెక్కల శ్రీను, ప్రణీత, పద్మావతి, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ గుడి మేరీమాత ఉత్సవంలో పోటెత్తిన జనసంద్రం

### -అత్యంత వైభవంగా నవదిన ప్రార్ధనలు

### -ఘనంగా ఐదోరోజు ఉత్సవాలు

అల్లిపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



కొండ గుడి మేరీమాత ఉత్సవంలో పోటెత్తిన జనసంద్రం అత్యంత వైభవంగా నవదిన ప్రార్ధనలు జరుగుతున్న మేరీమాత ఉత్సవంలో ఐదో రోజు జరిగిన ప్రధాన అర్చనలో సీతమ్మధార విచారణ క్రైస్తవులు ఆరిలోవ విచారణ క్రైస్తవులు మధురవాడ క్రైస్తవులు ప్రార్ధనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గడి వెనుక ఉన్న కన్యమరియ గుహ వద్ద జరిగిన ప్రార్ధనలల్లో ఫాదర్ సింహాద్రి పీటర్ ఫాదర్ జోసఫ్ అని తొట్టం ఫాదర్ రాయప్ప గుడిలో, మేరిమాత గుహాలో జరిగింది ఈప్రార్ధన కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ కన్వీనర్ భవిరి సురేష్‌బాబు, కోకన్వీనర్ గాదే భాస్కర్‌రెడ్డి మీడియా కన్వీనర్ ఫాదర్ సెయింట్ అలోసియస్ స్కూల్ ఫాదర్ జేఎల్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ ప్రార్ధనలు ఫాదర్ గాలి రవి టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు కొండగుడి పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ కొండల జోసేఫ్ మేరీమాత ఉత్సవ వివరాలను భక్తులకు తెలయజేశారు. ఈకార్యక్రమం అంతా మీడియా ఇన్‌చార్జి కొటక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ జేఎల్ రవికుమార్ పర్యవేక్షణలో జరిగింది. మేరీ మాత నవదిన ఉత్సవాల సందర్భంగా మేరీ మాత గుడిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యార్ధం మంచినీరు వైద్య సౌకర్యం చెల్లించుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

## స్పిరిట్ ఆఫ్ యూనిటీ పాస్టర్స్ ఫెలోషిప్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతములో గల స్పిరిట్ ఆఫ్ యూనిటీ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు పాస్టర్ పిళ్లా రమాకుమారి, ఎలమంచిలి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఆనంద్‌కుమార్ సోదరి శనివారం పారిశ్రామిక ప్రాంతంలో గల స్పిరిట్ ఆఫ్ యూనిటీ వారు ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రార్ధన సహవాస సంఘం త్రినాధపురం దగ్గర జరిగిన క్రిస్మస్ వేడుకలకు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అందుబాటులో లేనందున వారి ప్రతినిధిగా పిల్ల రమాకుమారి, ఎలమంచిలి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఆనంద్‌కుమార్ సోదరి హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత వివిధ చర్చిల పాస్టర్లు, క్రీస్తు సంఘాల సభ్యులు పాల్గొని ఏసుక్రీస్తు కీర్తనలు సమాజానికి క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు శాంతి ప్రవచనాలను సమాజంలో మానసిక ఒత్తిడి ఉపశమనం కోసం భక్తి భావం పెరగాలని ఆకాంక్షించి ప్రజలందరూ సుఖశాంతులతో మెలగాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ వేడుకల్లో పారిశ్రామిక ప్రాంత పాస్టర్లు, మత పెద్దలు, క్రీస్తు సమాజం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సోమలింగపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



యలమంచిలి నియోజక వర్గం యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల సోమలింగపాలెం సచివాలయం పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) ఇంటింటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గూర్చి వివరిస్తూ గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం అయినది ఈ సమయంలో వాలంటీర్లకు సచివాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ చిరు కానుకగా ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను వాలంటీర్లకు యువ నాయకుడు తేజ చేతుల మీదుగా అందజేయడమైనది ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఏయూలో ఆకృతి కేంద్రాన్ని నెలకొల్పనున్న బార్క్

### గ్రామీణ ప్రాంతాలకు సాంకేతికతను చేరువ చేయడం లక్ష్యం

ఏయూ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ ఆకృతి (అడ్వాన్స్‌డ్ నాలడ్జ్ అండ్ రూరల్ టెక్నాలజీ ఇప్లిమెంటేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేసింది. ఇటీవల బార్క్‌కు చెందిన కెఎంజి గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఏపి తివారి ఆధ్వర్యంలో నిపుణుల బృందం ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఏయూలో ఆకృతి కేంద్రం ఏర్పాటుపై రెండు సం స్థల ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో ఆకృతి సెంటర్ ఏర్పాటుకు అవసరమైన అవగాహన ఒప్పందం చేసుకోనున్నారు. ఆకృతి సెంటర్ ఏర్పాటు చేయడం వలన బార్క్ అభివృద్ధి చేసిన వివిధ సాంకేతికతలను గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేయడం లక్ష్యంగా పనిచేస్తారుదశల వారిగా ఆకృతి కేంద్రం ఏర్పాటు అభివృద్ధికి బార్క్ రూ. 2 కోట్ల వరకు అందిస్తుంది. త్వరలో ఆకృతి కేంద్రంలో ప్రాజెక్ట్ మేనేజర్‌తో పాటు ఐదుగురు సమన్వయకర్తలను నియమిస్తారు. ఏయూ జియాలజీ విభాగంలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది సుస్థిర ఆర్థిక ప్రగతికి ఉపయుక్తంగా నిలచే విధంగా గృహ వినియోగ నీటిశుద్ధి యంత్రాలు, సాయిల్ టెస్టింగ్ కిట్, పోల్డబుల్ సోలార్ డ్రయ్యర్, కిచెన్ వేస్ట్ బయోగ్యాస్ ఉత్పత్తి బనానా టిష్యూ కల్చర్ వంటివి గ్రామీణ ప్రజలకు చేరువచేస్తారు. ఏయూలో ఆకృతి సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సాంకేతికతను సమాజానికి గ్రామాలకు చేరువ చేస్తూ ప్రజల సుస్థిర ప్రగతికి ఉపయుక్తంగా నిలపే దిశగా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు.

## ఘనంగా న్యాయవాది దినోత్సవ వేడుకలు

గాజువాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి కార్యాలయంలో బిజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు అధక్షతన సీనియర్ న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది వి.శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు కుమారస్వామి తదితర న్యాయవాదులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పార్టీ పెద్దల సూచనల మేరకు ఈ కార్యక్రమం చేసామని అన్నారు. దేశ ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రజలందరికీ సమాన న్యాయం సుపరిపాలన అందుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకర్‌రావు, భువనేశ్వరి, రమణ, జ్యోతి, రామస్వామి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులని దిగులు పడవద్దు : కెఎన్ఆర్

గాజువాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జిలకర్ర రమణ ఆధ్వర్యంలో పెదగంట్యాడ భవిత ప్రత్యేక అవసరాల గల పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. బీజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు చేతుల మీదుగా మిఠాయిలు అందజేసి అభినందించారు. నరసింగరావు మాట్లాడుతూ వైకల్యం అనేది మనిషికే తప్ప మనస్సుకి కాదని అంగవైకల్యం ఉన్న వారికి ఆ భగవంతుడు మేధోశక్తిని ఎక్కువుగా ఇస్తారని అందుకే వారు అన్ని రంగాల్లోనూ రాణిస్తారని అన్నారు. కార్యక్రమంలో నడుపూరు హైస్కూల్ మాస్టర్ నారాయణరావు, రవి, జబర్దస్త్ ఫేమ్ సత్తిప ండు, గూటూరు శంకర్‌రావు, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ శనివారం సెలవు అమలు బాధ్యత విద్యా శాఖదే : గొండు సీతారాం

గాజువాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ళలో రెండో శనివారంతో పాటు ఆదివారం ప్రత్యేక శిక్షణలు పేరిట తరగతులు నిర్వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించయకుండా ఆయా పాఠశాలల గుర్తింపు రద్దుతో పాటు శాఖాపరమైన చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాల్సిన పూర్తి బాధ్యత జిల్లా విద్యా శాఖాధికారులదేనని అలస త్వం వహిస్తే అధికారుల పైన క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసేందుకు వెనుకాడేది లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. విశాఖనగర పర్యటనలో భాగంగా శనివారం వివిద శాఖాధికారులతో కలిసి అక్కిరెడ్డిపాలెం, గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లో సీతారాం సందర్శించారు. దీనిలో భాగంగా కొన్ని పాఠశాలల యాజమాన ఆ్యల నుండి గుర్తింపు పత్రాలపై ఆరా తీశారు. అగ్నిమాపక పరికరాలకు సంభందిత ఉత్తర్వులు పరిశీలించారు. మరుగుదొడ్ల సంఖ్య, మంచినీటి సౌకర్యం గురించి విద్యార్ధుల సంఖ్య పైన, ఆటలాడించేందుకు ఎక్కడకు తీసుకువెళ్తున్నారు, సంభందిత మైదాన అనుమతి పత్రాల పై ఆరా తీశారు. అనంతరం విద్యార్ధుల నుండి కొంత వ్యక్తిగత సమాచారం సేకరించారు. అనంతరం కమిషన్ సభ్యుడు సీతారాం మాట్లాడుతూ గాజువాక ప్రాంత పాఠశాలల విద్యార్ధులు ఎదుర్కొంటున్న వివిద సమస్యలపై ఫోన్ల ద్వారా వీడియోల ద్వారా లేఖల రూపంలో అధిక శాతం తమ రాష్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు విద్యార్ధులు, వారి తల్లిదండ్రులు పౌర సమాజం ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఫిర్యాదులకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖాధికారులను జాగ్రుతపరుస్తామని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు, అలాగే త కమిషన్‌కు రాష్ట్రంలోని ప్రముఖ సైకియాట్రిస్ట్‌లు పిల్లల సైకాలజిస్టులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు అందిస్తున్న సూచనలు సలహాలు మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతీ నెల రెండో శనివారం, ప్రతీ ఆదివారం సలెవులు అమలు పరచాల్సిందేనని అన్నారు. కమిషన్ ఆదేశాలు, ప్రభుత్వ ఉత్తర్వులు శతశాతం అమలు చేయని పాఠశాలల జాబితాను యుద్ధ ప్రాతిపదికన విద్యా శాఖాధికారులు అందిస్తే ఆయా పాఠశాలలపై కమిషన్ తనదైన శైలిలో చర్యలు చేపట్టేందుకు నిర్విరామంగా డేగ కళ్ళతో చూస్తున్నామని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు పాఠశాలల్లో సౌకర్యాల కల్పన వైఫల్యాలపై ఏపీఎస్సీపీఆర్‌సీ2018జీమెయిల్.కామ్ ఫిర్యాదులు అందిస్తే చర్యలకు జిల్లా అధికారులకు త్వరితగతిన సిఫార్సులు చేయనున్నామని సీతారాం అన్నారు. ఈ పర్యటనలో గాజువాక మండల విద్యా శాఖ అధికారి పైడిపునాయుడు, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, ఐసీడీఎస్ సీడీపీ ఓ.నీలవేణి, కార్మిక శాఖ అధికారులు వి.నరేష్, డీఎస్ఎన్ మూర్తి, సీఆర్పీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ పి.శేఖర్, గాజువాక ఫోరం ప్రతినిధులు రౌతు గోవిందు, సనపల ఢిల్లీ, బొడ్డేపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తానా ఆధ్వర్యంలో 9 నుంచి దివ్యాంగుల క్రికెట్ పోటీలు

### పోటీల పోస్టర్ ఆవిష్కరించిన గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్

రుషికొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో గీతం వేదికగా డిసెంబర్ 9 నుంచి 13వ తేదీ వరకు దివ్యాంగుల కోసం నిర వ్వహిస్తున్న వీల్‌చైర్ సౌత్ ఇండియా క్రికెట్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తానా ఫౌండేషన్ క్రీడా విభాగం కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ శనివారం ఆవిష్కరించారు దివ్యాంగులలో క్రీడస్ఫూర్తిని నింపడానికి ఈ తరహా పోటీలు ఉపకరిస్తాయని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ వీల్ చైర్ అండ్ డిజెబిలిటీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ బెంజియన్, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు రుక్మాకరరావు, కార్యదర్శి రామస్ సుబ్బారావు మాట్లాడుతూ గీతం క్రికెట్ స్టేడియంలో జరిగే పోటీలకు దక్షిణ భారత దేశంలోని కేరళ, తమిళనాడు, కర్ణాటక, అంధ్రప్రదేశ్, రాష్ట్రాల నుంచి 100 మందికి పైగాదివ్యాంగ క్రికెటర్లు హాజరవుతున్నారని వెల్లడించారు. బిసిసిఐకి అనుబంధంగా గల భారత వీల్ చైర్ క్రికెట్ అసోసియేషన్ తదితర సంస్థల సహకారంతో తొలిసారిగా విశాఖలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు దివ్యాంగులను ప్రోత్సహించడానికి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి క్రీడాకారులకు వసతి సదుపాయాలను అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను ఉచితంగా ఇవ్వడం పట్ల గీతం విశ్వవిద్యాలయానికి తానా అధ్యక్షుడు లావు అంజయ్య చైదరి, వ్యవస్థాపక చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ ట్రస్టీ రవిసామినేని అభినందించార. కార్యక్రమంలో గీతం క్రీడా విభాగం డైరెక్టర్ అరుణ్‌కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమి మా హామీ పథకం డ్రోన్ సర్వే పూర్తి

### -నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేత

### -యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



యలమంచిలి నియోజక వర్గంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షణ పథకం ద్వారా మీ భూమి మా హామీ పథకం ద్వారా డ్రోన్ సర్వే పూర్తి చేసుకున్న సోమలింగ పాలెం గ్రామస్తులకు, రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ (తేజ) చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజక వర్గంలో మొట్టమొదటి సారిగా సోమలింగపాలెం గ్రామం నుంచి ప్రారంభం చేయడమైనది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వం అధికారులు, వాలంటీర్లు, ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## అనకాపల్లి జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలపై అఖిలపక్ష సమావేశం


అనకాపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతాంగానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలు మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు సాగునీరుకు సంబంధించి హీన గ్రోయిన్ మరమ్మత్తులు సాగునీరు తాగునీరు అందించే పోలవరం ఎడమకాలువ బాబు జగజ్జీవన రావు సృజల స్రవంతి ప్రాజెక్టు తదితర విషాయలపై తెలుగుదేశం పార్టీ ఇన్చార్జీలు నాయకులతో సంప్రదించి త్వరలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రత్యక్ష పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేస్తామని శనివారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు తెలిపారు. 2019 ఎన్నికల ప్రచారంలో జగన్‌రెడ్డి వైసీపీ అధికారులలోకి వస్తే విశాఖ ఉమ్మడి జిల్లాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలను ఆధునికరణ చేసి రైతులు చిరునవ్వుతో ఆనందంగా జీవించే విధంగా మాట ఇస్తున్నారని ప్రగల్బాలు పలికిన జగన్‌రెడ్డి నాలుగో సంవత్సరం దగ్గర పడుతున్న షుగర్ ఫ్యాకర్టీలు ఊసే లేదని అనకాపల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న రైతన్నకు వైసీపీ ప్రభుత్వం అమర్నాధ్ కుట్రలను వివరించి బట్టబయలు చేస్తామని నాగజగదీష్ అన్నారు. పోలవరం ఎడమ కాలువ భూసేకరణ నత్త నడక నడుస్తుందని ముందుకు సాగడం లేదని బాబు జగజ్జీవన్ రావ్ సృజల స్రవంతి ప్రాజెక్టు వచ్చినట్లయితే విశాఖపట్నంకి అనకాపల్లి జిల్లాలకు సాగునీరు తాగునీరుకి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 360 కోట్లు కేటాయించి పనులు చేపట్టిందని జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దానికి అతిగతి లేదని అనకాపల్లి జిల్లాలో సాగునీరు లేకపోవడంతో శారద నదిలో వృధాగా నీరు లేకపోవడంతో పంట భూములు బీడు భూములుగా మారుతున్నాయని గ్రోయిన్ లు గత మూడున్నర సంవత్సరాలుగా మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల నదిలో నీరు ఉన్న ప్రయోజనం లేకపోతుందని వీటితోపాటు రైతాంగ సమస్యలను కార్మికుల సమస్యలు అన్ని విషయాలపై వస్తృతంగా తెలుగుదేశం ఆర్టీ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతో పాటు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇచార్జిలతో చర్చించి నిర్ణయం తీసుకొని త్వరలో అఖిలపక్ష సామవేశాన్ని నిర్వహించి కార్యాలయరణ ప్రకటిస్తామని నాగజగదీష్ తెలిపారు. కార్యదర్శి మల్ల గణేష్ తెలుగుదేశంపార్టీ పట్టణం శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే : సీతారాం

గాజువాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో అంగన్వాడీల సిబ్బంది నిర్లక్ష్యం, అలక్ష్యం వహించడం, రుజువులు, ఆధారాలతో కూడిన ఫిర్యాదులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు నిత్యం అందు తుండడం విచారకమరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా అక్కిరెడ్డిపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. లబ్ధిదారులు ఎంత మంది పిల్లలు ఎంత మంది స్టాక్ రిజిస్టార్‌లో వివరాలను నిశితంగా పరిశీలించిన ఆయన కొంతమంది లబ్ధిదారులతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే వస్తువుల పై ఆరా తీశారు. సిబ్బంది పనితీరు ఖచ్చితమైన సమయాలకు కేంద్రాలను తెరుస్తున్నారా ఇష్టానుసారంగా తెరుస్తున్నారా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈపర్యటనలో గాజువాక మండల విద్యా శాఖ అధికారి పైడిపునాయుడు, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, ఐసీడీఎస్ సీడీపీ ఓ.నీలవేణి, కార్మిక శాఖ అధికారులు వి.నరేష్, డీఎస్ఎన్ మూర్తి, సీఆర్పీఎఫ్‌రాష్ట్ర కో-కన్వీనర్ పి.శేఖర్, గాజువాక ఫోరం ప్రతినిధులు రౌతు గోవిందు, సనపల ఢిల్లీ, బొడ్డేపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయండి

**అరకులోయ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



పాడేరు కేంద్రంగా ఈనెల 20, 21 తేదీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రథమ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సిఐటియు అరకువేలి మండల కమిటీ గోడ పత్రిక విడుదల చేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ మా ట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో కార్మిక పోరాటాల రథసారధి సిఐటియు ప్రథమ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రమైన పాడేరులో జరుగుతున్నాయని, ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొంది స్తామని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, స్కీమర్కర్లైన అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్స్, వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వా లని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, డైలీ వేజ్, క్యాజువల్ కార్మికులకు పని భద్రత ఇవ్వాలని, ఆటో మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే వాహనచట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన స్టీల్ ప్లాంట్, రైల్వే, ఎల్ఐసి ప్రైవేటీ కరణ వ్యతిరేకించాలని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయా లని, ఉపాధి హామీ 200 రోజులు పని 600 కూలి పెంచాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కాపాడాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని, కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ వైద్య సదుపాయాలు అందుబాటులో తీసుకురావాలని సిఐటి యు మహాసభలో కార్యాచరణ రూపొందిస్తామని అల్లూరి సీతారామరాజు సిఐటియు జిల్లా ప్రథమ మహాసభకు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అరకువేలి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ప్రభుదాస్ జి.భగత్రం సిఐటియు మండల నాయ కులు మగ్గన్న సింహాద్రి గోకుల్ అంజలి చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సాయపడదాం : మండల విద్యాశాఖాధికారి

**నక్కపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



దివ్యాంగ విద్యార్థులకు ప్రతీ ఒక్కరూ తగిన చేయూతనందించాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి డివిడి ప్రసాద్ అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలువురు దివ్యాంగ విద్యార్థులకు వీల్‌చైర్లతో పాటు వినికిడి యంత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, దివ్యాంగుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించి వారికి ఆత్మస్థైర్యం, భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. సాధారణ విద్యార్థులు వలే వీరు కూడా నేటి సమాజంలో అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిత ప్రత్యేక ఉపాధ్యాయుడు పి.సిహెచ్.వి.ఎన్.మూర్తి మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ఉపకారవేతనాలతో పాటు, సహాయ భత్యం, రవాణా భత్యం వంటివి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సీ. సిబ్బంది ఝాన్సీ, శేఖర్, అప్పలనాయుడు, గంగేశ్వరరావు, జ్యోతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## వైటిసి కార్మికులకు జీతాలు చెల్లించాలి : సిఐటియు

**చింతపల్లి డిసెంబరు 3 ప్రభాతవార్త**



11 నెలలుగా చేసిన పనికి జీతాలు రాక ప్రస్తుతం పని లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వైటిసిలో పనిచేస్తున్న కార్మికులు ఆందోళన చెందుతున్నారని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శనివారం చింతపల్లి వైటిసిలో పని చేస్తున్న కార్మికులు మండల సిఐటియు కార్యదర్శి వేములపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కమిటీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, చింతపల్లి, అరుకు, పెదబయలు వేపగుంట, ప్రాంతాలలో వేల కోట్లతో ఖర్చుపెట్టి యూత్ ట్రైనింగ్ సెంటర్లు పెట్టడం జరిగిందని ఆ ట్రైనింగ్ సెంటర్లు సంరక్షణ కోసం నెలకు రూ.10,000 క్రింద ఒక కార్మికుడికి జీతం ఇస్తూ వర్కర్లుగా నియమించుకున్నారని 4 వైటీసీలలో 26 మంది పనిచేస్తున్నారని, అయితే బడ్జెట్ లేదనే నెపంతో ఐటిడిఏ పిఓ కష్టపడి పని చేసిన 11 నెలలు పనికి బకాయి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. మీకు జీతాలు ఎప్పుడు ఇస్తే అప్పుడు పనిలోకి రావాలని అంతవరకు రావద్దని పిఓ చెప్పడం అర్థరహితమని పనిచేసిన కాలానికి 11 నెలల బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. లేదంటే ఐటీడీఏ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వైటిసి కార్మికులు, సత్యవేణి, నాగమణి, సీత, లక్ష్మి, వాచ్‌మెన్లు, మల్లేశ్వరరావు రామకృష్ణ పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

**దేవీపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



దేవీపట్నం మండలంలోని పెద్ద భీంపల్లి గ్రామంలో స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వంతల రాజేశ్వరి దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్ రెడ్డికి ప్రజలకు మంచి జరిగే విధంగా బుద్ధి ప్రసాదించాలని స్వామిని వేడుకున్నామన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ఆయురారోగ్యాలు ఉండాలని ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులు మరి చెట్ల బుజ్జి (వెంకటేశ్వరరావు), మండల ప్రధాన కార్యదర్శి మట్ట మోహన్ బాబా, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గొల్ల చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి సవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి రంజిత్ కుమార్, అరకు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి ముచ్చు నాగేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధికార ప్రతినిధి దారావు సత్యనారాయణ, నియోజకవర్గ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కారం శేషాయమ్మ, సర్పంచ్ రోజా మణి, మండల తెలుగు యువత అధ్యక్షులు అంక హరిబాబు, ఈశ్వర శివాజి, పెంటారావు, కొమ్ముల శ్రీను, దివ్య శ్వర రావు, కడారి సూరిబాబు, బట్టు బుజ్జి, గట్టు మల్లన్న, గేదెల వీర వెంకట సత్యనారాయణ, నేనిక సత్యవతి వీరభద్రరావు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**రంపచోడవరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



సత్యసాయి మంచినీటి పథకంలో పనిచేసే కార్మికులు పెండింగ్‌లో ఉన్న 11 నెలల వేతనాలు చెల్లించాలని రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట చేస్తున్న దీక్షలు శనివారం 10వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమానికి మద్దతుగా అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి సిహెచ్ శివరామకృష్ణ పాల్గొని వారికి సంఘీభావం తెలియచేసి వారి సమస్యలను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి వారికి న్యాయం జరిగేలా చేస్తామని తెలియచేశారు.

## జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు

### రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**అడ్డతీగల, డిసెంబరు3, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం వేటమామిడి సచివాలయం పరిధిలో మిట్టపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధనలక్ష్మి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో దాదాపు అన్ని హామీలను నెరవేర్చామని అందుకే ధైర్యంగా గడపగడపకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి ముంగిటకు కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, వేటమామిడి, సర్పంచ్ మడకం రాజమ్మ, బొడ్లంక సర్పంచ్ బోనం రామ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్మాల ప్రసాద్, కార్యకర్తలు అభిమానులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**యలమంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు ఎలా భవిత పాఠశాల యందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ బోదుపు గోవిందు పాల్గొన్నారు. గోవింద మాట్లాడుతూ దివ్యాంగుల మేధా సంపతి ఏదో ఒక రంగంలో సాధించి ఉంటారని దానికి ఉదాహరణ పాఠ్యాంశాలుగా దియాంగుడైన స్టీఫెన్ హాకింగ్ గురించి సెకండరీ ఎడ్యుకేషన్లో ఉంటుందని తెలిపారు. దివ్యాంగులుగా తమ పిల్లలు ఉన్నారనే భావనతో చింతించవద్దని ప్రభుత్వం అన్ని విధాల వారిని ఆదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిల్లు, వీల్ చైర్లు వినికిడి పరి కరాలను అందించారు. వివిధ సంస్కృతి కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లు అందజేశారు. ఎంఈఓ విశ్వనాథ్, రైల్వే స్టేషన్ రోడ్ పాఠశాల ఉపాధ్యాయుని నాయకులు విశ్వేశ్వరరావు రుక్మిణిపురం సర్పంచ్ రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు, కవిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ప్రారంభం

**యలమంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో తురంగలపాలెం గ్రామంలో సుమారు రూ.15 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ పథకాన్ని శనివారం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ప్రారంభించారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ శాఖ రక్షణ మంచినీటి పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే తరంగలపాలెం గ్రామంలో ప్రతి ఇంటికి మంచి నీటిని సరఫరా చేసే విధంగా కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు పడుతున్న మంచినీటి కష్టాలను చూసి మంచి నీటి కోసం ఎవరు ఇబ్బందిగా పడకూడదనే ఉద్దేశంతో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటిని ఇచ్చే విధంగా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు గ్రామ సర్పంచ్ చందకశాంతి శంకర్రావు, నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన వెబ్ డెవలప్‌మెంట్ వర్క్ షాప్

**మాధవధార, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజుల నుండి జరుగుతున్న వెబ్ డెవలప్మెంట్ యూజింగ్ పైథాన్ అండ్ యూజింగ్ జాంగో వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. సీతం కాలేజ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ కార్పొరేషన్ మధ్య ఉన్న ఒప్పందం మేరకు ఈ వర్క్ షాప్‌ని సీతం కాలేజ్‌లో నిర్వహించారు. శిక్షకులు శ్రీకన్య, సంతోష్ వెబ్ పేజ్‌ని ఎలా తయారు చెయ్యాలో ఈ వారం రోజుల పరిధిలో విద్యార్థులకు బోధించారు. శిక్షకులు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ఇతర నైపుణ్యాల అభివృద్ధికి సీతం మేనేజ్ మెంట్ కృషి చేస్తున్నారని తెలియజేశారు. సీతం మేనేజ్ మెంట్ శిక్షకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఏ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలు జయప్రదం చేయండి : సీఐటీయూ పిలుపు

**హుకుంపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 20, 21న జరగనున్న సిఐటియు మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ స్థానిక ఉద్యోగులు, కార్మికులతో కలిసి సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మండల వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ కంపెనీలు ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ ఓ.పీ.ఎస్ విధానం అమలు చేయాలని, పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. జరగనున్న సభకు కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గిరి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సొంటేన హైమవతి, కార్మికులు, ఉద్యోగులు వాసు, శ్రీను, కొండలరావు, ప్రసాద్, రాజాంనాయుడు, పోతురాజు నాయుడు, శ్రీదేవి, శాంతి, చిన్నారావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఇదేం ఖర్మలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, డిసెంబర్3, ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం అరకు పంచాయితీ కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరకు గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అవలంభిస్తున్న అసమర్ద పాలన విధానాలను వివరిస్తూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు, మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అరమ మాజీ సర్పంచ్ సుబ్బారావు, కండ్రుమ్ మాజీ సర్పంచ్ కొర్ర ఆనందరావు, పిఏసిఎ, తదితరులు టీడీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు, పాల్గొన్నారు.

## రిప్రోస్ సెల్ లైఫ్ తనిఖీ

**పీఎం పాలెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



డా.కె.విజయలక్ష్మి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం ఆధ్వర్యంలో డా.విజయలక్ష్మి శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి బృందంతో కలిసి రిప్రోస్ సెల్ లైఫ్ (ఆర్ట్ బ్యాంక్), శ్రీ క్లినిక్ ఆర్ట్ ఎల్-1, ఎడర్న్ ఐవిఎఫ్ సెంటర్ పీఎం పాలెంను తనిఖీ చేసి ఫెర్టిలిటీ సెంటర్‌కు అనువైన పరికరాలు, అర్హత కలిగిన డాక్టర్స్ ఉన్నారో లేదో అని తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, స్కానింగ్ సెంటర్, ల్యాబ్ మొదలగు వాటిని పరిశీలించి తగు సూచనలు చేశారు. పేదవారికి కూడా అవకాశం కల్పించాలని, ఫీజులు తగ్గించి తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ బృందంలో డా.గీతావందన, బి.ఉమావతి, బి.నాగేశ్వరరావు, ఎల్.వి.రమణి, కె.శివాజీ, మోనటరింగ్ కన్సల్టెంట్ పాల్గొన్నారు.



## డిఎంహెచ్‌వోగా డాక్టర్ జగదీశ్వరరావు

**మాధవధార, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్వో)గా సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ పి.జగదీశ్వరరావును నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం కె.కోటపాడు సీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు ఇక్కడ డీఎంహెచ్వోగా పనిచేసిన డాక్టర్ కె.విజయలక్ష్మిని గుంటూరు రీజనల్ ల్యాబ్‌కు బదిలీ చేశారు. మాధవధారకు చెందిన డాక్టర్ జగదీశ్వర్‌రావుకి ప్రజలు అభినందనలు తెలియజేశారు. అతను ఎంతోమందికి ఉచితంగా సేవలు అందించడం వలన అతను మరింత ఉన్నత స్థితికి వెళ్లాలని మాధవధార ప్రజలు కోరుకుంటున్నారు.

## పాపయ్యపాలెం లే అవుట్లను సందర్శించిన ఏఈ

**మాధవధార, డిసెంబర్ 3 ప్రభాతవార్త**





పాపయ్యపాలెం గృహ నిర్మాణ లే అవుట్లను శనివారం ఏఈ సందర్శించారు. జీవీఎంసీ 47 నుంచి 49 వార్డులకు సంబంధించిన లేఅవుట్లు 2075లో 1800 మంది పూర్తి చేశారన్నారు. ప్లింత్ లెవల్‌లో 51 ఇళ్లకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయని ఏఈ హౌసింగ్‌తో పాటు లే అవుట్ ఇన్‌ఛార్జి సౌకర్యాల కార్యదర్శులు హాజరయ్యారు.

## స్కూల్‌కి స్పోర్ట్స్ సామాగ్రి, ఫాన్స్ వితరణ

**భీమునిపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్‌లో వాసవి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కట్టమూరి పోతన శెట్టి, అతని సోదరులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కీర్తి శేషులు ఆనందం, సావిత్రమ్మ జ్ఞాపకార్థం స్కూల్‌కి స్పోర్ట్స్ సామాగ్రి, ఫాన్స్ వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సామాగ్రి అంతా సుమారు రూ.30 వేలతో కొనడం జరిగిందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పోతన శెట్టి కట్టమూరి మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వారా శరీరం మనసు ఉల్లాస భరితంగా, ఉత్సాహంగా ఉండడం ద్వారా చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి మాన సిక ప్రశాంతతకు ఆటలు ఎంతో దోహదపడతాయని ఆరోగ్యంగా మనం ఉండాలంటే ఆటలు ఆడుకోవాలని తెలియ చెప్పారు. గవర్నమెంట్ ఎన్నో మంచి సదుపాయాలను అందిస్తుందని ప్రతి దానిని వినియోగించుకొని శిఖరాలను చేరుకోవాలని తద్వారా పదిమందికి ఉపయోగపడే విధంగా మంచి పౌరులుగా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో టీ.డి.పి. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కె.ఎస్.ఆర్.కృష్ణారావు, పాపయ్య శెట్టి, ఆంజనేయులు, కె.వి.ఆర్ మూర్తి, (ఏడు కొండలు), కెవిఎస్ కృష్ణారావు, స్వామిజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి, పాఠశాల సిబ్బంది పీఈటి బైరాగి, వ్యాయామ ఉపాధ్యాయుని లక్ష్మి, వి.నాగభూషణం, బి.వెంకటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థి, గిరిజన సంఘాలకు ప్రవేశం కల్పించాలి

### గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

**అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థి, గిరిజన సంఘాలకు ప్రవేశాన్ని కల్పించాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థి, గిరిజన సంఘాలను సంక్షేమ హాస్టల్‌లో ప్రవేశం నిషేధాన్ని ఎత్తివేయ్యాలని డిమాండ్ చేశారు. బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం జారీచేసిన జీఓ 52 రద్దు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఏజెన్సీ వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని గిరిజన సంఘం పిలుపునిచ్చిందన్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో మౌళిక సదుపాయాల లేవని, పలువురు విద్యార్థులు ఇటీవల వైద్యం అందక మరణించారని, విద్యార్థుల సమస్యలు బయట పెట్టే విద్యార్థి, గిరిజన సంఘాలను హాస్టల్స్‌లో ప్రవేశించకుండా నిషేధాన్ని విధించడం భావ్యం కాదన్నారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో ఆరోగ్య కార్య కర్తలు నియమించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థికి హత్య చేసిన దిక్కు లేదని ఏజెన్సీ హాస్టల్లో రోజు అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలిపారు. ఇటీవల విద్యార్థులు అనారోగ్యంతో తరుచుగా మరణిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మికి లను గిరిజన జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం ఇచ్చిన జీఓ 52ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం మండల కార్య దర్శి పి.రామన్న ఎస్.నాగేంద్ర పాల్గొన్నారు.

## ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులతో జేసీఎల్ సమక్షంలో చర్చలు

**భీమునిపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



మాజీ మంత్రి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాసంలో చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యా చరణ కమిటీ నాయకులతో జేసీఎల్ సమక్షంలో చర్చలు జరిగాయి. ఈ నెలఖరు లోపు కార్మికులకు ఇవ్వవలసిన గ్రాడ్యూటీ, డిసెంబర్ 31లోపు ఇస్తానని, అలాగే స్టాఫ్ పిక్సెడ్ డిపాజిట్, ఫిబ్రవరి లెస్ట్‌కి, స్టాఫ్ గ్రాడ్యూటీ మార్చ్ నెలాఖరుకి, పీజీ. పి.ఎఫ్. పీఎఫ్ పేమెంట్స్ 1 నెలలోపు క్లియర్ చేస్తానని, అప్రెంటిస్ కార్మికులకు వారి పని చేశారో లేదో యూనియన్ లీడర్స్‌తో మాట్లాడి వారిని గుర్తించి వారికి కూడ పేమెంట్స్ క్లియర్ చేస్తామని చెప్పారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.5వేలు నష్టపరిహారం చెల్లిస్తామని యజమాని ప్రతినిధి లలిత మోహన్ లిఖిత పూర్వకంగా వ్రాసి జేసీఎల్ ఎం.రామారావు సమక్షంలో మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి అందచేశారు. అలాగే జనవరి మొదటివారంలో మళ్ళీ సమావేశం అవుదామని ఈ లోగా కార్మికుల బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ఆదేశించారు. నాయకులు చిల్ల వెంకటరమణ జీరు వెంకటరెడ్డి, మునకాల ఆది నారాయణ, చిల్ల గణేష్ రెడ్డి, అల్లు బాబురావు, చిల్లరామ్ పైడయ్య, సాడీ అచ్చారావు, మద్దిల దేవుళ్లు, కోయ్యి సూరి గురువులు, సరగడ సూరిబాబు, సరగడ శ్రీరామ్ మూర్తి, నరవా రామారావు పాల్గొన్నారు.

### ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించిన

## భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

**భీమునిపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గ పరిధి భీమిలి రూరల్ మండలం బి.అన్నవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించిన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితో పాటు భీమిలి రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ డిఏన్ రాజు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి గోడి అరుణ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గాడు అప్పలనాయుడు ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస పద్మనాభ మండల పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమణ సరగడ అప్పారావు, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి సోడిపల్లి నారాయణరావు, నాగోతి సూర్యప్రకాష్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పతివాడ రాంబాబు బడిగంట నీలకంఠం నియోజకవర్గ వాణిద్య విభాగ అధ్యక్షులు తాట్రాజ్ అప్పారావు సోడిపిల్లి జయ శంకర్ సాయి నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు యూనిట్ ఇన్‌చార్జిలు బూత్ ఇన్‌చార్జిలు తదితర పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీతో అవంతి అవగాహన ఒప్పందం

**భీమునిపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**




అవంతి విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ చదువు తున్న విద్యార్థులకు సాంకేతిక అన్వేషణ, శిక్షణలు, ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్ భాగ స్వామ్యాల పై సహకారం కోసం, విద్యార్థులకు వివిధ పరస్పర ప్రయోజనకరమైన రంగాలలో స్టార్టప్‌లకు నిధుల మద్దతు ఇచ్చేందుకు అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం జరిగినట్లు కళాశాల డైరెక్టర్ డా.ఏ.చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ అవగాహన ఒప్పందంపై అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి డైరెక్టర్ డా.ఏ.చంద్రశేఖర్, ఆంధ్ర ప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ నుండి సిఈఓ అనిల్ కుమార్ టెంటు సంతకాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ డా.బిజయ్‌కుమార్ సాహు, అవంతి కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్లేస్‌మెంట్ డీన్ డా.టి.శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ విజయంలో అవంతి సిబ్బందికి కళాశాల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల సెక్రటరీ డా.ప్రియాంక, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్ అభినందలు తెలియజేశారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా చేరాలి

**యలమంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ఓటు రాజ్యాంగం మనకిచ్చిన హక్కు అని ఓటర్‌గా నమోదుగా చేసుకోవడం, ఓటుని సక్రమంగా వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని, కాబట్టి 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవలసినదిగా యలమంచిలి ఎమ్మార్వో రాణి అమ్మాజీ శనివారం యువతకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని, ఏడాదిలో నాలుగు పర్యాయాలు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని అన్నారు. ఫారం. 6 ద్వారానే గాక ఆన్ లైన్ పోర్టల్ ద్వారా సులువుగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశాలున్నాయన్నారు. ఈ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమమే గాక బి.ఎల్.ఓలు ఇంటింటికి తిరిగి అర్హులను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఓటరుగా నమోదుకు యువ ఓటర్లున్నారని, ఎలక్టరల్ లిటరసి క్లబ్‌లు, పాఠశాల, కళాశాల అంబాసిడర్లు ఓటరు శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతకు ఇప్పటి నుండే ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రేరణ కలిగించాలన్నారు. అలాగే బి.ఎల్.ఓలు ప్రతి పోలింగ్ కేంద్రంలో అర్హులైన యువ ఓటర్లను దివ్యాంగ, ట్రాన్స్ జెండర్ ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని సూచించారు. బి.ఎల్. ఓ. తప్పనిసరిగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.

### చట్టాలు సక్రమంగా అమలు చేయకపోవడంతోనే...

# మహిళలు, చిన్నారులపై అధికమవుతున్న లైంగిక వేధింపులు

### మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



దేశంలో చట్టాలు సక్రమంగా అమలు చేయకపోవడం వల్లే, మహిళలు,చిన్నారులపై లైంగిక వేధింపులు అధికమవుతున్నాయని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ ఆందోళన వ్యక్తంచేశారు. శనివారం నగరంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న విశాఖలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు వివరించారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. రోజురోజుకి లైంగిక వేధింపులు, దాడులు పెరగడం పట్ల విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు చట్టాలను పటిష్ఠంగా అమలుచేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చటద్దాలు అమలు సక్రమ ంగా లేకపోవడం వల్లే దోషులకు భయం లేకుండా పోయిందన్నారు. ఫలితంగా దేశ వ్యాప్తంగా మహిళలు, చిన్నాంరులపై లైంగిప వేధింపులు, దాడులు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియామకం చేసిన అనేక రకాల కమిషన్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయని విమర్శించారు. ఆయా కమిషన్లు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి, పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. కమిషన్లు నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. గత 23 సంవత్సరాలుగా తాము ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వెల్లడించారు. ప్రజా హక్కులను వారికి తెలియజేసేందుకు అనేక ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రజలకు తమ హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నప్పుడే వారి హక్కులకు భంగం కలగకుండా కాపాడుకోగలమని ఆయన వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను అమలుచేస్తున్న మోడీ సర్కార్

### సీఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు కనకారావు

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని సీఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు కనకారావు మండి పడ్డారు. కేంద్రం అమలు చేస్తున్న ప్రజా, కార్మిక, పారిశ్రామిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ పోరాటానికి సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం విజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేయాల్సిన సమయం అసన్నమైందన్నారు. ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సదస్సుకు హాజరైన కార్మిక నేతలు ఆ సదస్సులో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను విలేకర్ల సమావేశంలో ఆయన తెలియజేశారు. ఈ కార్మిక సదస్సు దృష్టికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, పారిశ్రామిక విధానాలను తీసుకెళ్లామన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి దేశంలోని కోట్లాది మంది కార్మికుల హక్కులను కాలరాసేందుకు మోడీ సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తూ ప్రయివేటు సెక్టార్‌ను ప్రోత్సహించడంపై తీవ్ర ఆగ్రహం వెల్లబుచ్చారు. ఈ విధానాలతో భవిష్యత్‌లో దేశ పారిశ్రామిక అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు దాసరి సురేష్ బాబు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు జరగాలంటే చంద్రన్న రావాలి : వంగలపూడి అనిత

నక్కపల్లి,డిసెంబర్3,ప్రభాతవార్త



ఈ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గపు పాలన గురించి ప్రజలకు మంచి రోజులు రావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వస్తేనే సాధ్యమవుతుందని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. శనివారం మండలంలోని అమలాపురం గ్రామంలో " ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మీ ఆడ పడుచు అనితమ్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర యంలో ప్రారంభమైన ఈకార్యక్రమం ఇంటింటికి వెళ్లిన అనిత అక్కడున్న మహిళలతో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వాటి వలన పొందుతున్న లాభాలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అభివృద్ధిలో కుంటుపడుతున్న రాష్ట్ర పరిస్థితిని వివరించారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ, ఈ ముఖ్యమంత్రిని గద్దె దించేంత వరకు ఏ ఒక్కరూ నిద్రపోవద్దని పిలుపు నిచ్చారు. ప్రజలు పూర్తి స్థాయిలో ఆలోచించాలని, చంద్రబాబునాయుడు పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారు. జగనన్న పాలనలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు తెలుసుకోవాలని, ఒకరు 10మంది కి చెప్పాలని అన్నారు. జిల్లా, మండల పార్టీ నాయకులు లాలం కాశీ నాయుడు, గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, ఎరిపల్లి అప్పలరాజు, చినబ్బాయి, అయినంపూడి అప్పల రాజు, పెదిరెడ్డి శ్రీను,రమేష్, కొంద్రకాసులు, గింజాల శ్రీనుతో పాటు టీడీపీ నాయకులు ఉన్నారు.



# ఘనంగా సింహాద్రి అప్పన్న ఆలయ ప్రతిష్ఠ



నక్కపల్లి,డిసెంబర్3,ప్రభాతవార్త

మండలంలోని గుల్లిపాడు శివారు జానకయ్యమ్మపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సింహాద్రి అప్పన్న నూతన ఆలయ ప్రతిష్ట ఘనంగా శనివారం జరిగింది. ఈసందర భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసంరామకృష్ణ సింహాద్రి అప్పన్నను దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు దర్శించుకున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు హాజరై దర్శించుకున్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

నక్కపల్లి/ఎస్.రాయవరం,డిసెంబర్3,ప్రభాతవార్త




ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎస్.రాయవరం గోకులపాడు ఎంపియుపి స్కూల్లో శనివారం దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం దివ్యాంగులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎంఈఓ ఏ.ఎస్.ఎస్ఏఎన్‌మూర్తి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మూర్తి మాట్లాడుతూ, దివ్యాంగుల్లో ప్రతిభను, సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు లావణ్య, ఉపాధ్యాయులు ఎలిజిబిత్, కె.పరదేశిలు ఉన్నారు. ఇదిలా ఉండగా నక్కపల్లి మండలం గొడిచర్ల స్కూల్లో ప్రధానోపాధ్యాయులు షేక్ యాస్‌జిన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో దివ్యాంగులు నిర్వహించిన వివిధ పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ప్రసాదరావు తదితరులు ఉన్నారు.




# ఘంటసాల శతజయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

యలమంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

నేడు యలమంచిలి పట్టణంలో ఘంటసాల శతజయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామాకుమారి, ఎంపీపీ బోధపు గోవింద్, వైస్ చైర్మన్ గుప్త, నాగేశ్వరరావు పాల్గొంటున్నారని, శత జయంతి ఉత్సవాలలో ఘంటసాల అభిమానులు, సంగీత ప్రియులు పాల్గొనాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు. ఘంటసాల శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జూనియర్, సీనియర్స్ విభాగాల్లో పాటల పోటీలు నిర్వహిస్తున్నామని, అదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుందని ఆదివారం సాయంత్రం జబర్దస్త్ టీంచే వినోద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఘంటసాల స్వరమాధురి ఆర్కెస్ట్రా ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఘంటసాల అభిమానులు, సంగీత ప్రియులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నేడు ట్రైలర్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు సమావేశం

యలమంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

నేడు యలమంచిలి పట్టణంలో యలమంచిలి మండల ట్రైలర్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు వియ్యపు సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి యలమంచిలి మండలం ట్రైలర్ కోపరేటివ్ సభ్యులందరూ పాల్గొనవలసిందిగా ఈ సమావేశంలో ముఖ్యంగా భవిష్యత్తులో సొసైటీ ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాల గురించి నిర్ణయించడం జరుగుతుందని తెలియజేశారు. సమావేశం యలమంచిలి మెయిన్ రోడ్ లో గల పివి కాంప్లెక్స్ వద్ద నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# దుర్గమ్మ గుడికి భవానీ భక్తుల పాదయాత్ర

భీమునిపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



భీమునిపట్నం నుంచి దుర్గమ్మను దర్శించుకోవడానికి శనివారం కొంత మంది భవానీ భక్తులు కనీసం 379 కి.మీ. పాదయాత్ర చేసుకుంటూ విజయవాడ బయలుదేరారు. ఈ పాదయాత్రలో తుపాకుల నర్సింగరావు, గాడు సురేష్, కిలారి శంకర్ తదితరులు ఉన్నారు.

# వాలంటీర్‌ను అభినందించిన కుటుంబ సభ్యులు

నక్కపల్లి,డిసెంబర్3,ప్రభాతవార్త





అనారోగ్యంతో దూర ప్రాంతంలో చికిత్స పొందుతున్న ఇరువురు ఫించన్ దారులకు ఉన్న చోటకు వెళ్లి ఫించన్‌లను సకాలంలో అందజేసిన ఆ వాలంటీర్‌లను కుటుంబ సభ్యులు, సర్పంచ్‌లు అభినందిస్తున్నారు. నక్కపల్లికి చెందిన సాదనాల సీతరత్నం, కాళ్లు విరిగి విశాఖలో ఉంటున్నారు. వారికి వాలంటీర్ నూకరాజు, విశాఖవెళ్లి ఫించన్ అందజేశారు. అదేవిధంగా డిఎల్‌పురానికి చెందిన పక్కుర్తి అప్పారావు కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు అల్లు శ్రీను ఆస్పత్రికి వెళ్లి ఫించన్ అందజేశారు. వీరిని సర్పంచ్‌లు కిల్లాడ కృష్ణ, నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, కార్యదర్శులు పి.వి.పి.రాజశేఖర్, నర్సింగరావులు అభినందించారు.

# మండల రెవెన్యూ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా నూకరాజు

ఎస్.రాయవరం,డిసెంబర్3,ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడుగా ఆర్లెనూకరాజు, ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో జిల్లా సంఘం ఆదేశాల మేరకు ఈ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎం.జోగా, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఎస్.అప్పారావు, సహాయ కార్యదర్శిగా ఈ. సాంబశివరావు, కోశాధికారిగా బి.రాజు, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ పెంటయ్య, ఎం.శ్రీను, జిల్లా కమిటీ సభ్యులుగా సిహెచ్ సూరిబాబు, డివిజన్ కమిటీ సభ్యుడుగా బి.గోపి ఎన్నికయ్యారు. రెవెన్యూ కార్యదర్శుల సమస్యలపై కలసికట్టుగా పనిచేద్దామనితీర్మాణం చేశారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహాశీల్దార్

నక్కపల్లి,డిసెంబర్3,ప్రభాతవార్త



ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు, తొలగింపు, ఓటర్ అనుసంధానం, ప్రతే ్యక కార్యక్రమాన్ని తహాశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి పరిశీలించారు. నమోదైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఇంటింటికి వెళ్లి నమోదు చేయించాలని ఆదేశించారు. మండలంలోని చినతీనార్ల, పెదతీనార్ల, జానకయ్యపేట గ్రామాల్లో ఆయన పరిశీలించారు. ఎన్నికల డిటి తాతాచార్యులు, విఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబు, బంగారిపాప, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో ఒత్తిడి నియంత్రణ శిబిరం

విశాఖపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వేలోని వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో నగరంలోని ఆశీర్వాద్ కళ్యాణ మండపంలో ఒత్తిడి, ఆందోళనను అధిగమించేందుకు, ఒత్తిడి నియంత్రణపై అవగాహన శిబిరం జైన గురువు ఆచార్య అరవింద్ మునీ సమక్షంలో జరిగింది. ఉదయం 7గం. నుంచి 10 గం. వరకు మూడు బ్యాచ్‌లుగా జరిగిన ఈ శిబిరంలో రైల్వే అధికారులు, ఫ్రంట్ లైన్ సిబ్బంది, లోకో పైలట్లు, కళాశాలలోని మల్టీ డిసిప్లినరీ ట్రైనింగ్ సెంటర్‌లోని ట్రైనీలు పాల్గొన్నారు. రైల్వే ఉద్యోగులు తమ ఉద్యోగాలలో రాణించడానికి ఒత్తిడి నుంచి ఎలా ఉపశమనం పొందాలనే దానిపై మార్గనిర్దేశం చేసే లక్ష్యంతో వర్క్‌షాప్‌లో మోటివేషనల్ స్పీకర్ అరవింద్ ముని ప్రసంగించారు. విద్యార్థులను ఉద్దేశించి జైన్ గురువు మాట్లాడుతూ ఆందోళన అనేది మానవ స్వభావంలో ఒక భాగమని, అయితే దానిని ఎలా అధిగమించాలో తెలుసుకోవడం ముఖ్యమన్నారు. చాలా మంది వ్యక్తులు మార్పులు, సవాళ్లను ఎదుర్కొవడం, అలాంటి వైవిధ్యాలను ఎదుర్కొవడం కష్టంగా భావిస్తారు. అందువల్ల ఇది ఒత్తిడి, ఆందోళన, ఉద్రిక్తతకు దారి తీస్తుందని ధ్యాన సాధన ఒక్కటే మార్గమని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఎం అనూప్ సత్పతి మాట్లాడుతూ హానికరమైన ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఒత్తిడి నియంత్రణ అవసరమన్నారు. కొంత ఒత్తిడిని నివారించలేమని, కానీ అనవసరమైన ఒత్తిడిని తొలగించుకోవచ్చని ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెరుగైన జీవితాన్ని గడపడానికి ఒత్తిడి నియంత్రణ పద్ధతులను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఓ ఆర్‌డబ్ల్యుడబ్ల్యుఓ ప్రెసిడెంట్ పారిజాత సత్పతి, ఏడిఆర్ఎం (ఇన్‌ఫ్రా), సుధీర్ గుప్తా, ఏడిఆర్ఎం (ఆపరేషన్‌స) మనోజ్‌కుమార్ సాహూ, సీనియర్ డివిజినల్ పర్సనల్ ఆఫీసర్ ఆర్ఎన్ఎ పరిదా, ఈసీఓ ఆర్‌డబ్ల్యుడబ్ల్యుఓ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# నేవీ డేకు నగరం ముస్తాబు

7వ పేజీ తరువాయి

రాష్ట్రపతి రాత్రి 7.40 గంటలకు ఐఎన్ఎస్ దేగాకు చేరుకుంటారు. 8 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమవుతారు. రాష్ట్రపతికి గవర్నర్ వీడ్కోలు పలికిన తర్వాత 8.30 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ వెళ్తారు. కాగా, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి ఆజయ్‌భట్ కూడా రాష్ట్రపతితో కలిసి నావికాదళ దినోత్సవంలో పాల్గొంటారు. ఆయన రాత్రి 8 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళనున్నారు.

## రాష్ట్రపతి పర్యటనకు పటిష్ఠ భద్రత

7వ పేజీ తరువాయి

పర్యటన నిమిత్తం గత రెండు రోజులు, డావైవిఎస్ మూర్తి ఆడిటోరియం నందు బ్రీఫింగ్ నిర్వహించారు. ఆర్మడ్ రిజర్వు సిబ్బందితో పికెట్స్, గార్డులను, చెక్‌పోస్టులను, రోప్ పార్టీలతో నగరమంతా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. గత వారం రోజులుగా బాంబు డిస్పోజల్ సిబ్బంది, ఎస్‌సి ఆర్‌ఓపి స్నిఫర్ డాగ్ స్వాడ్లు, బాంబు స్వాడ్లతో నగరమంతా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఎంటి (మోటార్ ట్రాన్స్‌పోర్ట్) సిబ్బందిని కాన్వాయ్‌లకు, విఐపి వాహనాలకు వినియోగించారు. స్పెషల్ ఫోర్సస్ (గ్రేహౌండ్స్, ఏపిఎస్‌పి అక్టోపస్) సిబ్బందిని ఏరియా డామినేషన్, ఎమర్జెన్సీ టీంలు, క్విక్ రియాక్షన్ టీంలతో అత్యవసర పరిస్థితులకు గాను అప్రమత్తమై ఉన్నారు. కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో సమర్థవంతంగా కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయాలు జరగకుండా ముఖ్య జంక్షన్‌ల వద్ద స్థానిక అధికారులను నియమించి, ట్రాఫిక్ సిబ్బందితో సభ జరిగే ప్రాంతం, విఐపిలు పర్యటించే ప్రాంతాల్లో నేవీ డేకు వచ్చే వాహనాలను నగర ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రించుటకు ఏర్పాట్లు చేశారు. లా అండ్ ఆర్డర్ సిబ్బందితో ఎయిర్పోర్ట్, ఐఎన్ఎస్ డేగ, ఐఎన్ఎస్ చోళ, విఐపిలు ప్రయాణించే రహదారుల వెంట నేవీ డే జరిగే వేదిక వద్ద బీచ్ రోడ్డు నందు ప్రజలు వీక్షించే ప్రాంతాలన్నీ, రూఫ్ టాప్ సెక్యూరిటీ గా బీచ్ రోడ్డు నందు గల ప్రతీ బిల్డింగ్‌పై నగరంలోని ఇతర ముఖ్య ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు చేసి నిరంతరం నిఘాతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. క్రైమ్స్ డిసిపి జి.నాగన్న ఆధ్వర్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పర్యటన నేపథ్యంలో క్రైమ్స్ ఏసీపీ పెంటారావు నేతృత్వంలో గత ఐదు రోజులుగా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హోటల్స్, లాడ్జీలు, రిసార్టులు, గెస్ట్ హౌస్‌లలో తనిఖీలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి ప్రజలు నేవీడేకు వచ్చు అవకాశం ఉన్నందున ప్రజలు సిటీ ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని నేడు మధ్యాహ్నం 2 గం.లు నుంచి రాత్రి 9 గం.ల వరకు నగర పోలీసులకు సహకరిస్తూ బీచ్ రోడ్డు నందు ప్రయాణం చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగర ప్రజలతో పాటూ, రాష్ట్ర నందలి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, రాష్ట్రపతి పర్యటన సజావుగా సాగేలా సుమారు 5,400 మంది అధికారులు, సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు.

# పరిశ్రమలను రాజకీయ కోణంలో చూడం

7వ పేజీ తరువాయి

ఎప్పుడైనా మా ప్రభుత్వం వెళ్ళిందా అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలను తాము రాజకీయ కోణంలోనే చూస్తే చంద్రబాబు ఏపీలో హెరిటేజ్ కంపెనీని నడిపించగలరా అని ఆయన ప్రశ ్నించారు. అలాగే తెలుగుదేశం పార్టీ అనుకూల పత్రికలు ఏపీలో ప్రింటింగ్ ప్రెస్‌లను నడపటం లేదా అలాగే చిట్‌ఫండ్ సంస్థలు కార్యకలాపాలను కొనసాగించడం లేదా ప్రభుత్వం వీటిపై కక్ష కట్టి ఉంటే ఇప్పటికీ ఇవి సజావుగా ఎలా నడుస్తునా ్నయని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలను తీసుకువచ్చి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని తద్వారా వేలాదిమందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన చేస్తుంటే, దీనిపై తప్పుడు కథనాలు వండి వడ్డించి ప్రజలను తప్పుతోపట్టిస్తున్న ఆ పత్రికలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. తప్పుడు రాతలతో ప్రజలను తప్పుదోవ పట్టించి చంద్రబాబు నాయుడుని తిరిగి అధికారంలోకి తేవడానికి ఈ రెండు పత్రికలు చేస్తున్న ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని, మళ్ళీ అధికారంలోకి రాలేని తెలుగుదేశం పార్టీని ఈ రెండు పత్రికలు ఎన్ని జాకీలు పెట్టి లేపినా సాధ్యం కాదని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. మైకు చేపట్టుకుని మాట్లాడలేని చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం కావాలని కోరుకోవడం దేనికి అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి గణనీయంగా ఉందని, భారతదేశ జిడిపి కన్నా రెండు శాతం అధికంగా ఏపనీ జిడిపి ఉందని అమర్నాథ్ వివరించారు. గడిచిన ఆరేడు నెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమలను ప్రారంభించామని, మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశామని సుదీర్ఘమైన సముద్రతీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వ్యూహరచన చేస్తోందని అమర్నాథ్ వెల్లడించారు. కాకినాడలో సుమారు వంద కోట్ల రూపాయలతో యాకరేజ్ పోర్టును అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలియజేశారు. దేశవ్యాప ్తంగా సాగుతున్న ఆక్వా ఎగుమతులలో 45శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పారి శ్రామిక ప్రణాళిక వాస్తవాలకు దగ్గరగా ఉందని అమర్నాథ్ చేప్తూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో మూడుసార్లు నిర్వహించిన పార్ట్నర్‌షిప్ సమ్మిట్లలో 16 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పుకున్నారు. వాస్తవానికి 34వేల రూపాయల పెట్టుబడులు మాత్రమే వచ్చాయని అమర్నాథ్ స్పష్టం చేశారు. అప్పట్లో వాస్తవాలు వెల్లడించలేని ఈ రెండు ప్రతికలు ఇప్పుడు రాష్ట్రం నుంచి లక్ష డబ్భై మూడు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి వెనక్కి వెళ్లిపోయాయన్న తప్పుడు కథనాలు సిరాతో రాస్తున్నాయా సారా తాగి రాస్తున్నాయని అమర్నాథ్ ప్రశ ్నించారు. రాష్ట్రానికి ఏ విధంగా పెట్టుబడులు తీసుకురావలని ఆలోచనలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉంటే, తాను ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు ఐటీ పరిశ్రమలను తీసుకువచ్చాను అందువలన ఇప్పుడు ప్రతి ఒక్క ఐటీ ఉద్యోగి తన పార్టీకి రాయితీ చెలి ్లంచాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కొద్దిరోజుల కిందట చంద్రబాబు తన ప్రసంగంలో ఇవి తనకు చివరి ఎన్నికలను చెప్పుకొని ప్రజల నుంచి సానుభూతి పొందాలనుకునేవాడు అది కాస్తా రివర్స్ కావడంతో ఇప్పుడు ఈ రాష్ట్రానికే చివరి ఎన్నికల అని చెప్పడం చూస్తూ ఉంటే చంద్రబాబు మతి చెదిరినట్టు అర్థం అవుతుందని ఆయన అన్నారు. ఇకనైనా చంద్రబాబు నాయుడు ప్రచారాలు మానుకోవాలని మంత్రి అమర్నాథ్ తీవ్రంగా హెచ్చరించారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్

అనకాపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని ప్రజలతో మాట్లాడుతూ వెంకుపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి ఆడారి రామ అప్పారావు, 11 సెంట్లు స్థలాన్ని ఇచ్చాడు ఈ 11సెంట్లు స్థలానికి వేరే చోట పట్టా ఇవ్వమని ఎమ్మార్వోకి మంత్రి అమర్నాథ్ ఆదేశాలు జారీ చేశారు. దానితో పాటు 19 లక్షల రూపాయలతో 40 కిలో లీటర్ల ఓవర్ హెచ్ ట్యాంకును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాపేటి వెంకటేష్ మలసాల కిషోర్ గున్నయ్య నాయుడు బొశెట్టి జగన్ అనకాపల్లి ఎమా ్మర్వో అనకాపల్లి ఎంపీడీవో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లంబసింగికి పర్యాటకుల తాకిడి

7వ పేజీ తరువాయి

కిలోమీటర్లు ఎత్తులో లంబసింగి ఉంటుంది. రెండు చిన్న కొండల మధ్య ఉండే లంబసింగి గిరిజన గ్రామంలో ఈ కొండ కొండలు మద్య నుంచి వచ్చే చల్లటి గాలులు వలన ఆ ప్రాంతంలో మేఘాలను ఉండకుండా చేస్తాయి. దీంతో ఆ ప్రదేశం అంతా చల్లటి వాతావరణంగా మారిపోతూ ఉంటుంది. లంబసింగి ప్రాంతంలో గుపంపులగా ఉంటే చెట్ల వలన తేమ ఎక్కువగా ఉండటంతో ప్రకృతి సమతూల్యత ఉంటుందని శాస్త్రవేత్తలు అభిప్రాయం. ప్రకృతి సమతూల్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చల్లగా అతిచల్లగా వాతావరణం ఉంటుందని చెబుతారు. సైబీరిన్స్ వేవ్స్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో దీనివలన వచ్చే గాలులు ఎక్కువ చలిగా ఉంటాయని సై ంటిస్టులు చెబుతుంటారు. ఈ ప్రదేశానికి వెళ్లి చూస్తే వింత వాతావరణం దర్శనం ఇస్తుంటుంది. లంబసింగికి ఇంత ప్రకృతి అహ్లాధకరమైన వాతావరణం రావడానికి ప్రకృతి సమతూల్యత వలనే సాధ్యం అయింది. చెరువులవేలం: లంబసింగికి మూడు కిలో మీటర్లు దూరంలో చెరువుల వేలం గ్రామం ఉంది. ఆ గ్రామం కొండపైకి ఎక్కితే అద్భుత అందాలు జియోగ్రాఫీ చానల్‌లో లేదా డిస్కవరీ చానల్స్‌లో చూసే విధంగా సాక్షాత్తు మన కల్లముందే కనిపించడం వింత అనుభూతికి గురౌతారు. గ్రాఫిక్స్ చేసినట్టుగా పాలసముద్రం అక్కడ సాక్షాత్కరించబడతాయి. మంచుమేగాలు తాకుతున్నట్టుగా కనిపించే చెరువులవేలం పర్యాటకులకు మరింత అనుభూతినిస్తుంది. ఈ చెరువుల వేలం గ్రామంలో కనిపించే పాలసముద్రం అందాల దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు ఆ గ్రామానికి ఉదయం మూడు, నాలుగు ంటలకే అక్కడకు చేరుకుంటారు. మంచు అందాలు పాలసముద్రం దృశ్యాలను ఆస్వాదించడానికి పర్యాటకులు బారులు తీరుతుంటారు. చెరువుల వేలం పాలసముద్రం చూడటానికి వచ్చే పర్యాటకులకు స్థానికంగా కొన్ని రీసార్ట్స్, హోటళ్లు ఉన్నా అవి చాలకపోవడంతో గుడారాలను సైతం అద్దెకు అందుబాటులో ఉంచుతుంటారు. మంచు మేఘాలు తాకుతున్నట్టుగా కనిపించే చెరువులవేలం పర్యాటకులను మరింతగా ఆకర్షిస్తుంది. కనుచూపు మేరలో కమ్ముకొని ఉన్న మంచు మేఘాలు మరింతగా పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. అంబసింగికి ఆరు కిలో మీటర్లు దూరంలో తాజంగి ఉంది. ఈ రిజర్వాయర్ చూడటానికి అంబసింగి వచ్చే పర్యాటకులు ఇక్కడకు ఖచ్చితంగా వచ్చి వెళతారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా జిప్‌వే పర్యాటక శాఖ ఏర్పాటు చేసింది. రిజర్వాయర్ ఒక చివరి నుంచి మరొక చివరి వరకూ జిప్ వే ఏర్పాటు చేయడంతో పర్యాటకులు జిప్‌వేలో పర్యాటకులు గాల్లో తేలుతూ సెల్ఫీలు తీసుకుంటూ గాల్లో విహరించేలా వింత అనుభూతిని పర్యాటక శాఖ ఇక్కడ ఏర్పాటు చేసింది.పర్యాటకులకు చెరువుల వేలంతో పాటు రిజర్వాయర్‌పై జిప్‌వే అదనపు అనుభూతిని ఇస్తుంది. అంతేకాకుండా పర్యాటకులను ఆకర్షించే విధంగా ధింసా నృత్యాలు కూడా ఏర్పాటు చేస్తూ పర్యాటకులు ఎంజాయ్ చేసేలా అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఉంటాయి. లంబసింగి గ్రామంలో వేసివిలో కూడా 20 డిగ్రీలు ఉష్ణోగ్రత దాటదంటే ఎంత శీతలంగా ఉంటుందో అర్ధ ం చేసుకోవచ్చు. లంబసింగి గ్రామాన్ని గతంలో అక్కడ స్థానికులు కొర్రబయలు గ్రామంగా కూడా పిలుస్తుంటారు. కొర్రబయలు పేరుతో పిలవడానికి ఒక దొంగకథ కూడా ఇక్కడ ప్రచారంలో ఉండేదని అంటుంటారు. శీతాకాలంలో అంటే ఈ సీజన్‌లో జీరో ఉష్ణోగ్రత కూడా నమోదు అయిన సందర్భాలు ఉన్నాయి. గతంలో లెక్కల ప్రకారం సుమారు మూడు వందల మంది ఉండే అంబసింగి గ్రామంలో వేలాది మంది పర్యాటకులు వచ్చివెళుతుంటారు. ఈ ప్రాంతంలో బోగీ పండగలా ప్రతీ రోజూ మంటలు వేసుకుంటూ చలికాగుతూ ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకులు స్థానికులు సేదతీర్చుకుంటారు. ఈ ప్రాంతంలో నిత్యం చలిమంటలు వేసుకుంటూ ఎక్కడి పడితే అక్కడే కనిపిస్తూ ఉంటారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెల వరకూ పర్యాటకులు లంబపసింగి వచ్చి వెళుతూ ఉంటారు. పర్యాటకులు సీజన్ అయిపోతే రాకపోకలు బంద్ చేయడంతో లంబసింగి గ్రామం బోసుపోతుంటుంది. లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరగడంతో ఉపాధి అవకాశాలు స్థానిక గిరిజనులకు వస్తున్నందున వలసలు తగ్గిపోయాయనే చెప్పాలి.

## దివ్యాంగ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు

చింతపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త



దివ్యాంగులని చిన్న చూపు చూడకుండా తల్లిదండ్రులు, సమాజం వారిని ప్రేమతో చూడాలని జడ్పీటిసి బాలయ్య, ఎంపిపి అనూషదేవి, దురియా పుష్పలత తెలిపారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సనసల ప్రసాద్ అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం శనివారం దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గత నెలలో పెద్ద ఎత్తున సదరన్ క్యాంపు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం వందల మంది దివ్యాంగులకు ఉపయోగపడిందని కొనియాడారు. ఈవిషయంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ అభిషేక్, స్థానిక ఎస్పీ శివ శంకర ప్రతాప్‌లు ఎంతో కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేశారు. జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపినాథ్, సీనియర్ ఉపాధ్యాయులు వీరభద్రం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు

చింతపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఈనెల 5 నుంచి 7 వరకు గ్రామ వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని స్థానిక ఎంపీడీవో రమేష్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బెన్నవరం పంచాయితీలో 2, చింతపల్లి పంచాయితీలో 1, కొత్తపాలెం-2 పంచాయితీలో 1 గ్రామ వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 8న దరఖాస్తుల పరిశీలన, 9న ఇంటర్వ్యూ, 12న ఎంపికైన అభ్యర్థికి తెలియజేయడం, 13న శిక్షణ, 14న ఎంపిక ధృవపత్రం అందజేయబడునని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేరుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 9న మ.2 గంటలకు ఇంటర్వ్యూకు తమ ధృవపత్రాలతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## తెదేపా నేత శంకర్రావుకి మాతృవియోగం

హుకుంపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త



హుకుంపేట మండలం రాప పంచాయితీ లిమిట్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ చెప్పలే శంకర్రావు తల్లి స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ శనివారం లీవిటి గ్రామాన్ని సందర్శించి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. మాజీ మంత్రి వెంట దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి మాజీ సర్పంచ్ వాసుదేవ్ నాయకులు తమకే నూకరాజు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో మానసిక ధైర్యం నింపాలి

హుకుంపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త



దివ్యాంగుల్లో మానసిక ధైర్యం నింపాలని స్థానిక ఎంఈఓ రామచంద్రరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని భవిత కేంద్రం వద్ద అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారుల సంరక్షణ ఓ సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. భవిత కేంద్రాల ద్వారా వారి సంక్షేమానికి విద్యాశాఖ ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి చిన్నతల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థి మృతికి కారకులు ఎవరు..?

పాడేరు, డిసెంబర్3, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులు మరణానికి కారకులెవరు? ప్రభుత్వ నిర్లక్ష్యమా లేక పాఠశాలల సిబ్బంది నిర్లక్ష్యమా? అంటూ గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు వెచ్చంగి నాని బాబు ప్రశ్నించారు. అల్లూరి జిల్లా పాడేరు ఏటిడబ్ల్యుఏ స్కూల్ డోకూల్లూరు బాలురు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి శుక్రవారం మరణించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. విద్యార్థిని మరణానికి ప్రభుత్వం, పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమేని శనివారం గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. ఎందుకంటే గత నెల నుండి అనేక పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మరణిస్తున్నా సరే పాఠశాల సిబ్బంది అజాగ్రత్తతో ఉన్నారని కావున ఈ పరిస్థితి నెలకొందన్నారు. గిరిజన ప్రాంతంలో ఎప్పుడు పాఠశాలల్లో గాని కళాశాలల్లో గాని మరణాలు జరిగినప్పుడు ప్రతిసారి గిరిజన విద్యార్థి సంఘంగా ప్రతి పాఠశాలకు ప్రతి కళాశాలకు ఒక హెల్త్ వాలంటీర్ని పెట్టమని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నామని అయినా సరే పాఠశాలలకు హెల్త్ వాలంటీర్ని ఎందుకు ప్రభుత్వం నియమించలేకపోతుందని హెల్త్ వాలంటీర్ని నియమించకపోవడం వల్లనే ఈ మరణాల సంఖ్య పెరుగుతుందని విద్యార్థి మరణం అంటే చులకనగా ఉందని, గిరిజన విద్యార్థుల మరణాల సంఖ్య పెరుగుతున్నా కనీసం పట్టించుకోని ఈ ప్రభుత్వం వైఎస్సీపీ ప్రాంతంలో ఒక స్కూల్‌కి ఒక హెల్త్ వాలంటీర్ని నియమించ లేకపోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వెచ్చంగి నాని బాబు కొర్ర డేవిడ్ రాజ్ రామకృష్ణ ప్రసాద్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 516 జాతీయ రహదారి నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూడాలి

పాడేరు, డిసెంబర్3,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు చింతపల్లి మండలం లమ్మసింగి గ్రామంలో ప్రజలు తమ గ్రామంలో ఇళ్ల మధ్యన ఎన్‌హెచ్ 516 జాతీయ రహదారి వెళ్తుందని అందుకు తగిన సర్వే నిర్వహించారని ఈ జాతీయ రహదారికి గ్రామ ప్రజల నివాస సముదాయాలపైన కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు కూడా ఉండగా వాటి విషయమై అధికారులు ఆలోచన చేసి సహాయం చెయ్యాలని శుక్రవారం స్పందన కార్యక్రమంలో మా గోడు వినిపించి చావని తెలిపారు. అనంతరం పాడేరు జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్యని కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఈ విషయమై స్పందించిన డా.గంగులయ్య గతంలో ఈ నేషనల్ హైవే 516 మూలన కులపాడు గ్రామంలో కూడా ఇదే సమస్య ఎదురయ్యిందని అయితే హైవే అథారిటీ అధికారులతో కలెక్టర్ చేత ఆ గ్రామ పర్యటన చేసి సమస్య తీర్చేలా ప్రయత్నాలు చేసేలా మాట్లాడమని త్వరలో మీ ఊరు సందర్శించి తగిన సహకారం సేకరణ చేసి అధికారులకు మా వంతుగా ప్రయత్నం చేస్తామని గంగులయ్య తెలిపారు. జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.గంగులయ్యతో పాటు చింతపల్లి మండల నాయకులు వాడకాని వినయ్, వాలంగి పురుష్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, మసాడి సింహాచలం, లంబసింగి గ్రామస్తులు మరగాడి గోపాల్, శ్రీనివాస్, హేమమాలిని, జయ హాజరయ్యారు.

## జీడి రామారావు తండ్రి మరణానికి సంతాపం తెలిపిన ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర

దేవీపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అల్లూరి సీతారామ జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామ పంచాయితీని ఆనుకుని ఉన్న ఆర్ అండ్ ఆర్ పెనికెలపాడు కాలనీ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా దేవీపట్నం మండలం వైఎస్సార్ యూత్ కన్వీనర్, శరభవరం, దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ నాయకులు జీడి రామారావు తండ్రి మరణ వార్త తెలియగానే ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వైఎస్సార్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌పార్టీ నాయకులు కలుం శ్రీనివాస్ దొర, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, శిరసం బొజ్జి దొర, పూనెం బాబూరావు, కారం గణేంద్ర దొర, తుర్రం మధు దొర, పేర నరసయ్య పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమాతో ఆర్థిక భరోసా

పద్మనాభం నవంబర్ 3 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మ నాభం ఎంపీపీ కే.రాంబాబు వైఎస్సార్ బీమాతో ఆర్థిక భరోసా వస్తుందని అన్నారు. మద్ది గ్రామంలో ఇటీవల అకాల మరణంతో కాళ్ల బంగారు నాయుడు కాళ్ల సన్యాసి రావు పోతల జోగి నాయుడు మృతి చెందారు. వీరి కుటుంబాలకు వైఎస్సార్ ఆర్థిక భరోసా కింద ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు మంజూరయ్యాయని తక్షణ సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల నగదును మద్ది గ్రామ సచివాలయంలో ఇవ్వడం జరిగిందని మిగిలిన నగదు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని చెప్పారు. మద్ది సచివాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మద్ది గ్రామ సర్పంచ్ బి.సత్యనారాయణ సెక్రెటరీ వి.రఘుపతిరావు నాయకులు బి.ఎర్నాయుడు మరణించిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్సను కలిసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చైర్ పర్సన్ సుభద్ర

పాడేరు, డిసెంబర్3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖమాత్యులు, గౌరవ పెద్దలు బొత్స సత్యనారాయణని పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగరావు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర శనివారం విజయనగరంలోని మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాకు బొత్స సత్యనారాయణ రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి గా వీరంతా మంత్రి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, కేడర్ పనితీరు, పార్టీ పటిష్టత గురించి మంత్రి బొత్స సత్యనారాయణకు భాగ్యలక్ష్మి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణని అల్లూరి సీతారామరాజు జిల్లాకు సాదరంగా ఆహ్వానించారు. బొత్సను కలిసిన వారిలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెవివిఎన్ మూర్తి ఉన్నారు.

## గిరిజన విద్యార్థులు మృతిపై సమగ్ర విచారణ నిర్వహించాలి: గిరిజన సంఘం డిమాండ్

పాడేరు, డిసెంబర్3, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులు తరుచుగా మృతి చెందడంపై సమగ్ర విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రభు త్వానికి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనరస డిమాండ్ చేశారు. పాడేరు మండలం డోకులూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థి సీదరి సూరిబాబు అనారోగ్యంతో నిన్న సాయంత్రం జి.మాడుగుల్లో ఇంటి వద్ద మరణించారన్నారు. అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న గిరిజన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించడానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోలేదని పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ తొలగించారన్నారు. ఆశమాల్లో ప్రాథమిక వైద్యం అందించే ప్రక్రియ కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని దీంతో విద్యార్థులు మృతి చెందుతున్నారని అప్పలనర్స అన్నారు. గత 20 రోజుల్లో పాడేరు మండలంలో విద్యనభ్యసించడానికి వచ్చిన ముగ్గురు గిరిజన విద్యార్థులు మృతి చెందినా ప్రభుత్వంలో కదలికలేదన్నారు. ఇది ప్రభుత్వ హత్య అని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను విద్యార్థి, గిరిజన సంఘాలు, సంస్థలు మీడియా ప్రతినిధులు ప్రవేశాన్ని నిషేధించి ఆశ్రమ పాఠశాలలన్నీ జైలు లాగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల లోపల గిరిజన విద్యార్థులకు పౌష్టికాహారంపై, అనారోగ్య సమస్య, విద్యాపరమైన సంస్థ పరిపాలనమైన తదితర విషయాలు బాహ్య ప్రపంచం తెలియకుండా గిరిజన సంక్షేమ పాఠశాలలో ఒక నియంతృతమైన పరిపాలనను రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తుంది. పాటశాలలో నిఘా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### అక్రమ అరెస్టుకు ఖండన

జిమాడుగుల్లో మృతి చెందిన డోక్లూరులో పదో తరగతి విద్యార్థి సీదరి సూరిబాబు కుటుంబానికి న్యాయం చేయాలని, సమగ్ర విచారణ నిర్వహించాలని అండగా నిలబడిన గిరిజన సంఘం జిల్లా నాయకుడు జగ్గం దొర దీనబందును జిమాడుగుల పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న, ఎండగడుతున్నా గిరిజన సంఘం నాయకుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో గిరిజన విద్యార్థుల తరఫున గిరిజన సంఘం ప్రశ్నించాడని నేరంగా పరిగణించడం, అక్రమంగా అరెస్ట్ చేయడం, అక్రమంగా నిర్బంధించడం మానవ హక్కులకు ఉల్లంఘనగానే భావిస్తున్నామని ప్రభుత్వ వైఖరిని ఖండించాలని గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి మహిళ యువజన సంఘాలు గ్రీన్ సంఘం పిలుపునిచ్చారు.

## జోష్ డాన్స్ అకాడమీచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శన

పీఎం పాలెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 4న సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శింపబడునని పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.



## ఇదేం ఖర్మపై అవగాహన

జి.మాడుగుల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడు గుల మండలం పెదలోచలి పంచాయితీకి చెందిన గ్రామం, సింధూగుల, సేవామిత్ర నియమించుట కొరకు ఆ గ్రామంలో లోచలి పంచాయితీ పార్టీ అధ్యక్షులు లోచలి మహేష్ ఆధ్వర్యంలో పర్యటన చేసి సేవామిత్ర వంతల శ్రీను నియమించారు. ఆ గ్రామంలో టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఇదేం ఖర్మ మన రాష్ట్రంపై అవగాహన కల్పించడం జరిగిందని వివరించామన్నారు. 2024 ఎన్నికలలో సైకిల్ గుర్తుకే ఓటు వెయ్యాలని మన నియోజకవర్గం బాగుపడాలన్న నియోజకవర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరిని గెలిపించాలని ఆ ఆ గ్రామస్తులకు వివరించామన్నారు. మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ ఐటీడీపి ఇన్‌చార్జి వంతల, శ్రీను గెమ్మెలి చిరంజీవి గెమ్మెలి కొండలరావు రామారావు, నాగేశ్వరావు, పార్వతి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును ఖండించాలి

### అరెస్ట్ చేసిన గిరిజన సంఘ మండల కార్యదర్శి జగ్గందొర దీనబంధును వెంటనే విడుదల చేయాలి

జి.మాడుగుల, డిసెంబర్ 3 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం పీజీ మాడుగుల గ్రామంలో సీదారి సూరిబాబు అనే వ్యక్తి పాడేరు మండలం డోక్లూరు జిటిడబ్ల్యు పాఠశాలలో చదువుతూ అనారోగ్యం కారణంగా ఉపాధ్యాయులు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా ఊరికి పంపించడం వల్ల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడని ఈ మృతికి సంబంధించి గిరిజన సంఘం మండల కార్యదర్శి జగ్గందొర దీనబంధు మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించడానికి వెళుతుండగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి నిర్బంధించి చేసి తప్పును ప్రభుత్వం కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తోందని గిరిజన సంఘం నాయకులు ఎక్కడ నిజాలు బయటపెడతారో అన్న భయంతో అక్రమంగా అరెస్టు చేయించిందన్నారు. దీనికి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ మాట్లాడుతూ అరెస్ట్ చేసిన గిరిజన సంఘం మండల కార్యదర్శి దీనబందును వెంటనే విడుదల చేయాలని సీదారి సూరిబాబు మరణానికి కారణమైన సిబ్బందిని అరెస్టు చేయకుండా గిరిజన సంఘం నాయకుల్ని అరెస్ట్ చేయడం ఏమిటని అలాగే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి సంఘాలు గాని ప్రజా సంఘాలు గాని మీడియా గానీ అనుమతి ఇవ్వడంలేదని వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

పద్మనాభం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని అనంతరం కార్యక్రమ నిర్వహణలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి ఎం.శివరాణి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా అందుతున్న సేవలను తెలియజేస్తూ ఈ సేవలను దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సద్వినియోగం పరుచుకోవాలని చెప్పారు. ఈ దినోత్సవంలో భాగంగా వివిధ రంగాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయుట జరిగిందని తెలిపారు. శారీరిక వైకల్యం గలవారికి ఆరు వీల్ చైర్లు ఒక ట్రై సైకిల్ వినికిడి లోపం గల వారికి నాలుగు వినికిడి యంత్రాలను పంపిణీ చేయుట జరిగిందని తెలిపారు. పద్మనాభం సర్పంచ్ కే పాప ఎంపీటీసీ కే లక్ష్మి పద్మనాభం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఏ బాలమణి పద్మనాభం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రశాంతి స్పెషల్ ఎడ్యుకేటర్లు హెచ్ రాజ్‌కుమార్ ఎం.శ్రీనివాసరావు ఆర్.హైమా దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : వైస్ ఎంపీపీ శ్రీను

ఆనందపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆనందపురం మండల ఉపాధ్యక్షులు పాంద్రంగి శ్రీను పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం నివారణపై సాయి గణపతి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీను మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం కాలుష్యంతో కూరికిపోయిందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటి కాలుష్యాన్ని తగ్గించాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఒక్క మొక్కనైన నాటాలన్నారు. వాతావరణ కాలుష్యంపై విద్యార్థి దశ నుండి అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్యం విషయంలో వాతావరణ కాలుష్యం ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఈ సందర్భంగా సాయి గణపతి కళాశాల విద్యార్థులు గిడిజాల నుండి నీలకుండీలు జంక్షన్ వరకు బ్యానర్లతో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సాయి గణపతి ప్రిన్సిపాల్ ప్రదీప్ వర్మ, ఎన్ఎస్ఎస్ పిఓ అనీల్, పిడి వెంకట్, స్థానిక నాయకులు లంక రాంబాబు కోరాడ వెంకటరమణారావు, రౌతు శ్రీను, పల్ల దుర్గ, కోరాడ గిర్రాజు, సాయి గణపతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగని పశుమాంస విక్రయాలు

### చంపేందుకు తరలిస్తున్న ఎద్దులను పట్టుకున్న పోలీసులు

పాయకరావుపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త

పశు మాంసం కోసం ఎద్దులను చంపేందుకు తరలిస్తున్న వ్యక్తిని వాహనంతో సహా పాయకరావుపేట పోలీసులు పట్టుకున్నారు. పోలీసు సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తాండవ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా నక్కపల్లి నుండి రాజమండ్రి వైపు పశువుల లోడుతో వెళ్తున్న బొలెరా వాహనాన్ని పోలీసులు తనిఖీ చేసేందుకు ఆపగా డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వాహనంతో వేగంగా పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వ్యాన్లో ఏడు ఎద్దులు ఉన్నాయి. వీటిని బయ్యవరం సంతలో కొనుగోలు చేసి జగ్గంపేట సంతలో అమ్మేందుకు తీసుకు వెళుతున్నట్లు అల్లూరి కిషోర్ అనే వ్యక్తి చెప్పారు. కిషోర్ మాటలు నమ్మని పోలీసులు గట్టిగా ప్రశ్నించగా ఎద్దులను చంప్మి, వాటి మాంసాన్ని, చర్మాన్ని విక్రయించేందుకు తరలిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆవులను చంపేందుకు తరలిస్తున్న కిషోర్ పోలీసులకు తీసుకుని, ఎద్దులను సబ్బవరంలోని గో సంరక్షణ శాలకు పంపించి వేశారు. గతంలో కూడా జాతీయ రహదారిపై సుమారు 30 టన్నుల గేదెల మాంసాన్ని అక్రమంగా తరలిస్తుండగా పాయకరావుపేట పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఎస్సైలు రమేష్ సత్యనారాయణలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్నికి ఆహుతైన పూరిల్లు..

### బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి..! -టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి

భీమునిపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



భీమిలి జోన్ 3వ వార్డు గొల్లవీధిలో శుక్రవారం పట్టపగలు వెంపాడ పద్మ పూరిల్లు అగ్నికి ఆహుతై రోడ్డున పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వెంపాడ పద్మ ఇంట్లో డింగి అప్పలనర్సమ్మ వాళ్ళ అబ్బాయి ఎర్రయ్య రెడ్డి అద్దెకు ఉంటున్నారు. ఎర్రయ్య రెడ్డి భవాని మాలధారణ ధరించడంతో ఇంట్లో జ్యోతి వెలిగించి నిత్యం పూజలు చేస్తుంటారు. శుక్రవారం అనుకోకుండా ఉదయం 11 గంటల సమయంలో వెలిగించిన జ్యోతి పెద్దదై పూజా సామాగ్రికి నిప్పు అంటులోవడంతో మంటలు చెలరేగాయి. దాని ద్వారా మొత్తం పూరిల్లు అగ్నికి ఆహుతైందని స్థానికులు తెలిపారు. వెంటనే దగ్గరలో ఉన్న తెలుగదేశం పార్టీ నాయకులు డింగి సత్యనారాయణ, స్థానిక యువత సహాయంతో ప్రమాదం జరిగిన సంఘటన వద్దకు వెళ్లి ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ఆర్పిం చారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మారో జు సంజీవకూమార్‌లు సంఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని బాధితులను పరామర్శించారు. తహశీల్దార్, తదితరులు వచ్చి నివేదిక తీసు కోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను కోరామని చెప్పారు.

## యలమంచిలి మండల సమావేశం

యలమంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



యలమంచిలి మండల సమావేశం శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పాల్గొన్నారు. ఎంపీపీ గోవింద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రతి ఎంపీటీసీ, సర్పంచ్లకు ఈ వేదిక చాలా ముఖ్యమైనదని గ్రామాల్లో ఉన్న సమస్యలను ఈ సమావేశంలో చర్చించేందుకు వీలుంటుందని ఈ సమావేశాన్ని ఎవరు తక్కువగా అంచనా వేయరాదని ఎంపీటీసీలకు, సర్పంచులకు తెలియజేశారు. తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహిస్తే సహించేది లేదని ప్రతి సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో చర్చించిన సమస్యలను తదుపరి సమావేశంలో పూర్తయ్యాయా లేదా అని అధికారులను అడగాలని ఎంపీటీసీలకు, సర్పంచులకు వివరించారు. అనంతరం మండలానికి సంబంధించిన అధికారులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని తమ తమ పరిధిలో ఏఏ గ్రామాల్లో ఏ ఏ పనులను నిర్వహిస్తున్నారో వివరించారు. ముఖ్యంగా రేగుపాలెం నుండి యలమంచిలి వస్తున్న రహదారిలో గోతుల మయంగా ఉందని గత సమావేశంలోనే ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కానీ ఇప్పటివరకు ఆ సమస్య అలాగే ఉన్నదని దానిని రేగుపాలెం సర్పంచ్ అధికారులు నిలదీశారు. దీనికి అధికారులు స్పందిస్తూ త్వరలోనే మరమ్మత్తులు చేపడతామని తెలియజేశారు. అనంతరం జడ్పిటిసి సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను, అధికారులకు ఈ సమావేశాల ద్వారా గాని నేరుగా గాని ఫోన్ ద్వారా తెలియజేయాలని అలా అధికారి స్పందించకపోతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీటీసీలకు సర్పంచులకు సూచనలు చేశారు. అనంతరం ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ మండలంలోని అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని పథకాల్లో గాని పనుల్లో గాని అ లక్ష్యం వహించిన సహించేది లేదని తెలిపారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అధికారుల దగ్గర సమస్యలు తెలియజేసినప్పుడు సత్వరం వాటిని పరిష్కరించే దిగా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. తహశీల్దార్ రాణి మాట్లాడుతూ ప్రస్తుతం యలమంచిలి మండలంలోని, పట్టణంలో కొన్ని హాస్టల సమస్యలు ఉన్నాయని వాటిని తక్షణం పరిష్కరించాలని లేదంటే వార్డులపై చర్యలకు వెనుకాడనని తెలియజేశారు. అనంతరం మండలంలోని మూడు గోదాములను మంజూరయ్యాయని వాటికి సర్పంచులు విషయంలో సహకరించాలని కోరారు. వైస్ ఎంపీపీలు రాజాన శేషు, శిలపరీశెట్టి ఉమా, యలమంచిలి మండలానికి సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేవీ డేకు ట్రాఫిక్ ఆంక్షలు.. మళ్లింపులు

### -ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ ప్రదేశాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భారత నౌకాదళం నేవీ డే-2022 సందర్భంగా విశాఖ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అదే విధంగా ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ కోసం ఎక్కడికక్కడ పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. రామకృష్ణ బీచ్‌రోడ్‌లో నేవీ డే ఎన్టీఆర్ విగ్రహం నుండి పార్క్ హోటల్ జంక్షన్ వరకు నౌకాదళ యుద్ధ విన్యాసాలు జరుపుతున్న సందర్భంగా సదరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత దేశ రాష్ట్రపతి మరికొంతమంది ప్రముఖులు విశాఖ నగరానికి విచ్చేయు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ పోలీసులు ప్రకటనలో పేర్కొన్నారు.

### ట్రాఫిక్ ఆంక్షలు ఇవే...

మధ్యాహ్నం 2 గంటల నుండి తెలుగు తల్లి ఫ్లైఓవర్ మీదుగా పాస్ కలిగి ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించబడును. పాస్ లేని వాహనాలు ఫ్లైఓవర్ క్రింది నుండి మాత్రమే అనుమతించబడను. వేమన మందిరం జంక్షన్, ట్రైకూన్ జంక్షన్, సిరిపురం, సి.ఆర్ రెడ్డి సర్కిల్ మీదుగా ఏపీఐఐసీ (గ్రౌండ్స్), ఏయూ హైస్కూల్, ఏయూ కాన్వకేషన్ హాల్ వద్ద వారికి నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలలో పెట్టాలని పేర్కొన్నారు. నావెల్ కోస్టల్ బ్యాటరీ వైపు నుండి ఆర్ కే బీచ్ వైపు పాస్ కలిగి ఉన్న వాహనాలను మాత్రమే ఎన్టీఆర్ విగ్రహం మీదుగా ఏపీఐఐసీ (గ్రౌండ్స్), ఏయూ హైస్కూల్, ఏయూ కాన్వకేషన్ హాల్ వద్ద వారికి నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలలో పెట్టవలసినదిగా కోరారు. పార్క్ హోటల్ వైపు నుండి వచ్చు పాస్ కలిగి ఉన్న వాహనాలు అక్కడ నుండి ఏయూ అవుట్ గేటు వైపుగా, సిఆర్ రెడ్డి, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఏపీఐఐసీ (గ్రౌండ్స్), ఏయూ హైస్కూల్, ఏయూ కాన్వకేషన్ హాల్ వద్ద వారికి నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలలో పెట్టవలసినదిగా కోరారు. సాయంత్రం 3 గంటలనుండి ట్రైకూన్ జంక్షన్, దత్త ఐలాండ్, సిరిపురం, సిఆర్ రెడ్డి సర్కిల్, ఆల్ ఇండియా రేడియా, ఆర్‌కే బీచ్, ఎన్టీఆర్ స్టేట్యూ, నోవోటెల్, నావల్ కోస్ట్ బ్యాటరీ, ఎయు కన్వెన్షన్, ఎయు హైస్కూల్, పటేల్ జంక్షన్, ఫ్యూషన్ ఫుడ్స్, సర్క్యూట్ హౌస్, నేవీ హౌస్, ప్రదేశాలలో పాస్ కలిగి ఉన్న వాహనాలు మాత్రమే అనుమతించబడును. విశ్వ ప్రియ గ్రౌండ్, ఏపీఐఐసీ గ్రౌండ్, ఏయూ హై స్కూల్ గ్రౌండ్, ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లు పాస్ కలిగిన వాహనాలకు కేటాయించారు. పాస్ లేని వాహనాలపై గ్రౌండ్‌లలో అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రజలు ఫిషింగ్ హార్బర్ వైపు నుండి వచ్చి తమ వాహనాలను నావల్ కాంటీన్ వద్ద రోడ్డు ప్రక్కగా పార్కింగ్ చేసుకొని, నడిచి రావలెనని పేర్కొన్నారు. ప్రజలు జగదాంబ జంక్షన్, కలెక్టర్ ఆఫీస్, జడ్జీ జంక్షన్ మీదుగా వచ్చి ఆంకోసా వెనుక ఉన్న స్పోర్ట్స్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకొని, నడిచి ఎన్ సిబి లేదా నోవోటెల్ మీదుగా బీచ్ లో ఏర్పాటు చేసిన ఎంక్లోజర్స్‌లకు చేరవలెనన్నారు. ప్రజలు జగదాంబ జంక్షన్ నుండి పందిమెట్ట జంక్షన్ వచ్చి, ఆంకోసా వెనుక గల స్పోర్ట్స్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకొని, నడిచి ఎన్సీబీ లేదా నోవోటెల్ మీదుగా బీచ్ లో ఏర్పాటు చేసిన ఎంక్లోజర్‌లకు చేరవలెనని పేర్కొన్నారు. మద్దిలపాలెం, ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ, త్రీ టౌన్ పీస్, యూనివర్సిటీ లోపల గుండా వచ్చి, ఏయూ ఫుట్ బాల్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకుని, నడిచి పార్క్ హోటల్ మీదుగా బీచ్‌లో ఏర్పాటు చేసిన ఎంక్లోజర్‌లకు చేరవలెనని పేర్కొన్నారు. కురుపాం జంక్షన్ మీదుగా వచ్చి, ఎమ్జీఎం గ్రౌండ్ లోను, వుడా పార్క్ లోపల, పార్కింగ్ చేసుకొని నడిచి బీచ్‌లో ఏర్పాటు చేసిన ఎంక్లోజర్‌లకు చేరవలెన్నారు. డీఎల్ఓ జంక్షన్ నుండి వచ్చు పాస్ లేని వాహనములు తెలుగు తల్లి ఫ్లైఓవర్ పైకి అనుమతించబడవని పేర్కొన్నారు.

### పార్కింగ్ ప్రదేశాలు ఇవే..

నేవీ డే వీక్షించడానికి వచ్చు ప్రజలకు నిర్దేశించిన పార్కింగ్స్ ప్రాంతాలలో వాహనాలను నిలుపుకొని కాలినడకన మధ్యాహ్నం 3:30 లోపు ప్రదర్శన జరిగే ప్రాంతానికి రావలసిందిగా కోరారు. పోలీసుల సూచనలు పాటించి, ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరంలో జరగబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

### నేవీ డే ముగిసిన తర్వాత అటువైపు వెళ్ళకండి...

నేవీ డే వేడుకలు ముగిసిన తరువాత ప్రజలు ఎన్టీఆర్ స్టేట్యూ, పాండురంగాపురం, ఆల్ ఇండియా రేడియా, ఏయూ కన్వెన్షన్, సీఆర్ రెడ్డి జంక్షన్, సిరిపురం జంక్షన్, దత్తాయిలాండ్, సర్క్యూట్ హౌస్, నేవీ హౌస్ వైపు రాకూడదని పోలీసులు పేర్కొన్నారు.

## జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలి



**పలాస, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. డిసెంబర్ 7న విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోయే జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ సామాజికవర్గానికి చెందిన అన్ని స్థాయిల్లో జగన్మోహన్‌రెడ్డి దయ వలన, అతని సంకల్పం వలన ఈరోజు అధికారంలో ఉన్న ప్రతి ఒక్క బిసి సామాజికవర్గానికి చెందిన వార్డు మెంబర్ నుంచి నాయకుని వరకు అన్ని స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 7వ తేదీన విజయవాడలో జరుగు జయహో బీసీ మహాసభకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి బొత్స సత్యన్నారాయణ, ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్రెల కిరణ్‌కుమార్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపి చంద్రశేఖర్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, నియోజకవర్గ స్థాయి పరిశీలకులు, కార్పోరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టండి

**– మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు**



**సంతబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, రైతు భరోసా కేంద్రాలు వలంటీర్లతో శనివారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలుకు కార్యాచరణ రూపొందించిందన్నారు. ఇందులో మండలస్థాయి అధికారులతో పాటు కిందిస్థాయి సిబ్బంది కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో తిరిగి రైతులు పండించిన ధాన్యంను పరిశీలించి తేమ శాతం గుర్తించి ధాన్యం మిల్లుకు చేరే వరకు రైతుకు సహకారం అందించాలని ఆయన సూచించారు. అలాగే కొనుగోలు చేసిన రోజు నుంచి 21 రోజుల్లో రైతు ఖాతాలో వారి డబ్బులు జమ అయ్యేందుకు కూడా సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. అప్పుడే రైతులకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ చలమయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో వాలంటీర్లు ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు కావల్సిన గన్ని బ్యాగ్‌లు అందించి ట్రాన్స్‌పోర్టు చార్జీలు కూడా ప్రభుత్వం అందిస్తుందని చెప్పాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ఉమాసుందరి, మండల వ్యవసాయాధికారి శ్రీలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి చిన్నవాడు, ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, సొసైటీ సిఇఓ మాధురి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుల తీరుపై వైసిపి నాయకులు ధ్వజం



**మందస, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** దున్నూరు పంచాయతీలో నిన్న తెలుగుదేశం పార్టీ నిర్వహించిన రాష్ట్రానికి ఇదే ఖర్మరా బాబు అన్న కార్యక్రమంపై మందస మండల వైసిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్దాన ప్రాంతాన్ని 60 ఏళ్లు పాలించిన ఒక కుటుంబం ఈ ప్రాంతానికి ఏం చేసిందో ఆత్మ విమర్శ చేసుకోవాలని ప్రశ్నించారు. మూడేళ్ల వైసిపి పాలనలో ఉద్దాన ప్రాంతంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతుందని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవతో ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందబోతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దొక్కర దానయ్య, స్థానిక సర్పంచ్ తిమ్మల కృష్ణారావు, స్థానిక ఎంపిటిసి తెప్పల ఉమాపతి, పురుషోత్తం, రాపాక శేషగిరి, లబ్బ కమల, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి



**వీరఘట్టం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** సమాజంలో అందరూ సమానమే.. మీరు దివ్యాంగులు కాదు సకలాంగులు అని మండల విద్యాశాఖాధికారి పర్రి కృష్ణమూర్తి అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎంఆర్‌సి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని, వికలాంగులకు సైతం చట్టపరంగా ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ అనాధులు, వికలాంగులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా వికలాంగులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతిఒక్కరు ఆత్మ విశ్వాసంతో మెలగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్ట్రాంగ్ టీచర్ వారణాశి అన్నాజీరావు, సిహెచ్.వాసునాయుడు, సంపత్‌కుమార్, సురేష్ కుమార్, సింహాచలం, దుర్గారావు, సంగయ్య, జగదీశ్వరరావు పాల్గొన్నారు.

## లక్షల్లో నిధులు దుర్వినియోగం



**మెళియాపుట్టి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మెళియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో ఇటీవల లక్షల్లో నిధులు దుర్వినియోగం చేశారని, చేయకపోయిన పనులకు లక్షల్లో ఖర్చులు చూపించి సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదుచేస్తే బిల్లులు ఇవ్వకపోవడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం కింద కోసమాల గ్రామానికి చెందిన ఎస్.గంగాధరరావు సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. సిఎంఓ కార్యాలయం, పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా ఆడిట్ అధికారి ప్రభావతి సచివాలయంలో రికార్డులు తనిఖీ చేసి గ్రామంలో పర్యటించి తమ నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని ఇంకా తనిఖీ పూర్తి కాలేదని ఆమె తెలిపారు.

## భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంఇఓ




**సంతబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ప్రత్యేక అవసరాలు కావలసిన పిల్లలకు భవిత కేంద్రంలో అందించే సేవలను వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ జలుమూరు చిన్నవాడు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి భవిత కేంద్రంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఇఓ పాల్గొని మాట్లాడుతూ ఈ కేంద్రాలు దివ్యాంగుల పిల్లలకు ఒక వరమన్నారు. ప్రత్యేక అవసరమున్న పిల్లలకు ఫిజియోథెరపీతో ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఆనందరావు, గ్రంథాలయం అధికారి రామకృష్ణ, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**– ఐటిడిఎ పీవో బి.నవ్య**




**సీతంపేట,ప్రభాతవార్త డిసెంబర్ 3 :** అర్హులైన యువతీ, యువకుల అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఐటిడిఎ పీవో బి.నవ్య సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఈ నెల 3,4 తేదీలలో ప్రతీ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కావున 01-01-2023 నాటికి 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు నమోదుకు ఫారం-6ను పూర్తి చేసి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారం-6 ధరఖాస్తుతో పాటు పదవతరగతి ఉత్తీర్ణత ధృవపత్రం, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫోటో జత చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహశీల్దార్ నర్సింహమూర్తి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ టివి గిరి,అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు.

## ఆర్థిక లావాదేవీలపై అవగాహన



**ఆమదాలవలస, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ ద్వారా జరిగే ఆర్థిక లావాదేవీలపై ఖాతాదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని యూనియన్ బ్యాంక్ సిఎఫ్‌ఎల్ సిబ్బంది రామారావు, సిహెచ్ వెంకటేష్ సూచించారు. శ్రీనివాసాచార్యులపేట పంచాయతీ మండాది, మండలం బొబ్బిలిపేట గ్రామాల్లో యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు ఖాతాదారులు సైబర్ మోసాలకు గురికాకుండా తగిన నిబంధనలు పాటిస్తే సులువుగా అరికట్టవచ్చునని వివరించారు. ఎటిఎం, రూపే కార్డులు వాడే విధానం తెలియజేశారు. సైబర్ మోసాలపై ఫిర్యాదులకు 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ టోల్‌ఫ్రీ నంబర్లను 14448కు సంప్రదించాలన్నారు. గ్రామ వలంటీర్లు కృష్ణ, శ్యామలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్‌ఎల్ సిబ్బంది రామారావు, సిహెచ్.వెంకటేష్ (చిన్నా) నిర్వహించారు.

## నిరుపేదకు జనసేన వితరణ



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మండలం తులసిగాం పంచాయతీ ఇన్నీసుపేట గ్రామానికి చెందిన ఇసురు లక్ష్మమ్మ అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో బాధ పడుతుంది. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధన రెడ్డి పవన్ సేన సేవాసంస్థ తరపున 5వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

### అధికారుల తీరుపై

## స్పీకర్ తమ్మినేనికి ఫిర్యాదు చేసిన సర్పంచ్



**కొత్తూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఇటీవల మండలంలోని గురండి గ్రామంలో ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎంపి ల్యాడ్స్ నుంచి బస్‌షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మాజీ ఎమ్మెల్యే కలమట ఆహ్వానం మేరకు ఆయన హాజరై భూమిపూజ చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఇదే విషయమై స్థానిక సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి తెలుగుదేశం నేతలు కనీస సమాచారం లేకుండా బస్‌షెల్టర్‌ను ప్రారంభించి తనను అవమాన పర్చిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శనివారం సర్పంచ్ సింహాద్రినాయుడు రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను కలిసి విషయాన్ని వివరించి పంచాయతీ ప్రథమ పౌరునికి కనీస సమాచారం గాని శిలాఫలకంపై పేరు కూడా లేకుండా అవమాన పర్చి ప్రోటోకాల్ పాటించకుండా శంకుస్థాపనకు సహకరించిన సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని వినతిపత్రాన్ని అందజేసినట్లు విలేకర్లకు తెలిపారు. దీంతో పాటు పాత బస్‌షెల్టర్ డిస్మెంటల్ లెటర్ లేకుండా నేలమట్టం చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న శాసనసభ స్పీకర్ తమ్మినేని తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని సర్పంచ్ సింహాద్రినాయుడు తెలిపారు. సర్పంచ్ వెంట అంతరగొడ్డు రాఘవ కూడా ఉన్నారు.

## రాష్ట్ర నాయిబ్రాహ్మణ సవిత సమాజం ఉపాధ్యక్షులుగా భాస్కరరావు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర నాయిబ్రాహ్మణ సవిత సమాజం ఉపాధ్యక్షులుగా మండలంలోని బడ్డిపేట గ్రామానికి చెందిన పట్నాన భాస్కరరావు ఇటీవల నియమితులయ్యారు. టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, అలాగే వ్యవస్థాపకులు జాతీయ నాయిబ్రాహ్మణ సవిత సమాజం గుంటుపల్లి నాగేశ్వరరావుల ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్షులు డి.కోటేశ్వరరావు చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు ముందుగా భాస్కరరావును అభినందించారు. శ్రీకాకుళం జిల్లాలోని నాయిబ్రాహ్మణ సోదరులకు మేలు జరగాలని నాగేశ్వరరావు ఆకాంక్షించారు. హక్కుల కోసం పోరాటం చేయాలని జిల్లాలోని నాయిబ్రాహ్మణులందరికీ ఒకే తాటిపైకి తెచ్చి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేయాలని పట్నానను కోరారు. ఈ పదవిలో ఈయనకు నియమించడం పట్ల స్థానిక నాయకులు బొమ్మాళి కృష్ణ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పూర్వపు మండల విద్యాశాఖాధికారికి ఘన సన్మానం



**పాలకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** పాలకొండ మండలంలోని ఎంఇఓగా పనిచేసి బదిలీపై వెళ్లిన పూర్వపు మండల విద్యాశాఖాధికారి ఎంవి ప్రసాద్‌ను ఇక్కడి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. శనివారం స్థానిక ఎంఇఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ డి.త్రినాధులు, విశిష్ట అతిధిగా ఎంఇఓ సూర్యనారాయణలు హాజరయ్యారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసి అత్యుత్తమ సేవలందించే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఎంఆర్‌సి కార్యలయాన్ని ఎంతో చక్కగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను వారు కొనియాడారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వాసుదేవరావు, సంపత్‌కుమార్, పిఆర్‌టియు మండల అధ్యక్షకార్యదర్శులు చంద్రశేఖర్, హేమసీకుమార్, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాంతారావు, సంఘ నాయకులు డి.నారాయణరావు, శ్రీరాముల నాయుడు, బివిరమణ. పరాంకుశంనాయుడు, నాగరాజు, శివాజీ, రామకృష్ణ. సన్యాసినాయుడు పద్మజ, విజయలక్ష్మి, జయప్రదం, జయమని, శశిరేఖ, జయలక్ష్మి, సాయిప్రసాద్, ఎంఇఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 04 డిసెంబర్ 2022

## వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత



**జలుమూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మండలంలోని దరివాడ పంచాయతీ ఊడికలపాడులో భూరక్ష భూ హక్కుల పత్రాలను మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు రైతులకు అందజేశారు. శనివారం ఈ కార్యక్రమం దరివాడ సర్పంచ్ పైడి విఠల్ ఆధ్వర్యంలో జరిగింది. 12 రెవెన్యూ గ్రామాల్లో పూర్తి సర్వే జరిపి భూహక్కు పత్రాలను అందజేశారు. రైతు సోదరులకు అవకాశం కల్పించిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి మనం రుణపడి ఉంటామని తెలిపారు. వివాదాలు లేకుండా భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూసర్వే చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రామయ్యవలసలో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంను మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అధికార వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ( ఈ కార్యక్రమంలో ధర్మాన పద్మప్రియ, ఎంపిపి వాన గోపి, జెడ్పీటిసి మెండ విజయశాంతి, ఎంపిపి రవికుమార్, ఎమ్మార్వో బి.సత్యం, డిటి శ్రీనివాస రావు, మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ ఎం.శ్యామలరావు, అల్లాడ పిఏసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, ఎంపిటిసి చందనబాబు, సర్పంచ్‌లు, శిమ్మ నాగేశ్వరరావు, జుత్తు నేతాజీ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు, సర్పంచ్‌ల ప్రతినిధి కనుసు సీతారాం, అంపోలు తిరుపతిరావు, ఎంపిటిసి కరుకోల హరిప్రసాద్, అధికారులు ఎఓ సురేష్, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, హౌసింగ్ ఎఇ ప్రసాదరావు, పిఆర్ జెఇ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సొండి కులానికి ప్రత్యేక కార్పోరేషన్‌కై వినతి

**–మంత్రి బొత్సను కలిసిన కోటేశ్వర చౌదరి**



**శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** సొండికులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని నవ్యాంధ్ర సొండి కుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు నెమలపురి కోటేశ్వర చౌదరి కోరారు. ఆయన ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరిట రాసి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణకు శనివారం అందజేశారు. రాష్ట్రంలో 139 బిసి కులాలకు 56 బిసి కార్పోరేషన్లను ఏర్పాటు చేస్తూ సిఎం వైఎస్ జగన్ చారిత్రాత్మకమైన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ కులాలతో కలిపి సొండి కులాన్ని బిసి కార్పోరేషన్‌లో కలిపారని తెలిపారు. అందులో చైర్మన్ పదవి కాకుండా 12 మంది డైరెక్టర్లలో ఒక డైరెక్టర్ పదవిని మాత్రమే ఇచ్చారని తెలిపారు. అందువల్ల తమ సొండి కులానికి ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి తగిన విధంగా ఆదుకోవాలని నవ్యాంధ్ర సొండికుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు మొగలిపురి కిషోర్‌కుమార్, రత్నాల మురళీమోహన్ తదితరులు కోరారు.

## 104 ద్వారా 65 మందికి వైద్య పరీక్షలు



**హిరమండలం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హిరమండలంలో చిన్న కోరాడ పాఠశాలలో శనివారం 104 మొబైల్ వ్యాన్ ద్వారా 65 మందికి వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్ సాయి గీత, డాక్టర్ జి.శ్యామ్యూల్ వైద్యపరీక్షలు నిర్వహించి రోగులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా రోగులు మధుమేహం, బిపి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం రాంబయి, ఆశా కార్యకర్తలు బి.కృష్ణవేణి, ఎన్.పార్వతి, సిహెచ్.మాలతి, హెల్త్ విజిటర్ ధనలక్ష్మి, డి.ఇ.ఓ టి.సీతారాం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ కార్యాలయంలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



**పాలకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** పాలకొండ మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శనివారం పూర్వపు విద్యాశాఖాధికారి ఎంవి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు జామి రవి చేతుల మీదుగా శారదాపీఠం విజయనగరం వారిచే సమకూర్చబడిన విగ్రహాన్ని ప్రతిష్టింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతల్లి దీవెనలు అందరికీ లభించాలని, విద్యాభివృద్ధి చెందాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విగ్రహప్రతిష్టకు సహకరించిన డి.నారాయణరావు, శాసపు వాసుదేవరావు, బివి రమణ, హేమసీకుమార్, మరడాన సంపత్‌కుమార్, చంద్రశేఖర్, నందియా విజయలక్ష్మి, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, గోవిందరావు, పాలకొండ మండల ఉపాధ్యాయులు సిఆర్పీలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## వలసల నివారణ ఉపాధి పథకం అంతిమ లక్ష్యం

**– డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు**

**పాతపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధిని చూపించడం ద్వారా వలసలు నివారించడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జలవనరులను పునరుద్ధరించడం, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం ఉపాధిహామీ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పాదక సంచాలకులు జీవి చిట్టిరాజు పేర్కొన్నారు. శుక్రవారం పాతపట్నం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు మరియు ఉపాధిహామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ పథకం సిబ్బంది సమన్వయం చేసుకుని ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి అంచ నాలు రూపొందించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లోనూ పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లేబర్ కాంపోనెంట్ పనులు ఎంత ఎక్కువగా జరిగితే అదేస్థాయిలో మెటీరియల్ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు అవుతాయన్న పీడీ తద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు పెంపొందించేందుకు అంతర్గత రహదారులు, లింకురోడ్లు, వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మించుకోవచ్చునన్నారు. పని ప్రదేశాలలో వేతనదారులకు వారు చేయవల్సిన పనిపై అవగాహన కల్పించాలని, కొలతల మేర పనులు చేయించాలని తెలిపారు. గరిష్ట వేతనం 250 రూపాయలు వచ్చే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# చిరంజీవి చారిటబుల్ ట్రస్టును సందర్శించిన బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్




మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'వాల్తేరు వీరయ్య' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఇదిలా ఉండగా, మెగాస్టార్ మొదటి నుంచి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి విదితమే..అత్యవసర సమయాల్లో అవసరమయ్యే రక్తం కోసం , బ్లడ్ బ్యాంకు, అలాగే కంటి చూపుకోల్పోయినవారి కోసం ఐబ్యాంక్, ఇతర పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్టు ఎందరికోసహాయాన్ని అందిస్తున్నాయి.. విషయానికొస్తే,. బ్రిటన్‌కుచెందిన బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఒవేన్ తాజాగా శనివారం చిరంజీవి ఛారిటబుల్ ట్రస్టును సందర్శించారు.. ఇక్కడ జరుగుతునన కార్యక్రమాలను తెలుసుకుని చిరంజీవిపై ప్రశంసలుకురిపించారు.. అలాగే ఈఏడాది ఇండియన్ ఫిలిం పర్స నాలిటీ ఆఫ్ ది ఇయర్ పురస్కారం అందుకున్న మెగాస్టార్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## స్టైలిష్‌లుక్‌లో మెగా పవర్‌స్టార్



దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ విజయంలో రామ్‌చరణ్ ఒక పిల్లర్ నిలిచారనే సంగతి తెలిసిందే.. ఈ మూవీతోనేషనల్ వైడ్‌గా ట్రెండింగ్‌లో ఉంటున్నారాయన.. తాజాగా ఎన్డీటీవి ట్రూ లెజండ్ ఫ్యూచర్ యంగ్ ఇండియా అవార్డు ను కూడ ఆయన అందుకున్నారు.. ఈ అవార్డు అందుకున్న మొదటి తెలుగు హీరో ఆయనే..తాజాగా ఈ ఈవెంట్‌కు పాల్గొనేందుకు చరణ్ ఎయిర్‌పోర్టులో కన్పించారు. మంచి స్టైలిష్ లుక్‌తో అదరగొట్టారు.. ప్రస్తుతం చరణ్ వైట్‌అండ్ వైట్ ఫొటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం రామ్ చరణ్ శంకర్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఈ మూవీ కూడ పాన్ ఇండియా వైడ్ రిలీజ్‌కానుంది.. వచ్చే ఏడాది సమ్మర్‌లో ఈమూవీ ప్రేక్షకుల ముందుకు అవకాశాలు మెండు గా ఉన్నాయని తెలుస్తోంది.. ఈ మూవీ తర్వాత బుచ్చిబాబుతో మరో క్రేజీ ప్రాజెక్టును చరణ్ చేయనున్నారు..

## ఆసక్తిరేకెత్తించిన 'టాప్ గేర్' టీజర్

ఈ ఏడాది వరుస సినిమాలతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నారు యంగ్‌హీరో ఆది సాయికుమార్,., విరామం లేకుండా సినిమాలు చేస్తున్న ఆయన ఇపుడు టాప్‌గేర్ అంటూ మరో యాక్షన్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకోవటానికి సిద్ధమయ్యారు.. ఈచిత్రానికి కె.శశికాంత్ దర్శకత్వం వహిస్తుండగా, శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య మూవీస్, ఎంటం టైన్‌మెంట్స్ సమర్పణలో కెవి శ్రీధర్‌రెడ్డి భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం ప్రమో షన్స్‌ను చేపట్టింది.. మేకర్స్ ఇప్పటికే టాప్‌గేర్ సినిమాకు సంబంధించి రిలీజ్ చేసిన అప్ డేట్స్‌తో సూపర్ స్పందనే అందుకున్నారు. టాప్ గేర్ మోషన్ పోస్టర్, ఫస్ట్‌లుక్ పోస్టర్, రిసెంట్‌గా



సిడ్ శ్రీరామ్ పాడిన వెన్నెల పాట ఇలా అన్నింటిపైనా పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది.. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. హిట్ చిత్రాల దర్శకుడు మారుతి టీజర్ ను విడుదల చేశారు. టాప్‌గేర్ గేరేసి కారులో ఆది సాయికుమార్ దూసుకుపోవటం, అయన్ని వెంబడిస్తున్న పోలీసులు, మధ్యలో ఫోన్‌కాల్స్ సినిమాలోఉననవైవిధ్యానిన బయట పెడుతున్నాయి.. టీజర్‌లో విజువల్‌స మేజర్‌హైలెట్‌గా నిలిచాయి.. హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణాగా నిలిచాయి.. చిత్రంలో ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయని టీజర్ స్పష్టం చేస్తోంది.. ఈసందర్భంగా మారుతి మాట్లాడారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. టీజర్ చాలా బాగా కట్ చేశారని, టీజర్‌ను చూస్తుంటే ఈ సినిమా ఎంత బాగా వచ్చిందో అర్ధమవుతోందని అన్నారు. ఈచిత్రంలో ఆదిసాయికుమార్ సరసన రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బ్రహ్మాజీ, సత్యం రాజేష్, మైమ్ గోపీ, నర్రా, శత్రు, బెనర్జీ, చమ్మక్ చంద్ర నటిస్తున్నారు. డిసెంబర్ 30న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఈ జనరేషన్ గీతాంజలి: సత్యదేవ్

టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, పాన్ఇండియా యాక్టర్స్ తమన్నా జంటగా నటించిన సినిమా గుర్తుందా శీతాకాలం.. కన్నడలో ప్రముఖ దర్శకుడు ,నటుటు నాగశేఖర్ ఈచిత్రంతో తెలుగులో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానిన వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్‌స బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని




చినబాబు,, ఎం. సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. అందులో భాగంగా ట్రైలర్ లాంచ్ చేసి మీడియాతో మాట్లా డారు.. దర్శకుడు నాగశేఖర్ మాట్లాడుతూ, ఇది నా డెబ్యూ మూవీ అని,, నాకు ఈ అవకాశం కల్పించినందుకు థాంక్స్ అన్నారు. ఎక్కడికి వెళ్లినా ఈ టైటిల్ ఎలా వచ్చింది అని అడుగుతున్నారని, క్రెడిట్ గోస్‌టుహీరో సత్యదేవ్‌గారు అన్నారు. డిసెంబర్ 9న సినిమా రిలీజ్ అవు తుందని అందరూ తప్పక చూడాలని అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాలుగు డిఫరెంట్ లవ్‌స్టోరీస్ ఉంటాయన్నారు.. ఈసినిమాలో ఫోర్ ఫేజెస్ ఆఫ్ లైఫ్, అని సెక్షన్‌కి కనెక్ట్ అయ్యే ఒక సినిమా గుర్తుందా శీలా కాలం అన్నారు. అందరికీ ఈసినిమా కనెక్ట్ అవుతుందన్నారు. ఈ జనరేషన్‌కు ఒక గీతాంజలి లేదు.. గుర్తుందా శీతాకాలం ఈ జనరేషన్ గీతాంలి అన్నట్టు ఈసినిమాను చేశారని అన్నారు. ఈచిత్రం ఈ శీతాకాలంలో అందరికీ గుర్తుండిపోతుందన్నారు.



న్యూ ఫొటోలుక్ పూజాహెగ్డే

## 'లవ్ యూ రామ్' ఫస్ట్‌లుక్

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లను అందించటంతో పేరుగాంచారు దర్శకుడు కె.దశరద్.. ఆయన దర్శకత్వంలో వచ్చిన సంతోషం. సినిమా తెలుగు అత్యుత్తమ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లలో ఒకటిగా నిలిచిపోతుంది.. దశరద్ తనతొలి ప్రొడక్షన్ వెంచర్‌కు లవ్ యూ రామ్ అనే టైటిల్‌తో కథను రాశారు. ఈచిత్రానికి డివైచౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరద్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్ , శ్రీచక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రోహిత్ బెహల్



హీరోగా నటిస్తుండగా, అపర్ణ జనార్ధనన్ హీరోయిన్ పాత్ర పోషిస్తోంది.. శనివారం ఫస్ట్‌లుక్, సినిమా థీమ్ ను తెలిపే వీడియోను విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు వివి వినాయక్‌విడుదల చేశారు. థీమ్ వీడియోను తెలంగాణ ఎమ్మెల్సీ ఎల్.రమణ విడుదలచేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్ రోహిత్, అపర్ణల కెమిస్ట్రీ బాగా ఆకట్టుకుంది.. సంప్రదాయ దుస్తుల్లో అపర్ణ చాలా అందంగా కన్పించింది.. రోహిత్ హ్యాండ్స మ్‌గా కన్పించారు. థీమ్ మ్యూజిక్, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. అనంతరం వివి వినాయక్ మాట్లాడారు.. మన స్టూడియో సెట్‌చౌదరిగారు గత 20ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉనా్రనని, ఆయన తొలి సారి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. హీరోహీరోయిన్లు చక్కగా పెర్ఫార్మ్ చేశారని అన్నారు. కార్యక్రమంలో కె.దశరథ్, డివై చౌదరి, రోహిత్ బెహల్, అపర్ణజనార్ధనన్, బెనర్జీ తదితరులు మాట్లాడారు. సుధాకర్ బొర్రా , డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.కె.వేద సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

## 'కీడా కోలా' రెండో షెడ్యూల్ ప్రారంభం

యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం దర్శకత్వంలో వచ్చిన పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది.. రెండూ పెద్ద విజయాలు సాధించాయి.. యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్ సినిమాలను తీయటంలో దిట్ట అన్పించుకున తరుణ్ భాస్కర్ ఈసారి సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ కోఈడా కోలా ను ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నారు.. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న ఈచిత్రం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది.. ఇప్పటికే మొదటి షెడ్యూల్ పూర్త యింది.. శనివారం నుంచి రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. శ్రీపాద్ నందిరాజ్, సాయికృష్ణ గద్వాల్, ఉపేంద్ర వర్మ, వివేక్ సుధాంను, కౌశిక్ నందూరి నిర్మిస్తున్న ఈచిత్రం వచ్చే ఏడాది పాన్ ఇండియా థియేట్రికల్ రిలీజ్ కానుంది.. ఈచిత్రానికి సంబంధించి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.





## బాలకృష్ణ 'వీరసింహారెడ్డి' జనవరి 12న విడుదల

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహనందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వీరసింహారెడ్డి. బాలకృష్ణ మునుపెన్నడూ లేని మాస్‌అవతార్‌లో కన్పిస్తున్న ఈచిత్రం మానస్‌లోభారీ అంచనాలను క్రియేట్ చేఇసంది. టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఫస్ట్‌సింగిల్ జైబాలయ్య యూట్యూబ్‌లో సంచలనం సృష్టించింది.. ఈచిత్రం విడుదల తేదీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్.. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లోబాలయ్య సీరియస్ లుక్‌లో కన్పించారు.. తన శత్రువులను హెచ్చరిస్తున్నట్టు కన్పించిన ఆయన లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. సంక్రాంతి తెలుగువారికి అతిపెద్ద పండుగ. ఇది బాలకృష్ణకు పాజిటివ్ సెంటి మెంట్. .పండుగకు విడుదలైన బాలకృష్ణ అనేక చిత్రాలు ఇండస్ట్రీ హిట్‌లుగా నిలిచాయి.. బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. పండుగ సెలవులు సినిమా భారీ ఓపెనింగ్స్‌ను రాబట్టటానికి అనుకూలంగా ఉండ బోతున్నాయి.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు..

## 'లక్కీ లక్ష్మణ్' రిలీజ్‌కు రెడీ

బిగ్‌బాస్ ఫేం సయ్యద్ సోహైల్, మోక్ష హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం లక్కీ లక్ష్మణ్.. దత్తాత్రేయ మీడియా గ్యారంటీడ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఎఆర్ అభి దర్శకత్వంలో హరిత గోగినేని ఈసినిమాను నిర్మిస్తున్నారు. డిసెంబర్ 30న ఈచిత్రం విడుదల కానుది.. ఈ సందర్భంగా శనివారం యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సోహైల్, నిర్మాత హితర గోగినేని, దర్శకుడు అభి, బిగ్‌బాస్‌ఫేమ్ మెహబూబ్, అఖిల్ సార్థక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు. మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ,



నటుడిగా సోహైల్ రాణిస్తాడని భావిస్తున్నానని అన్నారు. కంటెంట్ ఉన్న ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేసినపుడే ఎక్కువ వైవిధ్యమైన సినిమాలు వస్తాయన్నారు. నిర్మాత హరిత గోగినేని మాట్లాడుతూ, సినిమా అనేది చిన్న బిడ్డతో సమానం అన్నారు. సినిమా కోసం ఏం చేయాలో అన్నీచేశామన్నారు. ఇక ఆడియెన్స్‌దే బాధ్యత అన్నారు.. అభికి కూడ ఇది తొలిచిత్రమన్నారు. మా అందరినీ ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో దేవీ ప్రసాద్, బిగ్‌బాస్ ఫేమ్ మెహబూబ్, హీరో సోహైల్, బెక్కం వేణుగోపాల్, దర్శకుడు ఎఆర్ అభి మాట్లాడారు.

## విప్లవ సేనాని వీరగుల్లమ్మ

కళింగ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై గూన అప్పారావు స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం విప్లవ సేవాని వీరగుల్లమ్మ.. ఆదిత్య భరద్వాజ్, మహీరా, హీరో హీరోయిన్లుగా నటించారు.. భారత స్వాంత్ర్య పోరాటంలో భాగంగా 1940 ఏప్రిల్1న జరిగిన యదార్ధ సంఘటన ఆధారంగా ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రస్తుతం సెన్సార్ పనుల్లో ఉంది.. డిసెంబర్‌మూడో వారంలో రిలీజ్ చేయటానికి ప్లాన్‌చేస్తున్నారు. ఈ సందర్భగా దర్శక, నిర్మాత గూన అప్పారావు మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలోనిమందన ప్రాంతంలో జరిగిన జమీందారి వ్యతిరేక పోరాటం ఆధారంగా ఈచిత్రాన్ని తెరకెకి 2ంచినట్టు తెలిపారు. ఈ పోరాటాన్ని , సంఘ టనా స్థలంలోనే భారీగా చిత్రీకరించినట్టు తెలిపారు. అపుడు జరిగిన పోరాటంలో అయిదు గురు రైతులతోపాటు ఇద్దరు పోలీసులు మృతిచెందారన్నారు. మరో 15 రోజుల వ్యవధిలో తీవ్రంగా గాయ పడ్డ 25 మంది రైతులు, ఏడుగురు పోలీసులు మృతి చెందారు.. 42 మంది రైతులకు బ్రిటీష్ ప్రభుత్వం మరణశిక్ష విధించిందన్నారు.. ఈ నేపథ్యాన్ని ఎంతో సహజంగా అప్పటి నేటివిటీ మిస్‌కాకుండా చిత్రీకరించినట్టు తెలిపారు. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించి సెన్సార్ పనులు జరుగుతున్నాయని, త్వరలో పాటలు రిలీజ్ చేసి సినిమాను డిసెంబర్‌మూడో వారంలో గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు. ఎల్ వి చలం, అజపతిరాయ్, హింబాబు చౌదరి, చేపర వేణు గోపాల్, హేమసుదన్, ఎంఎస్ మూర్తి,స్టాలిన్, బమ్మిడి కృష్ణారావు తదితరులు నటిస్తున్నారు. 'వందేమాతరం' శ్రీనివాస్,చిన్నికృష్ణ సంగీతం అందిస్తున్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం

## – నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించామని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ, మార్గదర్శక సూత్రాలను విడుదల చేసిందన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జి.ఓను కూడా జారీ చేసిందన్నారు. పండ్లు, కూరగాయలు, చేపలు, పువ్వులు, మాంసం విక్రయం వంటి దుకాణాల్లో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించినా,విక్రయించినా మొదటి తప్పుగా 2500 రూపాయలు జరిమానా విధించి ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకుంటామన్నారు. రెండో తప్పుగా పరిగణించినట్లైతే 5000రూపాయల వరకు జరిమానా విధించడంతో పాటు వ్యాపార విక్రయ దుఖానాన్ని మూసివేస్తామని తెలిపారు. అలాగే దుఖాణాలు, సంస్థలు, మాల్స్, ప్లాస్టిక్ నిర్వాహకులు వంటి వాటిలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తి దిగుమతిపై తొలిసారి పట్టుబడితే 20వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామన్నారు. రెండోసారి పట్టుబడిన వారికి 40వేల రూపాయల వరకు జరిమానా విధించడంతో పాటు ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకుని ట్రేడు లైసెన్స్‌లు,ఇతర లైసెన్స్‌లు రద్దు చేస్తామని శ్రీరాములునాయుడు హెచ్చరించారు. అలాంటి వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేసారు. నగర పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రవేటు కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది,వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ప్రకారం వినియోగించరాదని ఆయన పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించినవారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# 5వ సచివాలయ కార్యదర్శుల బదిలీకి రంగం సిద్ధం..!

## 'వార్త'కు స్పందన

**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలోని ఐదో సచివాలయ కార్యదర్శుల బదిలీకి రంగం సిద్ధం అయింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 30వ తేదీన 'వార్డు సచివాలయ కార్యదర్శుల మధ్య కోల్డ్‌వార్' అనే శీర్షికతో వార్తలో వచ్చిన వార్తపై కమిషనర్ శ్రీరాములునాయుడు స్పందించారు.దీనికి సంబంధించిన పూర్వ పరాలను తెలుసుకుని నివేదిక తయారు చేయాలని సీనియర్ అసిస్టెంట్(ఎస్1) ఎం.అప్పల రాజును ఆదేశించారు. ఈ మేరకు సచివాలయానికి వెళ్లి విచారణ చేపట్టి నివేదికను సిద్ధం చేసినట్లు తెలిసింది.

# 'బిసి మహాసభను విజయవంతం చేయాలి

## – ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



**గజపతినగరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఈనెల 7వ తేదీన విజయవాడలో తలపెట్టిన బి.సి మహాసభను విజయవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ మహాసభకు ఎంపిక చేసిన ముఖ్య నాయకులు తరలి రావాలన్నారు. నియోజకవర్గం నుంచి 1300మంది బిసి ప్రతినిధులున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం బిసిలకు మేలు చేయని విధంగా జగన్మోహనరెడ్డి బిసిలకు సముచిత స్థానం కల్పించారన్నారు. మంత్రివర్గంలో 10మంది బిసిలకు అవకాశం కల్పించారని,మరొకరికి స్పీకర్ పదవి ఇచ్చిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు బెల్లాన జ్ఞానదీపిక,చల్లా చల్లం నాయుడు, జడ్పీటిసిలు వర్రి నరసింహమూర్తి,రైతు రాజేశ్వరి,ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి నారాయణమూర్తి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, కడుబండి రమేష్, సంజీవరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్,వైకాపా నాయకులు రెడ్డి పద్మావతి,మండల సురేష్, పల్లి సంజీవరావు, కరణం ఆదినారాయణ,కర్రి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్ల ప్రేమతత్వాన్ని అలవర్చాలి



**గరివిడి,డిసెంబర్ 3 ప్రభాతవార్త :** వికలాంగులను ఆదరించి ఆప్యాయతతో పలకరించాలని గరివిడి మండల జెడ్పీటిసి సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. వికలాంగుల పట్ల ప్రేమ,అనురాగాలు సమాజకులు చూపించాలన్నారు. వికలాంగత్వాన్ని చిన్నచూపు చూస్తే వికలాంగుల మనసులు మరింత కృంగిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు స్థానిక భవిత కేంద్రంలో గొరజాన రామారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటిసి వాకాడ వికలాంగులతో కాసేపు ముచ్చటించారు. కేక్ తినిపించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. వికలాంగుల దినోత్సవ ప్రాధాన్యతను వ్యక్తలు ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వం వికలాంగ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,ఇతర అంశాలను వాకాడ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రామారావు,మండల పరిషత్ పరిపాలనాధికారి కృష్ణమూర్తి,మాజీ ఎంపిపి కొణిశ కృష్ణంనాయుడు, నారాయణమ్మ, గొరజాన వెంకటరమణారావు,మోహనకృష్ణ పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

# బాల్య వివాహాలు మహా నేరం



**గంట్యాడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మండలంలోని పెనసాం,పెదవేమలి గ్రామాల్లో లింగాధారిత వివక్షతలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ప్రచారంలో భాగంగా బాల్య వివాహాలు అనే అంశంపై వైఎస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలు మహానేరమని బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై చట్టాలు కఠినంగా వ్యవహరిస్తాయన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు ఖచ్చితంగా బాల్య వివాహాలు చేసిన వారి సమాచారం తక్షణమే అందించి బాల్య వివాహాలను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శైలేష్,సిసిలు చినబాబు,అచ్చంనాయుడు,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే



**బొబ్బిలి డిసెంబర్ 3 ప్రభాతవార్త ::** సమస్యలు పరిష్కారమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన ప్పలనాయుడు అన్నారు. శనివారం మండలంలో రంగరాయపురం సచివాలయంలో పరిధిలో ఉన్న చెల్లారపువలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత మూడేళ్లలో 95శాతం సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, గేదెల సత్యనారాయణ, కోట గొవింద, నారాయణరావు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతోనే వత్తిడిని అధిగమించాలి

## – సెంచూరియన్ విసి జిఎస్ఎన్ రాజు



**విజయనగరం, డిసెంబరు 3 ప్రభాతవార్త :** విద్యార్థులు ఏకాగ్రతతోనే వత్తిడిని అధిగమించాలని ఇక్కడి సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయంలో బ్రేకింగ్ అడిషన్స్ టు నెగెటివ్ ఎమోషన్స్ అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మరో అతిథి దీపక్ మాట్లాడుతూ చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలంటే ధ్యానంతోనే సాధ్యమని అనఆనరు. ధ్యానం మనిషి మెదడులోని వెల్కో అను భాగం చెడు స్పందనలను, టెప్లాన్ నుంచి స్పందనలను నియంత్రిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ ఎస్విజి రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్ఓఇటి డీన్ ప్రొఫెసర్ కె.కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర ఆర్ఎస్ వర్మ, ప్రొఫెసర్ సన్నీడియోల్, బిబిఎ, ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి కల్పనకు రూ.80 కోట్లు : ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం రూరల్,డిసెంబర్ 3 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపిపి అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ధాన్యం కొనుగోలుపై జరిగిన చర్చిలో పార్వతీపురం మండల పరిధిలో 21 సచివాలయాలు ఉండగా 17 సచివాలయాల ద్వారా రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని,ఆయా రైతు భరోసా కేంద్రాలను ఎ,బి,సి క్యాటగిరీలుగా విభజించడం జరిగిందని,మండంలో 36,800మెట్రిక్ టన్నుల అల్లుడు ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే రైతులకు 8లక్షల ధాన్యం కేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు పండించే ధాన్యం ప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతు అధైర్యపడాల్సిన అవసరం లేదని, మధ్యవర్తుల ప్రమేయం ఉండదని ఎమ్మెల్యే తెలిపారు. పార్వతీపురం మండలంలో 2139 ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అందులో 682 బిఎల్ స్థాయిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జి శోభారాణి, ఎఎంసి ఛైర్‌పర్సన్ ఎం.భాగ్యశ్రీ,వైస్ ఎంపిపిలు సిద్ధ జగన్నాథరావు,పూడు శంకర్రావు, ఎమ్పీడిఓ,మండల ఎ.ఓ,వివిధ గ్రామాల సర్పంచులు,ఎమ్పీటిసిలు,ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**సాలూరు,డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోటవీధిలో ఉన్న సూర్యమహల్ వేదికగా శనివారం ఉదయం సోషల్ వర్కర్ జిల్లెల్ల సీతారం ఆధ్వర్యంలో మదర్‌థెరీసా దివ్యాంగుల సంక్షేమ సంఘం,రాజరాజేశ్వరి మహిళా దివ్యాంగుల సంక్షేమ సంఘం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సిడిసి అధినేత ఎస్.అన్నపూర్ణ,రిస్పాస్ సంస్థ ప్రతినిధి రవీంద్రన్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. సీతారాం మాట్లాడుతూ ఈ సంస్థల ద్వారా దివ్యాంగుల స్వయం ఉపాధి రుణాల సహాయం అందుకుని ఎంతోమంది జీవనోపాధి పొందారని తెలిపారు. అనంతరం అన్నపూర్ణ,రవీంద్రన్ చేతుల మీదుగా సోషల్‌వర్కర్ సీతారాంకు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం వందలాది మంది దివ్యాంగులకు రగ్గులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పి.రవితేజ,కె.కోటేశ్వరరావు,యు.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 04 డిసెంబర్ 2022

# ఫలకం వాలకం ఇలా మారిందా

## – అమ్మ బదులు కొడుకు పేరు..!



**విజయనగరం కార్పొరేషన్,డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఇది అధికారుల ప్రభుభక్తికి పరాకాష్ట..ఏం చేస్తున్నారో..ఏది తప్పో..ఏది ఒప్పో తెలియ నంత మత్తులో పడిపోయి శిలాఫలకం సాక్షిగా చేసిన చారిత్రక తప్పిదం. ఇందులో ఎన్ని కోణాలు దాగి ఉన్నాయో..ఇంతకీ విషయం ఏంటంటే..అది నగరం పరిధిలోని అత్యంత ప్రధాన రహదారి.. మయూరి జంక్షన్ నుండి బాలాజీ జంక్షన్ వరకు రోడ్డు నిర్మాణం. శంకుస్థాపన కార్యక్రమం సాక్షాత్తూ డిప్యూటీ స్పీకర్, విజయనగరం ఎమ్మెల్యే చేతుల మీదుగా శుక్రవారం జరిగింది. సరే.. కార్యక్రమం దాని స్థాయిలో అది జరిగిపోయింది. అసలు కథ శిలాఫలకంలో ఉంది. విషయ మేమిటంటే ఇక్కడ మహిళా సాధికారతకు చెప్పలేనంత దోషం జరిగిపోయింది. శిలాఫలకంపై యథావిధిగా వచ్చిన వారి పేర్లు.. రాని వారి పేర్లు పొందుపరిచేశారు. అయితే కార్పొరేటర్ల పేర్ల దగ్గరే తిరకాసు జరిగిపోయింది. ముగ్గురు కార్పొరేటర్లుకు సంబంధం ఉన్న వ్యవహారంలో 33వ వార్డు కార్పొరేటరు జి.వి రంగారావు,32వ వార్డు కార్పొరేటర్ భోగాపురపు వరలక్ష్మి పేర్లు యధాతథంగా వచ్చాయి. అయితే 25వ వార్డు కార్పొరేటరు యడ్ల కృష్ణవేణి పేరు లేపేశారు.పొరపాటున విస్మరిస్తే అదో లెక్క.కానీ కార్పొరేటరు పేరు బదులు ఆమె కుమారుని పేరు వేయడం ఎంతవరకు సమంజసం.యడ్ల కృష్ణవేణి పేరుకు బదులుగా యడ్ల రాజేష్ పేరు చోటు చేసుకోవడం విడ్డూరం.మామూలుగా తల్లి తరఫున కొడుకు వ్యవహారాలను చక్కబెడుతున్నారన్నది బహిరంగ రహస్యమే.అయితే శిలాఫలకం మీద రాజేష్ పేరు వేసి శభాష్ అనిపించుకోవాల్సిన చోట అభాసుపాలు చేసారు. ఇది తెలిసి చేసిన తప్పు..సమర్థించుకోలేని మేటర్..ఆర్అండ్‌బి అధికారులు ప్రధానంగా బాధ్యత వహించాలని అంటున్నా,మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నట్టో.. ఇంతకీ స్వామి దృష్టికి వెళ్లిందా..వెళ్లి మిన్నుకున్నారా..!?

# ద్వితీయ శ్రేణి న్యాయస్థానాన్ని తనిఖీ చేసిన సీనియర్ సివిల్‌జడ్జి



**శృంగవరపుకోట,డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ఎస్.కోట పట్టణంలోని ద్వితీయ శ్రేణి న్యాయస్థానాన్ని(సెకెండ్ క్లాస్ కోర్టు)జిల్లాలోని బొబ్బిలికి చెందిన సివిల్ జడ్జి టి.వాసుదేవన్ శనివారం వార్షిక తనిఖీలు చేసారు.ఈ సందర్భంగా సెకెండ్‌క్లాస్ కోర్టులోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ,సెకెండ్‌క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు,సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవన్ వెంట జూనియర్ సివిల్‌జడ్జి సబ్బవరపువాణి,ఇన్‌స్పెక్షన్ స్టాఫ్ ఉపేంద్ర,(కొత్తవలస కోర్టు హెచ్.సి) మోహనరావు (ఎస్.కోట కోర్టు సీనియర్ అసిస్టెంట్),ఫస్ట్‌క్లాస్ కోర్టు హెచ్.సి సంపత్ ఉన్నారు.

# ఆ ఇద్దరూ మారారా.. మారరా..!?





**విజయనగరం (ప్రభాత వార్త) :** అగ్రస్థానానికి చేరుకోవడం కొందరికి సులువు.. ఇంకొందరికి కష్టం.. అయితే ఆ స్థానాన్ని నిలుపుకోవడం మాత్రం ఎవరికైనా కష్టమే.. క్లిష్టమే..! అశోక్ గజపతి రాజు అనే వ్యక్తి రాజకుటుంబం నుంచి రాజకీయాల్లోకి సత్తికాలంలో అడుగుపెట్టారు గనుక.. ఆ రోజుల్లో ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ వంటి వేదిక లభించింది గనక ఆయన అగ్రస్థానానికి చేరుకోవడంలో ఆయనకు సులువుగా సాధ్యమైంది.

అయితే సత్తిబాబు ప్రస్థానం అలా నల్లేరుపై నడకలా సాగలేదు. ఆయన అదోలాంటి ప్రజాస్వామ్యానికి పట్టెంది పేరైన కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టారు. అప్పటికి కాంగ్రెస్ పార్టీ హేమాహేమీలతో కిక్కిరిసి ఉంది. ఆ అతిరథుల నడుమ మహారధి వంటి పెనుమత్స సాంబశివరాజు వెనక సంవత్సరాల పాటు తిరిగి తనకూ ఒక రోజు రాకపోదా అన్న ఆలోచనతో.. "వస్తే..వచ్చాక" ఏం చెయ్యాలి.. ఆపై ఏం సాధించాలి.. ఎలా సాధించాలి అన్న విషయంలో పథకాలు రచించుకున్న నిశ్శబ్ద మేధావి బొత్స సత్యనారాయణ..!

సరే.. జరిగిన తీరు ఎలాగైనా గాని అశోక్ గజపతిరాజు.. సత్తిబాబు ఇద్దరూ ఇటు జిల్లా రాజకీయాల్లోనే కాక రాష్ట్ర రాజకీయాల్లో కూడా అగ్రస్థానానికి చేరుకుని ఒకరు తెలుగుదేశం వ్యవహారాలను.. ఇంకొకరు కాంగ్రెస్.. వైసీపీ జమానాలను శాసించే స్థితికి ఎదిగారు. ఇప్పుడిక అసలు కథ..

ఆ దిగ్గజాల ఆధిపత్యం ఇప్పుడు ప్రమాదంలో పడింది.. అశోక్ గజపతిరాజు సరే.. మూడున్నర సంవత్సరాల నుంచి వైభోగం మసకబారి ప్రధానంగా నంబర్ 5 బంగళాకే పరిమితమై ఉంటున్నారు. నిజానికి ఈ విషయంలో ఆయన కంటే పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడే ప్రధానంగా బాధ్యుడు.. 2019 ఎన్నికలకు కొంత ముందు వరకు కూడా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా అఖండంగా వెలిగిపోతున్న అశోక్ గజపతిరాజు చంద్రబాబు తీసుకున్న నిర్ణయం కారణంగా ఒక్కసారిగా మాజీ కేంద్ర మంత్రి అనే టైటిల్‌తో మిగిలిపోయారు. అయినా గానీ ఆయన ఎన్నికల వరకు ఎంపీగానే ఉన్నారు. ఆ హోదా ముందు కూడా మాజీ అనే పదం చేరిపోవడానికి పూర్తిగా అశోక్ గజపతి రాజే బాధ్యులు..! ఇంకా రాజుల జమానా నడుస్తున్నట్టు అశోక్ గజపతి మొన్న 2019లో అప్పటి కప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యే మీసాల గీతను పక్కకి తప్పించి తన కుమార్తె అదితిని తెరపైకి తెచ్చి విజయనగరం అసెంబ్లీ టికెట్ కట్టబెట్టారు. ఆమె అభ్యర్థిత్వాన్ని విజయనగరం జనాలు ఆమోదించలేకపోయారు అనే కన్నా గీతను తప్పించిన తీరును జీర్ణించుకోలేదు.. రాష్ట్ర వ్యాప్తంగా వీచిన జగన్ గాలి కారణంగా అశోక్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతే విజయనగరంలో జరిగిన తప్పుడు నిర్ణయం వల్ల అదితి పరాజయం పాలయ్యారు. మొత్తానికి అబ్బాకూతుళ్లిద్దరూ ఫెయిలైపోయారు. గీతకు గాక తన కుమార్తెకు టికెట్ ఇప్పించుకోవాలని అనుకున్నప్పుడు అదితిని విజయనగరం ప్రజలకు ముందుగానే దగ్గర చేసి ఉండాల్సింది.. అది చెయ్యలేదు. పోనీ గీతను తప్పించే ముందు ఆమెను ఒప్పించలేదు. అసలు అశోకే మరోసారి విజయనగరం అసెంబ్లీ నుంచి మరోసారి బరిలోకి దిగి తనకు దూరమైన ప్రజలకు మళ్లీ దగ్గరయ్యే ప్రయత్నం చేసి ఉండాల్సింది. విజయనగరం ప్రజలకు అశోక్ అంటే ఎనలేని గౌరవం. ఆయన చాలా సందర్భాల్లో తాము కోరిన పనులు చెయ్యకపోయినా.. అందుబాటులో ఉండకపోయినా.. నియోజకవర్గం అభివృద్ధి గురించి ఆశించిన స్థాయిలో పట్టించుకోకపోయినా ఆయన్ను పదేపదే గెలిపిస్తునే ఉన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయనగరం ప్రజలు ఆయనకు పెద్ద ఎత్తున మద్దతు పలికారన్న సంగతి క్రాస్ ఓటింగ్ ద్వారా విదితమైంది. అదే గనక ఆయనే అసెంబ్లీకి పోటీ చేసి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో.. ఆయన విజయనగరం ఎమ్మెల్యే అయి ఉంటే మొన్న మున్సిపల్ ఎన్నికల ముఖచిత్రం మారి ఉండదా.. ఆయన చేసిన తప్పుల వల్ల మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులు ఇడుముల పాలు కాలేదా! గీత అన్యాయం అయిపోలేదా.. తెలుగుదేశం దెబ్బ తినలేదా..! ఈ కథ ఇలా ఎంత చెప్పినా తరగనిది.. మరోసారి చర్చించవచ్చు..!

ఇక బొత్స సంగతి.. ఆయన ఒకనాడు పూర్తిగా ప్రజల మనిషి.. పదవి లేనప్పుడు ప్రజల్లో ఒకడు.. సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ అయినప్పుడు ప్రజల ప్రతినిధి.. వారి కోసం ఎమ్మెల్యేలు.. మంత్రులు.. ఎంపీలను అడిగో.. నిలదీసో ప్రజల పక్షాన ఉండేవారు.. ఎంపి అయ్యాక ప్రజానాయకుడై ఎంపి అనే పదవికే కొత్త నిర్వచనం చూపిన ఒకే ఒక్కడు.. అంతవరకు జనానికి తెలిసిన.. చూసిన ఎంపిలు వేరు.. ఢిల్లీలో ఉంటూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండక ఎప్పుడూ పెద్ద కార్లలో.. విమానాల్లో తిరిగే ఖరీదైన జీవి.. కాని సత్తిబాబు అలా కాదు.. ఎప్పుడు ఎవరు ఏ పని మీద వెళ్లినా చేసి పెట్టారు. అప్పటికి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నా తనను నమ్ముకున్న ప్రజలకు పనులు చేయించగలిగేవారు.. అదే జోరుతో విజయనగరం జిల్లా పరిషత్తును కాంగ్రెస్ అధీనంలోకి తెచ్చారు. ప్రజల మనిషిగా.. అందరికీ తలలో నాలుకగా ఉంటూ.. కార్యకర్తలకు పెద్దన్నలా వ్యవహరిస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేశారు. ఫలితంగా 2004 ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం కట్టబెట్టడమే గాక తన కుటుంబం నుంచి నలుగురిని గెలిపించుకోగలిగారు. మంత్రి అయ్యారు.. ఒక వెలుగు వెలిగిపోయారు..!

రాజశేఖరరెడ్డి జీవించి ఉన్నంతకాలం సత్తిబాబు ప్రభ అఖండంగా వెలిగిపోయింది. ఆ తర్వాత కూడా జమానా కొనసాగించినా ముఖ్యమంత్రి పదవిపై కన్నేసి అందుకు అనుకూలంగా రాజకీయాలు నెరపి ఎక్కువగా హైదరాబాదులో ఉండిపోయి శత్రువులను పెంచుకోవడం సంగతి అటుంచితే జిల్లాలో ప్రజలకు దూరం అవుతూ వచ్చారు. ఈలోగా సొంత ఊళ్ళో.. సొంత నియోజకవర్గంలో పరిస్థితులు ఆయన చెయ్యి దాటడం మొదలైంది.. కింది స్థాయి నాయకులు.. కార్యకర్తలు ఆయనకు దూరం అయ్యారు. ఇక సమైక్యాంధ్ర ఉద్యమం సమయంలో ఆయన ప్రభ మరింతగా మసకబారిపోయింది. ఫలితం.. 2014 ఎన్నికల్లో చీపురుపల్లిలో పరాజయం! పోనీ.. 2014..19 మధ్యకాలంలో ఖాళీగా ఉన్న సందర్భంలో కూడా ప్రజలకి చేరువ అయ్యే ప్రయత్నాలు చెయ్యక ఎక్కువగా విజయవాడ.. లేదా ఇతర ప్రాంతాల్లో ఉంటూ ఎప్పుడు ఇక్కడికి వస్తున్నారో.. వెళ్తున్నారో జనాలకు.. కనీసం హార్డ్ కోర్ అభిమానులకి సైతం తెలియని పరిస్థితిలో గడిపారు.. అయినా 2019లో గెలిచి మళ్లీ మంత్రి అయ్యారు. ఇప్పుడైనాగాని పరిస్థితిని తెలుసుకుని మళ్లీ ప్రజల్లో ఒకడిగా మసలే ప్రయత్నం చేస్తున్నారా.. అంటే ఆ దాఖలాలు పెద్దగా కనిపించడం లేదు.

**ఇప్పటికైనా ఆ ఇద్దరూ మారారా..**

**రేపటి కథనంలో చర్చించి ఈ పరంపరకు తెర దించుదాం..!**

4-12Pg10:Layout 1 12/4/22 12:36 AM Page 1





## మలేసియా ఎయిర్‌లైన్స్‌పై దీపక్‌చాహర్ ఆగ్రహం

**ఢాకా:** టీమిండియా స్టార్‌పేసర్ దీపక్‌చాహర్‌కు చేదు అనుభవం ఎదురైంది. బంగ్లాతో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికైన దీపక్ చాహర్ మలేసియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంలో అక్కడకు చేరాడు. కానీ మలేసియా ఎయిర్‌లైన్స్‌సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా దీపక్‌చాహర్ లగేజి రాలేదు. ఆదివారం ఢాకా వేదికగా జరిగే తొలివన్డేలో బంగ్లాదేశ్‌తో టీమిండియా పోటీపడుతోంది. తన లగేజి ఇంకా రాకపోవడంతో మ్యాచ్ ఎలా ఆడాలని దీపక్ మలేసియా ఎయిర్‌లైన్స్‌ను నిలదీసాడు. విమానం దిగి 24 గంటలు గడిచినా ఇంతవరకూ లగేజి రాలేదని మండిపడ్డాడు. అత్యంత చెత్తసర్వీస్ అంటూ ట్విట్టర్ వేదికగా అసహనం వ్యక్తంచేసాడు. ముందు ఎలాంటి సమాచారంలేకుండా విమానంమార్చారు. బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించినా తినడానికి ఫుడ్ ఇవ్వలేదు. గత 24 గంటలుగా నా లగేజి కోసం ఎదురుచూస్తున్నా. అసలు రేపు తొలివన్డే మ్యాచ్‌ను ఎలా ఆడాలి. అత్యంత చెత్తసర్వీస్ అని ఆగ్రహం వ్యక్తంచేస్తూ మలేసియా ఎయిర్‌లైన్స్‌కు ట్యాగ్‌చేసాడు. విమానసంస్థకూడా భారత పేసర్‌కు క్షమాపణలు చెప్పింది. మాప్రతినిధి మిమ్మల్ని స్వయంగా సంప్రదిస్తారని చెపుతూ మలేసియా ఎయిర్‌లైన్స్ క్షమాపణలు చెప్పింది. సంస్థ అంతర్గత విచారణచేపట్టింది. బాధ్యులపై చర్యలకు సిద్ధం అయింది. మలేసియా ఎయిర్‌లైన్స్‌లో ఇలాంటివి సర్వసాధారణమని ప్రజలు రోజూ ఇలాంటి బాధలు ఎదుర్కొంటారని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తాయి. సెలబ్రిటీలు ఫిర్యాదుచేస్తేనే సంస్థ స్పందిస్తుందని మండిపడ్డారు.

## ఫిఫా టోర్నీల్లో మొదటిసారి మహిళా రిఫరీలు

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ పోటీల్లో తొలిసారి మహిళా రిఫరీలు పాల్గొన్న రికార్డు ఈసారి పోటీల్లో కనిపించింది. జర్మనీ, కోస్టారికా మ్యాచ్‌కు ముగ్గురు మహిళలు రిఫరీలుగా వ్యవహరించారు. పురుషులప్రపంచకప్‌మ్యాచ్‌లో ఇలా జరగడం ఇదే మొదటిసారి. స్టెఫానీ ప్రాఫర్ట్(ఫ్రాన్స్) ఫీల్డ్ రిఫరీగాను, బ్రెజిల్‌కు చెందిన న్యూజాబ్యాక్, మెక్సికోనుంచి కరెనడియాజ్‌లు అసిస్టెంట్ రిఫరీలుగా పనిచేసారు. తర్వాత మ్యాచ్‌ల్లో రువాండానుంచి సలీమా ముకన్‌సంగా, జపాన్‌నుంచి యోషిమి యామషిటాలు ఫీల్డ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు. 38ఏళ్ల స్టెఫానీ 2019లో లివర్‌పూల్ చెల్సీ జట్లమధ్య యూరోపియన్‌కప్ పురుషుల సూపర్‌కప్ ఫైనల్‌లో 2020లో ఛాంపియన్స్ లీగ్‌మ్యాచ్‌లో గత సీజన్‌లోఫ్రెంచ్‌కప్ ఫైనల్‌లోనూ రిఫరీగా వ్యవహరించింది.

# సిఎస్కే తదుపరి కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్!



**చెన్నై:** ఐపిఎల్ వచ్చేసీజన్లకుగాను చెన్నై సూపర్‌కింగ్స్ తదుపరి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అవుతాడన్న అంచనాలున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈసీజన్‌లోనే రుతురాజ్ చెన్నై పగ్గాలుచేపట్టే ఛాన్స్ ఉంది. ప్రస్తుత కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ కెరీర్‌చివరిదశకు రావడంతో చెన్నై కొత్తసారథి ఎంపికపై కసరత్తులుచేస్తోంది. ఐపిఎల్ 2023సీజన్‌తో ధోనీ ఆటకు పూర్తిస్థాయి వీడ్కోలు పలుకుతాడని అంచనా. రెండేళ్ళ క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయిన ధోనీ కేవలం ఐపిఎల్ మాత్రమే ఆడుతున్నాడు. కరోనా కారణంగా గడచిన మూడుసీజన్లు సొంతమైదానాల్లో జరగలేదు. ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం కూడా వాయిదా వేసాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లోనే వీడ్కోలుపలికేందుకు యత్నించినా జట్టుకు సరైన సారథి లేకపోవడం సొంత అభిమానులమధ్య వీడ్కోలుపలకాలన్న ఆలోచనతో నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. దోనీసూచనలతో రవీంద్రజడేజాకు గత ఐపిఎల్‌లో బాధ్యతలు అప్పగించిన చెన్నై మేనేజ్‌మెంట్ మూల్యం చెల్లించింది. ఆతని కెప్టెన్సీపై వేటువేసిన చెన్నై మళ్లీ ధోనీకే బాధ్యతలు అప్పగించింది. ధోనీ ఈ ఏడాదికిమించి ఆడలేనిపరిస్థితి ఉండటంతో ఆతని వారసుడిని ఎంపికచేసే పరిస్థితి వచ్చింది. ఐపిఎల్2021 సీజన్‌లో ఒంటిచేత్తో జట్టుకు టైటిల్ అందించిన రుతురాజ్ గైక్వాడ్‌ను సిఎస్‌కే తతుపరి కెప్టెన్‌గా ఎంపికచేయాలని భావిస్తోంది. 2021 ఐపిఎల్‌లో 635పరుగులతో ఆరెంజ్‌క్యాప్ అందుకున్న రుతురాజ్ ఐపిఎల్ 2022లోమాత్రం విఫలం అయ్యాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆతడు నిలకడగా రాణించాడు. సయ్యద్‌ముస్తాక్ అలీట్రోఫీతోపాటు విజయ్ హజారే ట్రోఫీలోను దుమ్మురేపాడు. మహారాష్ట్ర క్రికెట్ జట్టును కెప్టెన్‌గా తొలిసారి ఫైనల్‌కు చేర్చాడు.

సౌరాష్ట్రతోజరిగిన టైటిల్‌ఫైట్‌లోనూ టీమ్ అంతా విఫలం అయినా ఒక్కడే సెంచరీతో జట్టుకు జీవంపోసాడు. ఐదు ఇన్నింగ్స్‌లో 660 పరుగులుచేసాడు. వాటిలో ఓడబుల్ సెంచరీకూడా ఉంది. అత్యధిక స్కోరు 220 నాటౌట్. తన బ్యాటింగ్‌తో మహారాష్ట్రను రుతురాజ్ ఒంటిచేత్తో ఫైనల్‌కు చేర్చాడు. అందువల్లనే సిఎస్కే కెప్టెన్సీకి రుతురాజ్‌పేరుపరిశీలనలో ఉంది. టీమ్ సిఇఒతోపాటు కోచ్‌లు కూడా రుతురాజ్‌పట్ల సుముఖంగా ఉన్నారు. ధోనీ గ్రీన్‌సిగ్నల్‌ఇస్తే ఇక కెప్టెన్సీ తదుపరికెప్టెన్‌ను ప్రకటిస్తారు. సిఎస్‌కే మాజీ బ్యాటర్ మైక్ హస్సీకూడా అదే సరైనదన్నాడు.

## మ్యాచ్‌గెలిచినా టోర్నీనుంచి ఉరుగ్వే వెనక్కి!



**అల్‌వాక్రా:** ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో రెండుసార్లు ఛాంపియన్ అయిన ఉరుగ్వేకు నిరాశకలిగింది. జట్టుకసిదీరా ఆడినా ఫలితం లేకపోయింది. గ్రూప్‌హెచ్‌లో జరిగిన చివరి లీగ్‌మ్యాచ్‌లో 2:0తో ఘనాను చిత్తుచేసింది. మరోవైపు ఇదేగ్రూప్‌లో పోర్చుగల్ దక్షిణకొరియా జట్లమధ్యపోరు డ్రాదిశగా సాగింది. కానీ ఇంజూరీ టైమ్‌లో గోల్‌కొట్టిన దక్షిణకొరియా 2:1తో పోర్చుగల్‌కు షాకిచ్చింది. దీనితో ఉరుగ్వేకు షాక్ ఇచ్చినట్లయింది. 2:0తో గెలిస్తే చాలనుకుంటే మరో గోల్ ఉరుగ్వే కొట్టాల్సి వచ్చింది. అప్పటికే మ్యాచ్ చివరిదశకు రావడంతో ఉరుగ్వే ఇంకో గోల్‌చేసేందుకు మరింత దూకుడుగా ఆడింది.

ఈక్రమంలో జట్టుకు కొన్ని గోల్స్ ఛాన్స్ వచ్చినా ప్రత్యర్థి కీపర్ లాఘవంగా అడ్డుకున్నాడు. చివరకు ఉరుగ్వే గెలిచినా గ్రూప్‌దశనుంచే వెనుదిరగడంతో జట్టు నిరాశకు లోనయింది. ఘనాతోమ్యాచ్‌లో ఉరుగ్వే ఆటగాడు డి అరస్కెటా 32 నిమిషాల్లో గోల్‌చేసి ఉరుగ్వేను గెలిపించాడు. 21వ నిమిషంలో ఘనాకు పెనాల్టీపాయింట్ లభించినా జట్టుకెప్టెన్ అయెవ్ సద్వినియోగంచేయలేకపోయాడు. ఐదునిమిషాల తర్వాత అస్కరేటా ఆరునిమిషాల వ్యవధిలో రెండు గోల్స్‌కొట్టి ఘనా కోలుకోలేకుండాచేసాడు.

ముందుగా కెప్టెన్ సువారెజ్ రీబౌండ్‌షాట్‌ను నెట్‌లోకి పంపిన అస్కరేటా కాసేపటికే సువారెజ్ పాస్‌తో మరోగోల్‌సాధించాడు. తన చివరివరల్డ్‌కప్‌లో జట్టు కనీసం నాకౌట్‌కు కూడాచేరకపోవడంతో ఉరుగ్వే స్టార్ ఆటగాడు సువారెజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. ఆరుపాయింట్లతోగ్రూప్‌హెచ్ టాపర్‌గా పోర్చుగల్ తదుపరి రౌండ్‌కు చేరింది. దక్షిణకొరియా ఉరుగ్వే చెరో నాలుగేసి పాయింట్లతో ఉన్నా ఎక్కువగోల్స్ చేసిన కొరియా జట్టు ఉరుగ్వేను వెనక్కి నెట్టి నాకౌట్‌లోకి చేరింది. ఉరుగ్వేతోపాటు ఘనా కూడా టోర్నీనుంచి నిష్క్రమించాయి.



## షఫీ ఔట్, ఉమ్రాన్ ఇన్

### బంగ్లా వన్డేసిరీస్‌కు సిద్ధం అయిన టీమిండియా

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో ఆదివారంనుంచి మొదలవుతున్న సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. గాయం కారణంగా సీనియర్‌పేసర్ మహ్మద్‌షమీ సిరీస్‌కు దూరం అయ్యాడు షమీ బుజం గాయంతో ఇబ్బందిపడుతున్నట్లు బిసిసిఐ తెలిపింది. షమీ స్థానంలో భారతయువపేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు జట్టులో ఛాన్స్ ఇచ్చినట్లు ట్వీట్ చేసారు. ఆస్ట్రేలియాలో జరిగిన టి20 ప్రపంచకప్ తర్వాత షమీ తిరిగి వచ్చాడు. ట్రైనింగ్‌లోనే చేతికి గాయం అయింది ఎన్‌సిఎలోఉన్న షమీ బంగ్లాదేశ్‌కు వెళ్లలేదు. షమీ గాయంపై క్లారిటీ రావాలి. షమీ వన్డేసిరీస్‌తోపాటు టెస్ట్‌సిరీస్‌కు కూడా దూరం అవుతాడని అంచనా. ఇప్పటికే బుమ్రా టీమ్‌లో లేడు. ఇపుడు షమీకూడా దూరం కావడం లోటుగా ఉంది. టీమిండియా బంగ్లాటూర్‌లో మూడు వన్డేలు రెండుటెస్టులు ఆడుతుంది. ఆదివారం తొలి వన్డే ఉదయం 12.30 గంటలకు ప్రారంభం అవుతుంది. టి20 ప్రపంచకప్ తర్వాత విశ్రాంతిలో ఉన్న కెప్టెన్ రోహిత్ వైస్‌కెప్టెన్ రాహుల్, కోహ్లీ తిరిగి టీమ్‌లోకి వచ్చారు. గాయపడిన షమీ స్థానంలో ఉమ్రాన్ మాలిక్‌ను జట్టులోకి ఎంపికచేసారు. న్యూజిలాండ్‌తో జరిగినవన్డే సిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన మాలిక్ ఆసిరీస్‌లో రెండు వన్డేలు ఆడి మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. తొలివన్డే ఆదివారం, రెండోవన్డే ఏడోతేదీ, మూడో వన్డే పదవ తేదీ జరుగుతాయి. మూడు వన్డేమ్యాచ్‌లు మధ్యాహ్నం 12.30 గంటలనుంచి ప్రారంభం అవుతాయి. 14నుంచి 18వరకూ ఛట్టోగ్రమ్ వేదికగా తొలిటెస్ట్, 22నుంచి 26వరకూ ఢాకా వేదికగా రెండోటెస్ట్ జరుగుతుంది. ఈ రెండూ కూడా ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతాయి. జట్టుపరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్; శిఖర్‌ధావన్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, వికెట్‌కీపర్‌గా రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్ కీపర్‌గాను ఉంటారు. రాహుల్‌త్రిపాఠి, రజత్‌పాటిదార్, షాబాజ్ అహ్మద్, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్, కుల్‌దీప్‌సేన్, దీపక్ చాహర్, ఉమ్రాన్ మాలిక్ లుంటారు.

## తటస్థవేదికకు తరలిస్తే పాక్ జట్టు పాల్గొనే ప్రశ్నేలేదు: రమీజ్ రజా



**కరాచి:** ఆసియాకప్‌ను పాకిస్థాన్‌లో కాకుండా తటస్థ వేదికకకు బిసిసిఐ తన పలుకుబడితో మార్పిస్తే అక్కడకుసైతం పాక్‌జట్టు వెళ్లబోదని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ రమీజ్‌రజా స్పష్టంచేశాడు. అక్కడకూడా ఆసియాకప్‌టోర్నీని మేం బహిష్కరిస్తామని, పాక్‌లో కాకుండా ఎక్కడ జరిగినా మేం పాల్గొనబోమని తెలిపాడు. పాకిస్థాన్‌లోపరిస్థితులు మారిపోయాయని నిరూపించుకున్నాం. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు ఇక్కడ పర్యటించి వెళ్లాయి. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు పెట్టుకోడానికి రాజకీయాలు అడ్డుగా ఉన్నాయని తెలుసన్నాడు. పాకిస్థాన్ బెదిరింపులకు భయపడేదిలేదని బిసిసిఐ స్పష్టంచేస్తోంది. పాకిస్థాన్ వన్డేప్రపంచకప్ ఆడకపోతే తమకు వచ్చే నష్టం ఏమీలేదని, తాము పాకిస్థాన్‌కు మాత్రం వెళ్లేదిలేదని వెల్లడించింది. అసలు పాకిస్థాన్‌లో ఆసియాకప్ జరగదని, తటస్థ వేదికగా ఈ టోర్నీ జరుగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా అన్నాడు.

# వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, డిసెంబరు 3:** బులియన్ మార్కెట్ శనివారం కళకళలాడుతోంది. మొన్నటివరకు స్థిరంగా ఉన్న పసిడి ధర మళ్లీ బౌన్స్‌బ్యాక్ అయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల బంగారం ధర 200 రూపాయలు, 24 క్యారెట్ల ధర రూ.220 మేర పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.50,160గా నమోదవగా, 24 క్యారెట్ల ధర 10గ్రాముల ధర 54,720 రూపాయలకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,450, 24 క్యారెట్లు రూ.53,950, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.49,600, 24 క్యారెట్లు రూ.54,100లుగా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్లు రూ.49,450, 24 క్యారెట్లు రూ.53,950, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్ల ధర రూ.54వేలు, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950గా ఉంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24క్యారెట్ల ధర రూ.53,950 మేర పలుకుతోంది. వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్ల ధర రూ.54వేలు, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్లు రూ.54వేలుగా ఉంటోంది. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,600, 24 క్యారెట్ల ధర రూ.54,100గా పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.49,600, 24 క్యారెట్ల ధర రూ.54,100, కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.50,160, 24 క్యారెట్ల ధర రూ.54,720గా ఉంది. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.50,160, 24క్యారెట్లధర రూ.54,720గా నమోదైంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్ల ధర రూ.49,480, 24 క్యారెట్ల ధర రూ.53,980, నాగ్‌పూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950 మేర నమోదయ్యాయి. భువనేశ్వర్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950, మంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్ల ధర రూ.54వేలు, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950నమోదయ్యాయి.

## కాలర్ ఐడెంటిటీపై ట్రాయ్ విస్తృత కసరత్తు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** మోసపూరిత, వేధింపు కాల్స్‌కు అడ్డుకట్ట వేసే దిశగా తలపెట్టిన కాలర్ ఐడెంటిటీ (సిఎన్‌ఎపి) అంశంపై టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ చర్చాపత్రాన్ని రూపొందించింది. దీనిపై ప్రజలు డిసెంబర్ 27లోగా తమ అభిప్రాయాలు తెలపాలి. కౌంటర్ కామెంట్ల దాఖలుకు 2023 జనవరి 10 ఆఖరు తేదీ. సిఎన్‌ఎపి అమల్లోకి వస్తే కాల్ చేసే వారి పేరు మొబైల్ ఫోన్లలో డిస్‌ప్లే అవుతుంది. తద్వారా గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను స్వీకరించాలా వద్దా అనే విషయంలో తగు నిర్ణయం తీసుకునేందుకు ఉపయోగపడనుంది. ప్రస్తుతం ట్రూకాలర్, భారత్ కాలర్ ఐడి అండ్ యాంటీ స్పామ్ వంటి యాప్‌లు ఈ తరహా సర్వీసులు అందిస్తున్నాయి. అయితే ఈ యాప్‌లలోని సమాచార విశ్వసనీయతపై సందేహాలు నెలకొన్నాయి. ప్రతి టెలిఫోన్ యూజరు పేరు ధృవీకరించే డేటాబేస్ టెలికం సంస్థలకు అందుబాటులో ఉంటే కచ్చితత్వాన్ని పాటించేందుకు అవకాశం ఉంటుంది. దీనిపైనే సంబంధిత వర్గాల అభిప్రాయాలను సేకరించేందుకు ట్రాయ్ చర్చాపత్రాన్ని రూపొందించింది.

## షేర్‌చాట్ ఉద్యోగులకు షాక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ప్రపంచంలోని ఇతర దేశాల కంటే భారత దేశంలో ఆర్థికవృద్ధి మెరుగ్గా ఉందని చాలా మంది చెబుతున్నప్పటికీ, భారతదేశంలోని అనేక ప్రముఖ కంపెనీలు ఒకదాని తర్వాత ఒకటి తమ ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. తాజాగా దేశంలోని సోషల్ నెట్‌వర్కింగ్ విభాగంలో ప్రముఖ సంస్థ షేర్‌చాట్ కొంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్, టీమ్‌సెక్ మద్దతు గల మొహల్లా టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌డాట్ షేర్‌చాట్ మాతృ సంస్థ వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించడానికి చాలా ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఈ ప్రకటన షేర్‌చాట్ మరియు దాని అనుబంధ బ్రాండ్‌ల మొత్తం ఉద్యోగులను దిగ్భ్రాంతికి గురి చేసింది. తన ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ జీట్11ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా దాని 5శాతం మంది ఉద్యోగులను తొలగించింది. దీంతో దాదాపు 100 మంది ఉద్యోగులు ఉద్వాసనకు గురవుతారని, ఎక్కువగా నాన్ టెక్ ఉద్యోగులు, 11వ డివిజన్‌లోని టెక్ ఉద్యోగులందరినీ సర్చాద్, మోజ్ డివిజన్ల పరిధిలోకి చేర్చుతున్నట్లు జీత్ ప్రకటించారు. ఈ రిట్రెంచ్‌మెంట్ ద్వారా మొత్తం శ్రామిక శక్తిలో 5శాతం కంటే తక్కువ మంది మాత్రమే రీట్రెంచ్ చేయబడతారు. ఈ తొలగింపుతో, మొహల్లా టెక్ తన నిరంతర వృద్ధి మార్గంలో వేగంగా, మరింత దృఢంగా కదలగలదని పేర్కొంది. ప్రస్తుతం షేర్‌చాట్‌లో 2,200 మంది పని చేస్తున్నారు. షేర్‌చాట్‌ను 2015లో ఫరీద్ అహ్సాన్, అంకుష్ సచ్‌దేవా, భాను ప్రతాప్ సింగ్ స్థాపించారు. ప్రముఖ ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ డ్రీమ్11ని తీసుకోవడానికి సంస్థ ఫిబ్రవరి 2020లో జీట్11ని ప్రారంభించింది. ఇందులో క్రికెట్, ఫుట్‌బాల్ మ్యాచ్‌లపై బెట్ కట్టొచ్చు.

## ఓయో ఉద్యోగులకు ఉద్వాసన



**బెంగళూరు, నవంబరు 3:** దేశీయ కంపెనీ జియో కీలక నిర్ణయం తీసుకుంది. టెక్నాలజీ టీమ్‌లలో 600 ఎగ్జిక్యూటివ్‌లను తొలగించనున్నట్లు పేర్కొంది. అలాగే సేల్స్ విభాగంలో 250 మంది ఎగ్జిక్యూటివ్‌లను నియమిస్తున్నట్లు కంపెనీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఓయోలో ప్రధానంగా 3700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వ్యాపార నిర్వహణ ఖర్చులను తగ్గించడానికి 10శాతం ఉద్యోగాలు తగ్గించాలని కంపెనీ చూస్తోంది. దానిలో భాగంగా కంపెనీ ఇంజినీరింగ్, కార్పొరేట్ విభాగంలో టీమ్‌లను తగ్గిస్తోంది. అదే సమయంలో ప్రత్యేకంగా, వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి దాని మేనేజ్‌మెంట్ టీమ్‌లలో 250 మందిని కొత్తగా చేర్చుకోనుంది. గత రెండేళ్లలో ఓయో ఇలా ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. 2020 డిసెంబర్‌లో కంపెనీ 300 మంది ఉద్యోగులను తొలగించింది. యాప్ గేమింగ్, సోషల్ కంటెంట్ క్యూరేషన్ వంటి విభాగం కూడా టెక్నికల్ సిబ్బందిని తగ్గించనుంది. ఉద్యోగం నుంచి తొలగించిన వారికి ఇతర ప్రయోజనాలతో పాటు కొత్త ఉద్యోగం పొందడానికి సహాయం చేస్తామని ఓయో వ్యవస్థాపకుడు, గ్రూప్ సిఇఒ రితేష్ అగర్వాల్ అన్నారు. కంపెనీ ప్రస్తుతం ఐపిఒకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ఓయో ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో 63 కోట్ల రూపాయల నిర్వహణ లాభం ఆర్జించింది.

## యుపిఐ లావాదేవీల పరిమితి గడువు పెంపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** థర్డ్ పార్టీ యాప్ (టిపిఎ) ప్రొవైడర్లు అందించే యుపిఐ లావాదేవీలపై 30 శాతం పరిమితి గడువును పొడిగిస్తూ ఎన్‌పిసిఐ నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి యుపిఐలో మొత్తం లావాదేవీల పరిమాణం 30శాతం కంటే ఎక్కువ చేసేందుకు అనుమతించబడవని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2020, జనవరిలో తెలిపింది. తాజాగా ప్రస్తుత వినియోగం, భవిష్యత్తులో యుపిఐ వృద్ధి, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని, వాల్యూమ్ పరిమితిని రెండేళ్ల పాటు పొడిగిస్తున్నట్లు ఎన్‌పిసిఐ ఓ ప్రకటనలో తెలిపింది. డిజిటల్ చెల్లింపుల లావాదేవీల వాటాను 2024, డిసెంబరు 31 వరకు పొడిగించబడింది. ఈ విధానం వల్ల ఫోన్‌పే, గూగుల్ పేతో సహా ఇతర ప్లాట్‌ఫాంలపై ఎక్కువ ప్రభావం ఉండనుంది. ఎన్‌పిసిఐ కొనుగోళ్లు చేస్తున్నప్పుడు సహచరుల మధ్య లేదా వ్యాపారుల వద్ద నిజ-సమయ చెల్లింపుల కోసం ఉపయోగించే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)ని అమలు చేస్తుంది. నవంబరు 2020లో, ఎన్‌పిసిఐ మొత్తం యుపిఐ లావాదేవీల వాల్యూమ్‌లలో 30శాతం మాత్రమే హ్యాండిల్ చేయడానికి ఒకే థర్డ్ పార్టీ యాప్‌ని పరిమితం చేయాలని ప్రకటించింది. జనవరి 1, 2021 నుంచి టోపీ అమల్లోకి రావాల్సి ఉంది. అయితే పరిమితిని మించి ఉన్న టిపిఎపిలకు దశలవారీగా నిబంధనలను పాటించడానికి రెండేళ్ల వ్యవధి ఇవ్వబడింది. కొత్త వినియోగదారులను జోడించడానికి మరియు వారికి చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి టిపిఎపిలు సాధారణంగా బ్యాక్ ఎండ్‌లో ఉన్న బ్యాంకులతో టై-అప్ చేస్తాయి. అలా ఒక్కొక్క సంస్థ వాల్యూమ్ క్యాప్‌ను 30 శాతానికి పరిమితం చేయడానికి 2023 డిసెంబర్ 31 నాటి గడువును అమలు చేయాలని ఎన్‌పిసిఐ రిజర్వ్ బ్యాంకుకు ప్రతిపాదించాలని యోచిస్తున్నట్లు గత నెలలో నివేదించబడింది. ప్రస్తుతానికి వాల్యూమ్ క్యాప్ లేదని గమనించాలి. ఇది మొత్తం మార్కెట్ షేర్‌లో దాదాపు 80శాతం వాటాను గూగుల్ పే, ఫోన్ పేలు మాత్రమే కలిగి ఉంది.

## శాంసంగ్ ఉత్పత్తులకు ఇకపై 20యేళ్ల వారంటీ



**ముంబై, డిసెంబరు 3:** ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ మార్కెట్ ఉన్న విషయం విదితమే. సౌత్ కొరియాకు చెందిన ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా మంచి బ్రాండింగ్‌ను సంపాదించుకుంది. స్మార్ట్‌ఫోన్‌లు మొదలు ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషీన్ల వరకు అన్ని రకాల ప్రొడక్ట్స్‌కు శాంసంగ్ పెట్టింది పేరు. ఇదిలా ఉంటే తాజాగా శాంసంగ్ కస్టమర్లను పెంచుకునే పనిలో పడింది. ఇందులో భాగంగానే తాజాగా ఒక సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. అమ్మకాలు మరింత పెంచుకునే క్రమంలోనే వారంటీ కాలాన్ని పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ఎలక్ట్రానిక్ వస్తువులపై 5 నుంచి 10 యేళ్ల వారంటీని అందిస్తారు. అయితే శాంసంగ్ వారంటీని ఏకంగా 20 యేళ్లకు పెంచింది. వాషింగ్ మెషీన్లలో ఉపయోగించే డిజిటల్ ఇన్వెర్టర్ మోటారు, రిఫ్రిజిరేటర్లలో ఉపయోగించే డిజిటల్ ఇన్వర్టర్ కంప్రెసర్‌పై 20 సంవత్సరాల వారంటీని అందించ నున్నట్లు శాంసంగ్ తెలిపింది. తమ ఉత్పత్తులపై వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచడానికి, అలాగే పెరిగిపోతున్న ఇ-వ్యర్థాలను తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.